SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

వ్యాస

శివగీత

చెన్నపట్టణము, 1897

Record no. 631

Vyāsa

Śivagīta

Cennapaṭṭaṇamu, 1897

Bibliographic Record Target

వ్యాస.

శివగీత / వేదవ్యాస.- చెన్నపట్టణము : కె. వైయ్యాపురిశెట్టి కంపెని, 1897.

130 p., (11) leaves of plates ; 21 cm.

Record no. 631

Vyāsa.

Śivagīta / Vēdavyāsa.- Cennapaṭṭaṇamu : Ke. Vaiyyāpuriśeṭṭi Kampeni, 1897.

130 p., (11) leaves of plates ; 21 cm.

Record no. 631

శ్రీ

SIVAGEETHA.

శ్రీమద్వేదవ్యాస మహామునీంద్ర విరచితాష్టాదశపురాణ
మాలికారత్న పద్మపురాణ స్థితంబును దర్శన స్పర్శన
పూజన పఠన శ్రవణాదులచే సకల కలికల్మష నివా
రకంబును శివమాహాత్మ్యప్రతిపాదకంబును

ఆగు

శివగీత

అనెడు

ఈ మోక్షగ్రంథమునీని యర్థంబెల్లరకుఁ దెల్లంబుగ
గరతలామలకంబు రీతిం దెలియునట్లు
నేలటూరు, వెంకటసుబ్బాశాస్త్రులవారిచే
చేయఁబడిన ఆంధ్ర తాత్పర్యంబుతోగూడ
పండితులచే బరిష్కరింపంబడి,

కె. వైయ్యాపురి శెట్టి కంపెనీవారివలన
అల్బినియన్ ముద్రాక్షరశాలయందు
ముద్రింపించి ప్రకటింపఁ బడియె.

చెన్నపట్టణము:
1897 సం॥ జూలై నెల తే 25 ది.

దీనివెల ౧౨ అణాలు. Price 12 Annas.

Important


శ్రీ

పీఠిక.

శ్రీమత్సమస్త కల్యాణ గుణగణ పరిపూర్ణుండగు, శ్రీరామ
చంద్రుండు, పితృవాక్య పరిపాలనంబుజేయ నడవి కేగి దం
డకావనంబందుండ నామహాత్ముని భార్యయైన సీతాదేవిని, రా
వణుం డపహరింప నాదేవుండు భార్యావియోగంబు సహింపం
లేక దుఃఖింపుచుండ నాతనివద్దికి అగస్త్య మహా మునీంద్రుం
డరుదెంచి శివమంత్రరాజం బుపదేశించె. బిమ్మట నానరేంద్రుం
డతిభక్తి నామంత్రంబును జపించుచుండ మహాదేవుండు ప్రీతుండై
ప్రత్యక్షంబై పాశుపతాది దివ్యాస్త్రంబుల నిచ్చి, ఓరాజేంద్రా
నీనిబలంబున రావణుని సబలంబుగా జయించి నీభార్యతోగూడి
సకల సుఖంబుల బొందంగలవాడవని వరంబిచ్చినం బ్రీతుండై,
శ్రీరామచంద్రుండో దేవదేవా శివతత్వం బెరుంగింపుమని ప్రా
ర్థింపం నానదాశివుం డాతం డేది యేది యడిగినను, ఆ ప్రశ్నం
బులకెల్ల నుత్తరంబు లిచ్చుచు నటియచే శివతత్వంబెల్ల నెరిం
గించె, నది శివగీతలని మహాప్రసిద్ధంబై పదునెనిమిది యధ్యా
యంబులచే వెలయుచున్నది అట్టిపొత్తు. గ్రంథార్థం బెల్లరకుం
దెల్లంబుగా దెలియుటకై మేమాంధ్ర తాత్పర్యంబును, నే. వెం
కట సుబ్బాశాస్త్రులవారిచే జేయించి, అచ్చువేయించి సకల
సుజనులకు సులభ క్రయముగ విక్రయించుచున్నాము.

మద్రాసు.
తే 20-ది జూలై నెల 1897.

ఇట్లు,
క. వై. శే, శం.






శౌనకాది మునులు.



సూతుఁడు.

[illegible]



శ్రీరస్తు.

శ్రీశివగీతాప్రారంభః.

శ్రీసూతఉవాచ॥

శ్లో॥ అథాతస్సంప్రవక్ష్యామిశుద్ధం కైవల్యముక్తిదం।
అనుగ్రహాన్మహేశస్యభవదుఃఖౌఘభేషజం॥ నక
ర్మణామనుష్ఠానైర్నదానైస్తపసాపివా। కైవ
ల్యంలభతేమర్త్యః కింతుజ్ఞానేనకేవలం॥ ౧॥

శివగీతా ప్రారంభము.

శ్రీ శౌనకాదిమహర్షులకు సూతుండు జెప్పుచున్నాడు.

తా॥ ఓ మునీంద్రులారా నే నీశ్వరానుగ్రహంబున పరిశుద్ధంబును సంసారదుఃఖ నివారకంబును కైవల్య ముక్తిప్రదంబైనదానిం జెప్పెదవినుండు సకలకర్మంబుల సర్వదానంబుల తపంబుల మనుజుండు ముక్తినొందంజాలడు జ్ఞానంబుచే ముక్తినొందు.

శ్లో॥ రామాయ దండకారణ్యే పార్వతీపతినాపురా।
యాప్రోక్తాశివగీతాఖ్యాగుహ్యాద్గుహ్యతమాహి
సా॥ యస్యాఃశ్రవణమాత్రేణనృణాంముక్తిర్ధ్రు
వాభవేత్ । పురాసనత్కుమారాయ స్కందే
నాభిహితాహిసా ॥ సనత్కుమారః ప్రోవాచ
వ్యాసాయఋషిసత్తమః।మహ్యంకృపాతిరేకేణ
ప్రదదౌబాదరాయణః॥ ౨॥

తా॥ శ్రీరామచంద్రుండు దండకావనంబుననుండ నీశ్వరుండాతనికుపదేశించినదియును పరమరహస్యంబైన శివగీతయనునొకటి కలదు దాని విన్నమాత్రంబుననే జనంబులకు ముక్తి దృఢంబుగాగలుగు దానిపూర్వంబున కుమారస్వామి సనత్కుమారునకుంజెప్పె నతండు వ్యాసునకెఱింగించె నా మునిశ్రేష్ఠుండు నాకతిదయంజెప్పె.

శ్లో॥ ఉక్తంచ తేనకస్మైచి న్నదాతవ్యమిదంత్వయా। సూతపు
త్రాన్యథా దేవాః క్షుభ్యంతిచశపంతిచ॥ అథపృష్టో మ
యావిప్రాః భగవాన్బాదరాయణః। భగవన్దేవతాస
ర్వాఃకింక్షుభ్యంతిశపంతివా॥ తాసామత్రాస్తికాహాని
ర్యయాక్షుభ్యంతిదేవతాః।పారాశర్యోథమామాహయ
త్పృష్టంశృణువత్సతత్॥ ౧౧।

తా॥ ఓశిష్యా దీని నెవ్వరికైన నెరింగింపకుము అట్లు గావించిన దేవతలు కోపంబున శపింతురని యాజ్ఞాపించె నంత నేనామహాత్మునితో నిట్లంటి. ఓ మునీంద్రా దేవతలేల శపింతురు దీనవారికేమి హానియగు నెరింగింపుమని వేడిన నాపారాశర్యుండిట్లని యానతిచ్చెను. ఓ సూతా నీవడిగిన ప్రశ్నంబునకు సమాధానంబు జెప్పెదవినుము.

శ్లో॥ నిత్యాగ్నిహోత్రిణోవిప్రాస్సంతియేగృహమేధినః। త
ఏవసర్వఫలదాస్సురాణాంకామధేనవః॥ భక్ష్యంభోజ్యం
చపేయంచయద్యదిష్టం సుపర్వణాం। అగ్నౌహుతేనహ
విషాతత్సర్వంలభ్యతేదివి॥ నాన్యదస్తిసురేశానామిష్టసి
ద్ధిప్రదందివి। దోగ్ధ్రీధేనుర్యథానీతాదుఃఖదాగృహమే
ధినాం॥ తథైవజ్ఞానవాన్విప్రో దేవానాం దుఃఖదోభవే
త్। త్రిదశాస్తేనవిఘ్నంతిప్రవిష్టాహృదయేనృణాం॥౧౨॥

తా॥ లోకంబున నిరంతరంబు జ్యోతిష్టోమాది యజ్ఞంబుల నగ్నిం బూజించుచు భక్ష్యభోజ్యాదు లేదేది దేవతలకిష్టంబో వానినెల్ల సమర్పించుచుండు బ్రాహ్మణోత్తములు దేవతలకు కామధేనువులతో సమానులై యుందురు. బ్రాహ్మణులేవి యేది యగ్నియందు వేల్తురో నవియెల్ల దేవతలకిష్టంబగుచుండు. పాడియిచ్చుచుండెడి యావును వరులపహరించిన నాగృహస్థున కెట్లుదుఃఖంబుగలుగునో యట్లజ్ఞానంబుచేతం గర్మపరిత్యాగియైన విప్రుండు దేవతలకు దుఃఖదాయియైయుండు నాకారణంబున నమరులాజ్ఞానుల మనంబులం బ్రవేశించి విఘ్నంబులం గావింపుచుందురు.

శ్లో॥ తతోనజాయతేభక్తిశ్శివేకస్యాపిదేహినః। తస్మాద్వివిది
షానైవజాయతేమూఢచేతసాం॥ ౧౩॥

తా॥ కావున నెట్టివారికిని యీశ్వరభక్తిగల్గుట దుర్లభంబు మరియు నాదేవదేవుని నెరుంగంగోరుటయు నరుదైయుండు.

శ్లో॥ యథాకథంచిజ్జాతాపిమధ్యేవిచ్ఛిద్యతేనృణాం।జాతంవా
పిశివజ్ఞానం నవిశ్వాసంభజత్యలం॥ ౧౪॥

తా॥ నరులకతిప్రయాసంబున శివభక్తిగల్గెనేనియు మధ్యకాలంబున విచ్ఛిన్నంబగు అట్లు కాకపోయెనేనియు వానియందు నమ్మకంబుండుట యరుదు.

ఋషయఊచుః॥

శ్లో॥ యద్యేవందేవతావిఘ్నమాచరంతితనూభృతాం। పౌ
రుషంతత్రకస్యాస్తి తేనముక్తిర్నవీయసీ। సత్యంసూ
తాత్మజబ్రూహితత్రోపాయోస్తివానవా॥ ౧౫॥

తా॥ అని సూతుండెరుంగింపవిని శౌనకాదులిట్లనిరి. ఓమహాత్మా జనంబులజ్ఞానంబున కమరులు విఘ్నంబులాచరించుచుండిరేని యెట్లు నరులకు జ్ఞానంబుగల్గి ముక్తిలభించు. యోసూతనందనా దీనికిందగునుపాయంబు కలదో లేదా యెరుంగింపుమనిన సూతుండు జెప్పుచున్నాడు.

శ్రీసూతఉవాచ॥

శ్లో॥ కోటిజన్మార్జితైఃపుణ్యైశ్శివేభక్తిఃప్రజాయతే। ఇష్టా
పూర్తానికర్మాణితేనాచరతిమానవః॥ శివార్పణధియా
కర్మపరిత్యజ్యయథావిధి। అనుగ్రహాత్తేనశంభోర్జాయ
తేసుదృఢోనరే॥ ౧౬॥

తా॥ ఓమునీంద్రులారా వినుండు నరుండుకోటిజన్మంబులం దానార్జించిన పుణ్యంబులచే శివభక్తిగలిగి యిష్టాపూర్తంబు లాదిగాగల కర్మంబులనాచరించి సకలకర్మంబుల శివార్పణంబుగాం బరిత్యజించెనేనివానికి యీశ్వరానుగ్రహంబు దృఢంబుగాగలుగు.

శ్లో॥ తతో భీతాః పలాయంతే విఘ్నం హిత్వా సురేశ్వరాః। జాయతే తేన శుశ్రూషా చరితే చంద్రమౌళినః॥ శృణ్వతో జాయతే జ్ఞానం జ్ఞానాదేవ విముచ్యతే॥ ౧౯॥

తా॥ దానిచే నెల్లదేవతలును భయంబున విఘ్నంబులాచరింపరు అట్టివానికి యీశ్వరశుశ్రూష లభించి దానివలన ముక్తిం బొందు.

శ్లో॥ బహునాత్ర కిముక్తేన యస్య భక్తిః శివే దృఢా। మహాపాపోపపాపౌఘైరపి గ్రస్తో విముచ్యతే॥ ౨౦॥

తా॥ ఓ మునీంద్రులారా వేయిమాటలం జెప్ప నేల యేనరునికి శివభక్తి దృఢంబగునో యతండు మహాపాపంబుల నుపపాపపుంజంబుల జేసినవాడైనను ముక్తిం బొందు.

శ్లో॥ అనాదరేణ శాఠ్యేన పరిహాసేన మాయయా। శివభక్తిరతశ్చేత్స్యాదంత్యజోపి విముచ్యతే॥ శివభక్తిశ్చ సర్వేషాం సర్వదా సర్వతోముఖా। తస్యాం చలిప్యమానాయాం యస్తు మర్త్యో విముచ్యతే। సంసారబంధనాత్తస్మాదన్యః కో వాస్తి మూఢధీః॥ ౨౨॥

తా॥ ఆదరణ లేకపోయినను మూర్ఖంబుననైనను నవ్వులకైనను నమాయచేనైనను శివభక్తిగలనరుండు చండాలుండైనను ముక్తిం బొందు. శివభక్తి సకలజనుల కతిసులభంబుగానుండ దానిం గలిగి ముక్తిం బొందంజాలక నుండువాడు మూఢుండు.

శ్లో॥ నియమాద్యస్తు కుర్వీత భక్తిం వా ద్రోహమేవ వా। తస్యాపి చేత్ప్రసన్నోసౌ ఫలం యచ్ఛతి వాంఛితం॥ ౨౩॥

తా॥ ఏనరుండైన నియమంబున శివభక్తిం గాని శివద్రోహంబైనను చేసినను వానికిం బ్రీతుండై పరమేశ్వరుండు కోరినవరంబుల నిచ్చు.

శ్లో॥ దళం కించిత్సమాదాయ చులుకం జలమేవ వా। యో దత్తే నియమేనాసౌ తస్మై దత్తే జగత్త్రయం॥ ౨౪॥

తా॥ ఏనరుండైన స్వల్పదళంబైన చులుకమాత్ర జలంబైనను శివార్పణంబు జేయునో యతండు మూడులోకంబుల నిచ్చువానికిం దుల్యుండు.

శ్లో॥ తత్రాప్యశక్తో నియమాన్నమస్కారం ప్రదక్షిణం। యః కరోతి మహేశస్య తత్ర తుష్టో భవేచ్ఛివః॥ ౨౫॥

తా॥ అట్లు గావింప నశక్తుండగువాడు ప్రదక్షిణ నమస్కారంబులం జేసినను శివుండు ప్రీతుండగు.

శ్లో॥ ప్రదక్షిణాద్యశక్తోపి యః స్వాంతే చింతయేచ్ఛివం। గచ్ఛన్సముపవిష్టో వా తస్యాభీష్టం ప్రయచ్ఛతి॥ చందనం బిల్వకాష్ఠస్య పుష్పాణి వనజాన్యపి। ఫలాని తాదృశాన్యేవ యస్య ప్రీతికరాణి వై॥ దుష్కరం తస్య సేవాయాం కిమస్తి భువనత్రయే। వన్యేషు యాదృశీ ప్రీతిర్వర్తతే పరమేశితుః। ఉత్తమేష్వపి నాస్త్యేవ తాదృశీ గ్రామజేషు తు॥ ౨౯॥

తా॥ అట్లు నుజేయ నసమర్థుండయ్యెనేని తనమనంబున నీశుం ధ్యానించినను ముక్తిగలుగు. నరుండిట్టైన ద్రోవనడుచుండియైన శివధ్యానంబు జేయందగు నాదేవదేవునకు బిల్వకాష్ఠచందనంబును వనజంబులైన పుష్పంబులు వన ఫలంబులు మొదలైనవి ప్రీతికరంబులుగావున నాదేవునిపూజింప త్రిలోకంబులను దుష్కరంబెద్దియు లేదు. వనంబునం బుట్టిన పుష్పఫలాదుల యందు నా దేవునికి ప్రీతిగలుగునట్లు పురగ్రామాదులంగల పుష్పఫలాదుల యందులేదు.

శ్లో॥ తం త్యక్త్వా తాదృశం దేవం యస్సేవేతాన్యదేవతాం। స హి భాగీరథీం త్యక్త్వా కాంక్షతే మృగతృష్ణికాం॥ కింతు యస్యాస్తి దురితం కోటిజన్మసు సంచితం। తస్య ప్రకాశతే నాసావర్థో మోహాంధచేతసః॥ ౩౧॥

తా॥ అట్టిమహాదేవుని సేవించక యితరదేవతల సేవించువాడు గంగానదీజలంబుల ద్రావుటమాని యెండమావులజలంబులని ద్రావంగోరువానికిం దుల్యుండు. నరుండు పూర్వంబున ననేకజన్మంబుల పాపంబొనర్చియుండెనేని వాడీజన్మంబున మోహాంధుండై శివతత్త్వార్థం బెరుంగఁడు.

శ్లో॥ నకాలనియమోయత్ర నదేశస్యస్థలస్యచ । యత్రాస్యచి
త్తంరమతేతత్రధ్యానేన కేవలం। స్వాత్మత్వేనశివస్యాసౌ
శివసాయుజ్యమాప్నుయాత్ ॥ ౩౨॥

తా॥ శివునిధ్యానింప కాలదేశవ్యవహారంబులు లేవు. నరుండు తనచిత్తంబునస్వాత్మత్వంబున ఈశునిధ్యానించుచున్న శివసాయుజ్యంబబ్బును.

శ్లో॥ అతిస్వల్పతరాయుశ్శ్రీ ర్భూతేశాంశాధిపోపియః । సతు
రాజాహమస్మీతివాదినంహంతిసాన్వయం॥ ౩౩॥

తా॥ భూతనాథుని యంశంబునంబుట్టి స్వల్పాయువైనవాడును నేరాజనని గర్వించిన వానినిర్మూలనంబుగా సంహరించును.

శ్లో॥ కర్తాపిసర్వలోకానా మక్షయైశ్వర్యవానపి । శివశ్శివో
హమస్మీతివాదినంయంచకంచన ॥ ఆత్మనా సహతాదా
త్మ్యభాగినంకురుతేభృశం॥ ౩౪॥

తా॥ సకలలోకంబుల కధికారియై సకలభోగంబులుగలవాడైనను శివజ్ఞానంబుగల యేనరునినైన తనకుసమానునిగాభావింపవలయు.

శ్లో॥ ధర్మార్థకామమోక్షాణాం పారంయాస్య థయేనవై।
మునయస్తత్ప్రవక్ష్యామి వ్రతంపాశుపతాభిధం ॥ కృ
త్వాతువిరజాదీక్షాంభూతిరుద్రాక్షధారిణః ॥ జపంతోవే
దసారాఖ్యంశివనామసహస్రకం ॥ సంత్యజ్యతేన మర్త్య
త్వం దైవీంతనుమవాప్స్యథ॥ ౩౫॥

తా॥ మనుజుండు ధర్మార్థకామమోక్షంబు లపారంబెరుంగ నుపాయంబెరుంగించెద వినుండు పాశుపతవ్రతంబాచరించి విరజాదీక్షంగైకొని శరీరంబెల్ల భూతినలంది రుద్రాక్షమాలాధారులై వేదసారంబైన శివసహస్రనామంబుల జపించుచుండెనేని మర్త్యత్వంబువాని దైవత్వంబు నొందుగాన నోమునీంద్రులారా మీరలట్లొనర్పితిరేని.

శ్లో॥ తతఃప్రసన్నోభగవాన్ శంకరోలోకశంకరః । భవతాం
దృశ్యతామేత్య కైవల్యంవఃప్రదాస్యతి॥ ౩౬॥

తా॥ మీకుంబ్రసన్నుండై మహేశుండు ప్రత్యక్షంబై కైవల్యంబొసంగు.

శ్లో॥ రామాయదండకారణ్యేయత్ప్రాహకుంభసంభవః।
తత్సర్వంవఃప్రవక్ష్యామిశృణుధ్వంభక్తియోగినః ॥౩౭॥


తా॥ పూర్వంబున శ్రీరామచంద్రునకు దండకావనంబునందుండ నగస్త్యమహామునీంద్రుం డాతనికుపదేశించినవాని మీకెరుంగించెద వినుండని శౌనకాదిమునీంద్రులకు సూతుండెరుంగించెను॥

ఇతిశ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాంయోగశాస్త్రే సూతర్షిసంవాదే భక్తినిరూపణయోగోనామ ప్రథమోధ్యాయః॥

ఇది పద్మపురాణంబున శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు పరబ్రహ్మవిద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున సూతర్షిసంవాదరూపమైన భక్తినిరూపణంబను మొదటియధ్యాయము ముగిసెను.





శివగీతాయాం ద్వితీయోధ్యాయః.

ఋ ష య ఊ చుః.

శ్లో॥ కిమర్థమాగతోఽగస్త్యోరామచంద్రస్యసన్నిధిం । కథంవా
విరజాదీక్షాం కారయామాసరాఘవం ॥ తతఃకిమాప్త
వాన్రామఃఫలంతద్వక్తుమర్హసి॥ ౧౹॥

శౌ న కా దు లు చె ప్పు చు న్నా రు.

తా॥ ఓ సూతా అగస్త్యుండు శ్రీరామచంద్రుకడకేలవచ్చె నాతనిచే విరజాదీక్ష నెట్లుజేయించె దానిచే రాఘువుండేమిఫలంబునొందె నెరింగింపుము ని వేడిన సూతుండిట్లనియె.

శ్రీసూతఉవాచ.

శ్లో॥ రావణేనయదాసీతాపహృతాజనకాత్మజా। తదావియో
గదుఃఖేనవిలపన్నాసరాఘవః ॥ నిర్నిద్రోనిరహంకారో
నిరాహారోదివానిశం । మోక్తుమైచ్ఛత్తతఃప్రాణాన్
సానుజోరఘునందనః॥ ౩౹॥

తా॥ ఓ మునీంద్రులారా శ్రీరాముండు దండకాటవినుండ నాతనిభార్యయైనసీతాదేవిని రావణాసురుం డపహరించుకొనిపోవ నామహాత్ముండు భార్యావియోగంబు సహింపంజాలక విలపించుచు నిరాహారుండై నిద్రలేక లక్ష్మణుంగూడి తనప్రాణంబుల విడువంగోరుచుండ.

శ్లో॥ లోపాముద్రాపతిర్జ్ఞాత్వాతస్యసన్నిధిమాగమత్। అథ
తంబోధయామాససంసారాసారతాంమునిః॥ ౪౹॥

తా॥ నావిధంబెరింగి యగస్త్యుండు రాముని సన్నిధింజేరి సంసారంబు నిస్సారంబని యెఱింగించె నదియెట్లనిన.

అగస్త్యఉవాచ.

శ్లో॥ కింవిషీదసిరాజేంద్రకాంతాకస్యవిచార్యతాం । జడఃకిం
చిన్నజానాతి దేహోయంపాంచభౌతికః ॥ నిర్లేపఃపరి

పూర్ణశ్చ సచ్చిదానందవిగ్రహః । ఆత్మానజాయతేనై
న మ్రియతేనచదుఃఖభాక్ ॥ సూర్యోసౌ సర్వలోకస్య
చక్షుష్ట్వేనవ్యవస్థితః । తథాపిచాక్షుషైర్దోషై ర్నక
దాచిద్విలిప్యతే ॥ సర్వభూతాంతరాత్మాపితద్వద్దుఃఖైర్న
లిప్యతే ॥ దేహోపిమలపిండోసౌ ముక్తజీవోజడా
త్మకః । దహ్యతేవహ్నినాకాష్ఠైః శ్శివాద్యైర్భక్షితోపి
వా ॥ తథాపినైవజానాతివిరహేకస్యకావ్యథా । సువ
ర్ణగౌరీదూర్వాయాదళవచ్ఛ్యామలాపివా । పీనోత్తుం
గస్తనాభోగభుగ్నసూక్ష్మావలగ్నకా॥బృహన్నితంబజఘ
నారక్తపాదసరోరుహా । రాకాచంద్రముఖీబింబప్రతిబిం
బరదచ్ఛదా॥ నీలేందీవరధిక్కారినయనద్వయశోభితా।
మత్తకోకిలసల్లాపామత్తద్విరదగామినీ॥ కటాక్షైరనుగృ
హ్ణాతి మాంపంచేషుశరోత్తమైః । ఇతియోమన్యతేమూ
ఢఃపంచేషుశరతాడితః॥ ౧౩॥

అగస్త్యుండు చెప్పుచున్నాడు.

తా॥ ఓ నరేంద్రా నీవేలవిషాదంబునొందెదవు విచారింపుము భార్యయెవనిదిమూఢుండెరుంగంజాలఁడీదేహంబు పాంచభౌతికంబైయుండు. పరిపూర్ణుండు సచ్చిదానందవిగ్రహుండు నిర్లేపుండునైన పరమాత్మకు జననమరణాదులుసుఖదుఃఖంబులులేవు. సూర్యుండు సకలలోకంబులకు నేత్రప్రాయుండైయుండియు నానేత్రదోషంబుల నొందం డట్లీయాత్మయు సర్వభూతాంతర్గతుండైయు దుఃఖంబుల నొందంజాలడు. మలపిండాత్మకంబై జడంబైన యీదేహంబు ముక్తజీవంబై యగ్నిచేదహింపంబడునట్లుగాకున్న. నక్కలు మొదలైనజంతువుచే భక్షింపంబడు నరుండీవిధంబెరుంగనేరక విరహాదిదుఃఖంబుల నొందుచుండుట నిరర్థకంబు మూఢుండు తనప్రియురాలిని సువర్ణచ్ఛాయగలదనియు దూర్వాదళశ్యామలయనియు ఉత్తుంగస్తనయనియు సూక్ష్మమధ్యయనియు గొప్పపిరుందులుగలదనియు యెఱ్ఱని పాదంబులుగలదనియు చంద్రాస్యయనియు యిందీవరంబులం దిరస్కరించు నేత్రంబులు

గుందనియును మత్తకోకిలాలాపయనియును మదంపుటేనుంగువలె నడుచునదియని యును కటాక్షవీక్షణంబుల దన్నుంగాంచుననియును మదనబాణపీడితుండై దా నిందలంచుచుండును॥

శ్లో॥ తస్యావివేకం వక్ష్యామి శృణుస్వావహితో నృప । నైవ స్త్రీ
నపుమానేషో నైవచాయం నపుంసకః ॥ అమూర్తః పు
రుషః పూర్ణః కథం దేహీస ఏవసః। యాతన్వంగీ మృదు
ర్బాలామలపిండాత్మికాజడా । సానపశ్యతియత్కించి
న్న శృణోతినజిఘ్రతి ॥ చర్మమాత్రం తనోస్తస్యాః ప్రాద్భి
ద్యేక్షస్వ రాఘవ । యాప్రాణాదధికానైవహంత తేస్యా
ద్ఘృణాస్పదం ॥ జాయంతేయదిభూతేభ్యో దేహినః పాం
చభౌతికాః । ఆత్మాయద్యమలస్తేషు పరిపూర్ణస్సనాత
నః ॥ కాకాంతాతత్రకః కాంతః సర్వఏవసహోదరాః।
నిర్మితాయాంగృహావళ్యాం తదవచ్ఛిన్నతాంగతం ॥ న
భస్తస్యాంతుదగ్ధాయాంన కాంచిత్ క్షతిమృచ్ఛతి । తద్వ
దాత్మాపి దేహేషు పరిపూర్ణస్సనాతనః । హన్యమానేషు
సర్వేషుస్వయంనైవనిహన్యతే ॥ హంతాచేన్మన్యతేహం
తుః హతశ్చేన్మన్యతేహతం । తావుభౌనవిజానీతో నా
యంహంతినహన్యతే॥ తస్మాన్నృపాత్మజదుఃఖేనకింఖేదస్యా
స్తికారణం । స్వస్వరూపంవిదిత్వైవందుఃఖం త్యక్త్వా
సుఖీభవ ॥ ౨-౩॥

తా॥ అట్టివానియవివేకం బెఱింగించెద వినుము. పరమాత్మ పురుషుండును స్త్రీయును నపుంసకుండునుంగాడు అతండు మూర్తుండు పురాణుండు పరిపూర్ణుండైయుండుగాని దేహధారికాదు. తన్వంగియుమృదువు బాలయుమలపిండాత్మయునైన స్త్రీ చూడందగినదియువినందగినదియు స్పృశింపందగినదియునుంగాదు ఆస్త్రీని చర్మమాత్రంబు భేదించిచూడుము. ప్రాణంబులకన్న నధికంబుగానున్నదని భావింపవలదది దయకు పాత్రంబెట్లగు. పంచభూతంబులవలన దేహంబులుగలుగు వానిలో పరమాత్మ పరిపూర్ణుండై ని

త్యులందు సనాతనుండై వెలుంగు. కాంతయేది కాంతుండెవ్వండు సర్వంబు నేకరూపంబైయుండు. నిర్మింపంబడిన గృహంబుల నాకాశంబవచ్ఛిన్నంబైయుండియు, నాగృహంబులు దగ్ధంబులైనతాచెడకుండు, నట్టిదేహంబులు నష్టంబులైనను పరమాత్మచెడకుండు. నేనొకనిం జంపితినని వచించువాడును తానొకరిచే జంపంబడితినని యనువాడు నీయిద్దరు తత్వంబెఱుంగంజాలరు. పరమాత్మయొకరింజంపుటయు యొకరిచే జెడుటయును లేదు. కావున లేనిదుఃఖంబునొందనేల ఆత్మజ్ఞానంబుగలిగి సుఖంబునొందుము.

శ్రీరామఉవాచ.

శ్లో॥ మునేదేహస్యనోదుఃఖంనైవచేత్పరమాత్మనః।సీ
తావియోగదుఃఖాగ్నిర్మాంభస్మీకురుతేకథం॥ స
దానుభూయతేయోర్థస్సనాస్తీతిత్వయేరితం।జా
యతేతత్రవిశ్వాసఃకథంమేమునిపుంగవ ॥ ౨౪॥

అనిన రామచంద్రుండిట్లనియె.

తా॥ఓమునీంద్రా ఆత్మకుదుఃఖంబులేదు అయినను సీతావియోగంబునం బుట్టిన దుఃఖాగ్ని నాశరీరంబుదహించుచున్నది దీనికే నేమిసేయుదు.

శ్లో॥ అన్యోస్తివాత్రకోభోక్తాయేనజంతుఃప్రతప్యతే ।
సుఖస్యవాపిదుఃఖస్యతద్బ్రూహి మునిసత్తమ ॥ ౨౫ ॥

తా॥ సుఖదుఃఖంబులనుభవింప మరియొకండుకలండే నాకెరింగింపుము.

అగస్త్యఉవాచ.

శ్లో॥ దుర్జ్ఞేయాశాంభవీమాయాతయాసంమోహ్యతేజగ
త్ । మాయాంతుప్రకృతింవిద్ధిమాయినంతుమహేశ్వరం॥
తస్యావయవభూతైస్తువ్యాప్తంసర్వమిదంజగత్ । సత్య
జ్ఞానాత్మకోనంతోవిభురాత్మామహేశ్వరః ॥ తస్యైవాం
శోజీవలోకఃప్రాణినాంహృదయేస్థితః । విస్ఫులింగాయ
థావహ్నేర్జాయంతేకాష్ఠయోగతః ॥ అనాదికర్మసం

బంధాత్తద్వదంశా మహేశితుః। అనాదివాసనాయుక్తాః
క్షేత్రజ్ఞా ఇతి తే స్మృతాః॥ మనోబుద్ధిరహంకారః చిత్తం
చేతిచతుష్టయం। అంతఃకరణమిత్యాహుః తత్ర తే ప్రతి
బింబితాః॥ జీవత్వం ప్రాప్నుయుః కర్మఫలం భోక్తార ఏవ తే।
అతో వైషయికం తేషాం సుఖం వా దుఃఖమేవ వా ॥౩౧॥

అనిన మునీంద్రుం డిట్లనియె.

తా॥ ఓ నృపా ఈశ్వరమాయ నెఱుంగ నేరికిం దరంబు గాదు. ఆమాయను ప్రకృతిం గాను శివుని మాయావంతుం గా నెఱుంగుము. ఆమాయారూపంబుల జగంబెల్ల మోహితంబగు సత్యజ్ఞానరూపుండును అనంతుండును విభుండునై యాత్మ వెలుంగు. నా దేవుని యందు జీవకోటులెల్ల అగ్ని యందు విస్ఫులింగంబులుం బోలె కర్మవాసనాయుక్తంబులై వెలుంగు. మనంబు బుద్ధియు నహంకారంబు చిత్తంబని నాలుగు విధంబులు. జీవులెల్ల పూర్వకర్మవశంబున సుఖదుఃఖంబు లనుభవింతురు గాన సుఖదుఃఖంబులు రెండును విషయంబుల చేతం గల్గును.

శ్లో॥ త ఏవ భుంజతే భోగానాయతనేస్మిన్ శరీరకే। స్థావరం జంగ
మం చేతి ద్వివిధం వపురుచ్యతే॥ స్థావరా స్తత్ర దేహాస్స్యు
ర్వృక్షగుల్మలతాదయః। అండజాస్స్వేదజాస్సాన్నయుజ్జో
ద్భిజ్జా ఇతి జంగమాః॥ యోనిమన్యే ప్రపద్యంతే శరీర
త్వాయ దేహినః। స్థాణుమన్యేనుసంయాంతి యథాక
ర్మ యథాశ్రుతం॥ సుఖ్యహం దుఃఖ్యహం చేతి జీవవ
వాభిమన్యతే। నిర్లేపోపి పరంజ్యోతిర్మోహితశ్శంభు
మాయయా॥ ౩౨॥

తా॥ ఆవిషయంబుల భోగంబు లనుభవంబగు. స్థావరంబులనియు జంగమంబులనియు రెండు విధంబులు. స్థావరంబు వృక్షగుల్మలతాదులు జంగమంబులు దేహంబులు. అవి అండజంబులుద్భిజంబులు స్వేదజంబులు సాన్నయుజంబులని నాలుగు విధంబులు. కొన్ని యోనులం బుట్టు కొన్ని స్థాణురూపంబులు ఇవి యెల్ల కర్మానుకూలంబులు గాగల్గు. నేను సుఖిని నే దుఃఖంబు గలవాఁడనని జీవుండుదలంచునది శివమాయగా నెఱుంగుము.

శ్లో॥ కామః క్రోధస్తథా లోభో మదో మాత్సర్యమేవ చ।
మోహశ్చేత్యరిషడ్వర్గ మహంకారగతం విదుః॥
స ఏవ బాధతే జీవం స్వప్నజాగ్రదవస్థయోః। సు
షుప్తౌ తదభావాచ్చ జీవశ్శంకరతాం గతః॥ స ఏవ
మాయాసంస్పృష్టః కారణం సుఖదుఃఖయోః।
శుక్తౌ రజతవద్విశ్వం దృశ్యతే మాయయా శివే॥ అ
తో వివేకిజ్ఞానేన నకోప్యత్రాస్తి దుఃఖభాక్। అతః
పరమదుఃఖార్తః కిం మూఢ పరితప్యసే॥ ౩౩॥

తా॥ కామంబు, క్రోధంబు, లోభంబు, మదంబు, మాత్సర్యంబు, మోహంబునని యరిషడ్వర్గం బహంకారంబుతోఁ గూడియుండు, అవియు జీవుని స్వప్నజాగ్రదవస్థల బాధించు, సుషుప్తియందు జీవుండు శంకరరూపంబు నొందు, ఆతండే మాయం గూడి సుఖదుఃఖంబులకు కారణుండగు. శుక్తియందు రజతంబు రీతి మాయ చే విశ్వంబెల్ల శివుని యందు గనంబడు గాన, జ్ఞానంబునం జూడ దుఃఖంబనుభవించువాఁ డెవ్వఁడు లేడు, నీ వేల మూఢుండవై దుఃఖించెదవు.

శ్రీరామ ఉవాచ.

శ్లో॥ మునే సర్వమిదం సత్యం యన్మదగ్రే త్వయేరితం। త
థాపి న జహాత్యేతత్ప్రారబ్ధాదృష్టముల్బణం॥ ౩౪॥

అనిన శ్రీరాముం డిట్లనియె.

తా॥ ఓ మునీంద్రా నీవు చెప్పినదెల్ల నిజంబైనను ప్రారబ్ధకర్మంబు నన్ను బాధించుచున్నది.

శ్లో॥ మత్తం కుర్యాద్యథా మద్యం నష్టవిద్యమపి ద్విజం।
తద్వత్ప్రారబ్ధభోగోపి న జహాతి వివేకినం॥ అతః కిం
బహునోక్తేన ప్రారబ్ధం సచివం నరం। బాధతే
మాందివారాత్రి మహంకారోపి తాదృశః। అ
త్యంతపీడితో జీవః స్థూలదేహం విముంచతి। తస్మా
చ్ఛివా త్తయే మహ్యముపాయం కథయ ద్విజ॥ ౩౫॥


తా॥ పండితునినైన మద్యంబు మత్తుంగాజేయుచున్నది, అట్లనన్నీ ప్రారబ్ధ కర్మదోషంబు బాధించెదు పలుమాటలేల, నన్నీ ప్రారబ్ధంబే రాత్రింబగళ్లు బాధించుచున్నది. అహంకారంబును యట్లనున్నది జీవుండు మిక్కిలి బాధచేసలందిప్రాణంబుల విడువంగోరియున్నాను, కాన నాకిప్పుడుసుఖంబుగల్గునుపాయంబెఱింగింపుముఅని శ్రీరాముండగస్త్యులివేడెను.

ఇతిశ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాంయోగ
శాస్త్రే అగస్త్యరాఘవ సంవాదే వైరాగ్య
యోగోనామద్వితీయోధ్యాయః॥

తా॥ ఇదిపద్మపురాణంబున శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు పర బ్రహ్మవిద్యయైనట్టి శివగీతలసెడు యోగశాస్త్రంబున అగస్త్యరాఘవసంవాద రూపంబైన వైరాగ్యయోగంబను రెండవయధ్యాయము ముగిసెను.





తృతీయోధ్యాయః.

అగస్త్యఉవాచ.

శ్లో॥ న గృహ్ణాతి వచః పథ్యం కామక్రోధాదిపీడితః । హి
తం న రోచతే తస్య ముమూర్షోరివ భేషజం॥ ౧॥

అగస్త్యుండు చెప్పుచున్నాడు.

తా॥ ఓ రామచంద్రా నరుండు కామక్రోధాదిపీడితుండై పథ్యమైన వాక్కును వినఁడు వానికిహితంబు ముమూర్షున కౌషధంబునుంబోలె రుచించదు.

శ్లో॥ మధ్యేసముద్రం యానీతా సీతా దైత్యేన మాయి
నా। ఆయాస్యతి నృపశ్రేష్ఠ సా కథం తవ సన్నిధిం॥ ౨

తా॥ రావణుండు మాయచే సీతం గొనిపోయి సముద్రమధ్యంబున నుంచియున్నవాడు ఆసీత నీకెట్లు లభించు.

శ్లో॥ బధ్యంతే దేవతాస్సర్వా ద్వారిమర్కటయూథవ
త్। కించచామరధారిణ్యో యస్య సంతి సురాంగ
నాః। ౩॥ భుక్త్వా త్రిలోకీమఖిలాం యశ్శంభువరద
ర్పితః । నిష్కంటకస్తస్య జయః కథం తవ భవి
ష్యతి। ౪॥ ఇంద్రజిన్నామ పుత్రోయస్తస్యాస్తి
సమరోద్ధతః । కుంభకర్ణాభిధో భ్రాతా యస్యాస్తి
సురసూదనః ॥ ౫॥ అన్యో దివ్యాస్త్రసంయుక్త
శ్చిరంజీవీ విభీషణః । దుర్గం యస్యాస్తి లంకా
ఖ్యం దుర్జయం దేవదానవైః । ౬ ॥ చతురంగబ
లం యస్య వర్తతే కోటిసంఖ్యయా । ఏకాకినా
త్వయా జేయః స కథం నృపనందన ॥ ౭ ॥ ఆ
కాంక్షతే కథం ధర్తుం బాలశ్చంద్ర మసం య
థా । తథా త్వం కామమోహేన జయం తస్యా
భివాంఛసి ॥ ౮॥

తా॥ [illegible] ... నీవాక్యైతత్త్వ జయింపఁ[illegible]యున్నవాఁడవు.

శ్రీరామ ఉవాచ.

శ్లో॥ మిత్రమోహంమునిశ్రేష్ఠ భార్యామేనిమనాహృ
తా । యదితంననిహత్యాను జీవనంమే స్తికింఫ
లం॥ ౧। అత స్తేతత్వబోధేన నమేకించిత్ప్రయో
జనం । కామక్రోధాదయస్సర్వేదహంత్యేతే
నుంమమ॥ ౨॥ అహంకారోపి మేనిత్యంజీవనం
హంతుముద్యతః । హృతాయాం నిజకాంతా
యాం శత్రుణామమతస్యవా॥ ౩॥ యస్యతత్వ
బుభుత్సాస్యాత్సలోకేపురుషాధమః । తస్మాచ్ఛ
త్రువధోపాయం లంఘయిత్వాంబుధింవద॥ ౪॥
బ్రూహిమేముని శార్దూల త్వత్తోనాన్యోస్తి
మేగురుః॥ ౫॥

అనిన శ్రీరాముండిట్లనియె.

తా॥ ఓమునీంద్రా నేక్షత్రియుండ, నాభార్యను రావణుండపహరించె నే వానింజయింపకున్న నేఁబ్రతికియు ఫలంబేమికలదు, కాన నీవానతిచ్చినతత్వ బోధంబెల్లనిరర్థకంబయ్యె. కామక్రోధాదులు అహంకారంబును నన్ను బాధించుచున్నవి, నాభార్య శత్రునిచే నపహరింపఁబడియుండ నాకేల తత్వబోధంబు నేఁబురుషాధముండ, ఓమునీంద్రా నే సముద్రంబుదాటి శత్రువుంజంపు నుపాయం బెఱుఁగింపుము. నీకన్న నాకెవ్వండును గురుఁడులేఁడు.

అగస్త్య ఉవాచ.

ఏవంచేచ్ఛరణంయాహి పార్వతీపతిమవ్యయం
సచేత్ప్రసన్నోభగవాన్ వాంఛితార్థం ప్రదా
స్యతి॥౫½॥ దేవైరజేయైశ్శక్రాద్యైర్హరిణాబ్ర
హ్మణాపివా । సతేవధ్యః కథంవాస్తు శంకరాను
గ్రహంవినా॥౬½॥ అతస్త్వాం దీక్షయిష్యామి విర
జామార్గమాశ్రితః । తేనమార్గేణమర్త్యత్వం
హిత్వాతేజోమయోభవేః॥ ౭½॥ యేనహత్వా
రణేశత్రూన్సర్వాన్కామానవాప్స్యసి॥ ౮॥

అనివేడిన నగస్త్యుండిట్లనియె.

తా॥ ఓరామచంద్రా అట్లయిన నీవిప్పుడు పార్వతీపతిని శరణంబునొందు మతండు ప్రసన్నుండయ్యెనేని నీకోరికలభించు. ఇంద్రాదిదేవతలచేతను హరిహరులచేతను, అజేయుండగు రావణుని యీశ్వరానుగ్రహంబులేక నీవెట్లు జయించెదవు, కావున నీచే విరజాదీక్ష చేయించెద, దానిచేనీవు మర్త్యత్వంబువాసి తేజోమయుండవై శత్రులజయించి సకలకామంబులం బొందెదవు.

శ్రీరామ ఉవాచ.

శ్లో॥ అథప్రణమ్యరామస్తందండవన్మునిసత్తమం । ఉ
వాచదుఃఖనిర్ముక్తఃప్రహృష్టేనాంతరాత్మనా॥
౯॥ కృతార్థోహంమునేజాతో వాంఛితార్థోమ
మాగతః । హితబుద్ధిః ప్రసన్నస్త్వంయదిమేకిం
సుదుష్కరం॥ ౧౦॥ అతస్త్వం విరజాదీక్షాం
బ్రూహిమేమునిసత్తమ॥ ౧౦½॥

తా॥ అనిన శ్రీరాముండా మునీంద్రునకు దండప్రణామం బాచరించి సకల దుఃఖంబులవిడిచి, సంతోషంబుచే ఓ మునీంద్రా, నేకృతార్థుండనైతి, నాయభీష్టంబబ్బె, నీవు నాకు హితంబుగోరియుండ నాకేమి దుష్కరంబుగలదు. కావున విరజాదీక్షాక్రమం బెఱింగింపుమని శ్రీరాముండు వేడిన,

అగస్త్య ఉవాచ.

శ్లో॥ శుక్లపక్షే చతుర్దశ్యా । మష్టమ్యాం వాపి శేషతః ।
ఏకాదశ్యాం సోమవారే ఆర్ద్రాయాంచసమా
రభేత్ ॥ ౧౧॥ ధాతారమాహుర్యంరుద్రం శా
శ్వతంపరమేశ్వరం । పరాత్పరతరంచాహుః ప
రాత్పరతరంధ్రువం॥ ౧౨॥ బ్రహ్మణోజనకంవిష్ణో
ర్వహ్నేర్వాయోస్సదాశివం। ధ్యాత్వాగ్నినావ
సథ్యాగ్నింవిశోధ్యచపృథక్పృథక్ ॥ ౧౩॥ పంచ
భూతానిసంయమ్య మాత్రాగుణవిధిక్రమాత్ ।
మాత్రాఃపంచచతస్రశ్చ త్రిమాత్రాద్విస్తతః
పరం॥ ౧౪॥ ఏకమాత్రమమాత్రంవా ద్వాద
శాంతవ్యవస్థితః । స్థిత్యాంస్థాప్యామృతోభూ
త్వా వ్రతంపాశుపతంచరేత్ ॥ ౧౫॥

నగస్త్యమహామునీంద్రుం డిట్లనియె.

తా॥ ఓ రామచంద్రా, శుక్లపక్షంబున చతుర్దశినాడైన, అష్టమియందైన నేకాదశియందైనను, సోమవారంబున, ఆర్ద్రానక్షత్రంబందారంభించి, ధాతయు, రుద్రుండును, శాశ్వతుండును, పరాత్పరుండును, బ్రహ్మవిష్ణ్వాదులకు జనకుండునైన సదాశివుని ధ్యానించుచు, అగ్నిపూజం గావించి, పంచభూతంబుల నణచి, శాస్త్రోక్తమార్గంబున పంచచతుస్త్రిద్వ్యేక మాత్రలచేనైన అమాత్రచేనైన ద్వాదశాంతస్థితుండై, అమృతరూపుండై పాశుపతవ్రతం బాచరింపవలయు.

శ్లో॥ ఇదంవ్రతం పాశుపతం వదిష్యామిసమాసతః ।
ప్రాతరేవంతుసంకల్ప్య విధాయాగ్నిం స్వశాఖ
యా॥ ౧౬॥ ఉపోషితశ్శుచిస్స్నాతః శుక్లాంబ
రధరస్స్వయం । శుక్లయజ్ఞోపవీతీచ శుక్లమా
ల్యానులేపనః॥ ౧౭॥ జుహుయాద్విరజామంత్రైః

ప్రాణాపానాదిభిస్తతః । అనువాకాంతమేకాగ్ర
సమిదాజ్యచరూన్పృథక్ ॥ ౧౮॥ ఆత్మన్యగ్నిం
సమారోప్య యాతేఅగ్నేతిమంత్రతః । భస్మా
దాయాగ్నిరిత్యాద్యైర్విమృజ్యాంగానిసంస్పృ
శేత్ ॥ ౧౯॥ భస్మచ్ఛన్నోద్విజోవిద్వాన్ మహా
పాతకసంభవైః । పాపైర్విముచ్యతేసత్యం ము
చ్యతేచనసంశయః॥ ౨౦॥

తా॥ ఆవ్రతక్రమం బెట్టిదనిన, నరుండు ప్రాతఃకాలంబున సంకల్పంబు గావించి, స్వశాఖచే నగ్నిం బూజించి యుపోష్యుండై శుచియై, స్నానంబుఁ జేసి, శుక్లవస్త్రంబును గట్టి, శుక్లయజ్ఞోపవీతధారియై, శుక్లమాల్యంబుల ధరించి విరజామంత్రంబుల ప్రాణాపానాదుల హోమంబు చేసి, అనువాకాంతం బేకాగ్ర సమిదాజ్యచరువుల వేరువేరుగాఁ జేసి, యాతేఅగ్నే యను మంత్రంబుచే నగ్నిని ఆత్మారోపణంబుఁ జేసి, భస్మాదాయాగ్ని రిత్యాదిమంత్రంబుల శరీరం బెల్ల స్పృశించుచు భస్మంబలందికొనిన, మహాపాపంబులచే విముక్తుండగు. ఇది సత్యంబు యిందుకు సందియంబు లేదు.

శ్లో॥ వీర్యమగ్నేర్యతోభస్మ వీర్యవాన్ భస్మసంయుతః ।
భస్మస్నానరతోవిప్రో భస్మశాయీజితేంద్రియః
౨౧॥ సర్వపాపవినిర్ముక్త శ్శివసాయుజ్యమాప్ను
యాత్ ॥ ౨౨॥

తా॥ భస్మం బగ్నివీర్యంబు గాన, దానిధరించినవాఁ డధిక బలశాలియగు భస్మస్నానంబు చేయుచు, భస్మశాయియై, జితేంద్రియుండై, సకలపాపంబులం బాసి శివసాయుజ్యంబు నొందు.

శ్లో॥ ఏవంకురుమహాభాగ శివనామసహస్రకం । ఇదం
తుభ్యంప్రదాస్యామి తేనసర్వార్థమాప్స్యసి॥
౨౩॥ ఇత్యుక్త్వాప్రదదౌతస్మై శివనామసహస్ర
కం । వేదసారాభిధం నిత్యం శివప్రత్యక్షకార

కం ॥ ౨౪ ॥ ఉక్తంచ తేన రామ త్వం జపన్నాస్వ దివానిశం । తతః ప్రసన్నో భగవాన్ మహాపాశుపతాస్త్రకం ॥ ౨౫ ॥ తుభ్యం దాస్యతి తేన త్వం శత్రూన్హత్వాప్స్యసి ప్రియాం । తస్యైవాస్త్రస్య మాహాత్మ్యాత్సముద్రం శోషయిష్యసి ॥ ౨౬ ॥ సంహారకాలే జగతామస్త్రం తత్పార్వతీపతేః । తదలాభే దానవానాం జయస్తే చ సుదుర్లభః ॥ ౨౭ ॥ తస్మాల్లబ్ధుం తదేవాస్త్రం శరణం యాహి శంకరం ॥ ౨౮ ॥

తా॥ ఓ రామ నీవిట్లాచరింపుము, శివసహస్రనామంబుల నీకు నిచ్చెద, దానిచే సర్వార్థంబుల నొందెదవని మునీంద్రుండు వేదసారంబును, శివప్రత్యక్షదాయకంబునైన శివసహస్రనామంబుల శ్రీరామున కుపదేశించి, ఓ రాజేంద్రా యీ మంత్రంబును రాత్రింబగళ్లు జపింపుచుండుము, దాన నీకుండు నీకుం బ్రీతుండై పాశుపతాస్త్రంబొసంగు దానిచే నీ శత్రువులం జయించి, నీ ప్రియురాలిం బొందెదవు. నాయస్త్రమహాత్మ్యంబున నీవు సముద్రంబును శోషింపంజేసెదవు, నాయస్త్రంబుచే శివుండు జగత్సంహారంబుల జేయు నాయస్త్రంబు లేకున్న నీకు రాక్షసులం జంపుట దుష్కరంబుగాన, నాయస్త్రంబునకై మహాదేవు శరణంబునొందుమని యగస్త్యుండు రామున కెఱింగించెను.

ఇతి పద్మపురాణే,

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే — అగస్త్యరాఘవసంవాదే విరజాదీక్షాలక్షణ యోగో నామ తృతీయోఽధ్యాయః.

ఇది శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు పరబ్రహ్మవిద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున అగస్త్యరాఘవ సంవాదంబున విరజాదీక్షాలక్షణంబను మూడవ యధ్యాయము ముగిసెను.

చతుర్థోఽధ్యాయః.

శ్రీసూత ఉవాచ.

శ్లో॥ ఏవముక్త్వా మునిశ్రేష్ఠే గతే తస్మిన్నిజాశ్రమం ॥ అథ రామగిరౌ రామః పుణ్యే గోదావరీతటే ॥ ౧ ॥ శివలింగం ప్రతిష్ఠాప్య కృత్వా దీక్షాం యథావిధి । భూతిభూషిత సర్వాంగో రుద్రాక్షాభరణైర్యుతః ॥ ౨ ॥ అభిషిచ్య జలైః పుణ్యైర్గౌతమీసింధుసంభవైః । అర్చయిత్వా వన్యపుష్పైస్తద్వద్వన్యఫలైరపి ॥ ౩ ॥ భస్మచ్ఛన్నో భస్మశాయీ వ్యాఘ్రచర్మాసనే స్థితః । నామ్నాం సహస్రం ప్రజపన్నక్తందివమనన్యధీః ॥ ౪ ॥

సూతుండు శౌనకాదులకుం జెప్పుచున్నాడు.


తా॥ ఓ మునులారా ఇట్లు అగస్త్యుండు శ్రీరామునకుం జెప్పి నిజాశ్రమంబునకుంబోయె నంత రాముండు గోదావరీతటంబున రామగిరియందు శివలింగప్రతిష్ఠ గావించి విరజాదీక్షంబూని మేనెల్ల విభూతినలంది రుద్రాక్షలధరించి గౌతమీజలంబుల లింగాభిషేకంబు గావించి పుష్పంబులం బూజించి వన్యఫలంబుల సమర్పించి భూతిఛన్నుండు భూతిశాయియునై వ్యాఘ్రాజినంబుపై గూర్చుండి రాత్రింబగళ్లు శివనామంబులం జపించుచు,


శ్లో॥ మాసమేకం ఫలాహారో మాసం పర్ణాశనస్తతః । మాసమేకం జలాహారో మాసం చ పవనాశనః ॥ ౫ ॥ శాంతో దాంతః ప్రసన్నాత్మా ధ్యాయన్నేవ మహేశ్వరం । హృత్పంకజే సమాసీన ముమాదేహార్ధధారిణం ॥ ౬ ॥ చతుర్భుజం త్రినయనం విద్యుత్పింగజటాధరం । కోటిసూర్యప్రతీకాశం చంద్రకోటి సుశీతలం ॥ ౭ ॥ సర్వాభరణసంయుక్తం

నాగయజ్ఞోపవీతినం। వ్యాఘ్రచర్మాంబరధరం వ
రదాభయధారిణం ॥ ౭ ॥ వ్యాఘ్రచర్మోత్తరీ
యంచ సురాసురనమస్కృతం । పంచవక్త్రం
చంద్రమౌళింత్రిశూలడమరూధరం ॥ ౮ ॥ నిత్యం
చశాశ్వతంశుద్ధం ధ్రువమక్షరమవ్యయం ॥౯॥ ఏ
వంనిత్యంప్రజపతోగతంమాసచతుష్టయం॥౧౦॥

తా॥ ఒకమాసకాలంబు ఫలంబులభుజించి యొకమాసంబు పణ్ణాం బులనమలి యొకమాసంబు జలంబులంద్రావి యొకమాసం బుపవాసియుండై శాంతుండు దాంతుండు ప్రసన్నహృదయుండునై మనంబున నీశుండలం చుచు హృత్పద్మనివాసియు పార్వతీశరీరార్ధధారియు చతుర్భుజుండు త్రినేత్రుండును కోటిసూర్యప్రకాశుండును కోటిచంద్రశీతలుండును సర్వాభరణ సమేతుండును నాగయజ్ఞోపవీతధారియు వ్యాఘ్రచర్మాంబరుండును వరదాభయధారియు దేవాసుర నమస్కృతుండును పంచముఖుండును చంద్రమౌళియు త్రిశూల డమరుకధారియు నిత్యుండు శాశ్వతుండు శుద్ధుండక్షయుండు అవ్యయుండునైన సదాశివుంజపించుచు నాలుగునెలలుండె.

శ్లో॥ అథజాతోమహానాదో వళయాంబుదభీషణః।
సముద్రమథనోద్భూత మందరావనిభృద్ధ్వనిః॥
౧౧॥ రుద్రబాణాగ్నిసందీప్త భస్మత్రిపురవి
భ్రమః। తమాకర్ణ్యాశలిసంభ్రాంతో యావత్ప
శ్యతిపుష్కరం॥ ౧౨॥ తావదేవమహాతేజోరా
మస్యాసీత్పురోద్విజాః। తేజసా తేనసంభ్రాంత
స్నేపశ్యద్యధనుస్స్వకం॥ ౧౩ ॥ అభిద్యన్నిశత్రై
ర్భూశైర్దివ్యాస్త్రైరభిమంత్రితైః । అగ్నే
యంవారుణంసౌమ్యం మోహనం సౌరపార్వ
తం॥ ౧౪ ॥ అంభీశ్వతేషణాస్త్రంం మోహాం
యాలోస్వపాత్మజః । విచింత్యతద్యాయామాన


శ్రీరాముడు.


లక్ష్మణుడు.

దైత్యమాయాం ద్విజేశ్వరాః॥ ౧౫॥ అథోద్ధాయ
మహావీర్యః సజ్యంకృత్వా ధనుస్స్వకం। అభిద్య
న్నిశితైర్బాణైర్దివ్యాస్త్రైరభిమంత్రితైః ॥౧౬॥

తా॥ నంత ప్రళయకాల మేఘంబులుంబోలె భయంకరంబును సముద్రమథనంబున మందరధ్వానంబునుంబోలె వెలుంగునదియు త్రిపురమర్దనకాలంబున రుద్రాగ్నియుంబోలె భయంకరంబైన మహాధ్వని రామచంద్రునెదుటవాడమిన దానివిని రాముండుసంభ్రాంతుండైయుండ యొకమహాతేజంబాతనిపురోభాగంబున దేదీప్యమానంబై వెలుంగ దానింగాంచి రాముండాగ్రహంబున ధనుర్ధారియై దివ్యాస్త్రంబు లభిమంత్రించి తీక్ష్ణబాణంబులం బ్రయోగించి ఆగ్నేయ వారుణ సౌమ్య మోహనసౌరాది దివ్యాస్త్రంబుల నేని యాతేజంబుచే తననేత్రంబులదర నంధీకృతనయనుండై మోహంబునొంది యిది దైత్యమాయ గాంబోలునని మరలధనుస్సును సజ్యంబుగావించి నిశితబాణంబుల దివ్యాస్త్రంబులభిమంత్రించి,

శ్లో॥ ఆగ్నేయం వారుణం సౌమ్యం మోహనం సౌర
పార్వతం। విష్ణుచక్రం మహాచక్రం కాలచక్రం
చవైష్ణవం॥ ౧౭॥ రౌద్రంపాశుపతంబ్రాహ్మం కౌ
బేరంకులిశానలం। భార్గవాది బహూన్యస్త్రా
ణ్యేవంప్రాయుఙ్క్త రాఘవః॥ ౧౮॥

తా॥ విష్ణుచక్రంబును మహాచక్రంబును కాలచక్రంబు రౌద్రంబు వైష్ణవంబు పాశుపతంబు బ్రాహ్మంబు కౌబేరంబు కులిశంబు భార్గవంబు మొదలైన ననేకాస్త్రంబులం బ్రయోగింప,

శ్లో॥ తస్మిం స్తేజసి శస్త్రాణి చాస్త్రాణ్యస్య మహీపతే॥
విలీనాని మహాభాగస్య కరకా ఇవ నీరధౌ॥ ౧౯॥

తా॥ నవియెల్ల నామహాతేజంబందు సముద్రంబునంబడిన వడగండ్లుంబోలె లీనంబులై యడంగెను.

శ్లో॥ అథతత్క్షణేనజజ్వాల ధనుస్తస్యకరాచ్చ్యుతం। తూ
ణీరంచాంగులిత్రాణం గోధికాపిమహీపతే॥ ౨౦



తందృష్ట్వాలక్ష్మణోభీతః పపాతభువి మూర్ఛితః॥
అథకుంభజ-రోరామో జానుభ్యామవనింగతః॥
౨౧॥ మీలితాక్షోభయావిష్ట శ్శంకరంశరణంగ
తః । స్వరేణాప్యుచ్చరన్నుచ్చై శ్శంభోర్నా
మసహస్రకం॥౨౨॥ శివంచదండవద్భూమౌ ప్ర
ణనామపునఃపునః । పునశ్చ పూర్వవచ్చాసీచ్ఛ
బ్దోబ్రహ్మాండలంగ్రసన్ ॥ ౨౩॥ చచాలవసుధా
ఘోరంపర్వతాశ్చచకంపిరే। అథక్షణేనశీతాంశు
శీతలంతేజఆసతత్ ॥ ౨౪ ॥ ఉన్మీలితాక్షోరా
మస్తుయావద్వ్యోమప్రపశ్యతి। తావద్దదర్శ వృ
షభం సర్వాలంకారసంయుతం ॥౨౫॥ పీయూ
షమథనోద్భూత నవనీతస్యపిండవత్ । స్వర్ణ
వాలంమరకత ఛాయాశృంగ ద్వయాంచితం॥
౨౬ ॥ నీలరత్నేక్షణంహ్రస్వ కంఠకంబళభూషి
తం । రత్నపల్యాణసంయుక్తం నిబద్ధం శ్వేతచా
మరైః ॥ ౨౬ ॥ ఘంటికాఘుర్ఘురీశబ్దైః పూర
యంతందిశోదశ ॥ తత్రాసీనంమహాదేవం శుద్ధ
స్ఫటికవిగ్రహం॥ ౨౭ ॥ కోటిసూర్యప్రతీకాశం
కోటిశీతాంశుశీతలం ॥ వ్యాఘ్రచర్మాంబరధరం
నాగయజ్ఞోపవీతినం ॥ ౨౮ ॥ సర్వాభరణసం
యుక్తం విద్యుత్పింగజటాధరం॥ ౨౯॥ నీలకం
ఠంవ్యాఘ్రచర్మోత్తరీయం చంద్రశేఖరం॥ ౩౦॥
నానావిధాయుధోద్భాసి దశబాహుం త్రిలోచ
నం । యువానంపురుషశ్రేష్ఠం సచ్చిదానంద వి
గ్రహం॥ ౩౧॥

తా॥ పిమ్మట క్షణంబునకు ఆరాముని చేతి విల్లుజారి నేలంబడి భస్మంబయ్యె. పిమ్మట తూణీరంబులు అంగుళిత్రాణంబును గోధికయు భస్మంబయ్యె. వానింగాంచి లక్ష్మణుండు భయంబున మూర్ఛితుండై నేలంబడియె. పిమ్మట రాముండును మోకాళ్లనూదుచు యవనింద్రెళ్ల శంకరుశరణంబుజొచ్చి శివనామపారాయణంబు సుచ్చైస్స్వరంబుగాజేయుచు నీశుంగూర్చి మరలమరల దండప్రణామంబు లాచరించుచుండ మరల ముందువలె మహాధ్వని బ్రహ్మాండంబగలించుచుం బరగె నంత భూమికంపించె బర్వతంబులువడంకె బిమ్మట నొకక్షణమాత్రంబునకు చంద్రశీతలంబైన మహాతేజంబు వొడమె నంత రాముండు కనులమూసికొని కొంతకాలంబుండి మరల నేత్రంబులదెరచి సర్వాలంకారంబులుగలిగి, క్షీరంబుద్రచ్చిన గల్గు నవనీత పిండంబునుంబోలె వెలుంగుచు స్వర్ణవాలంబుగల్గి మరకతశృంగంబులచే వెలసి మహానీలమణుల కాంతిగల కన్నులుగల్గి కంఠంబున రత్నకంబళిగలిగి రత్నంపు పగ్గంబుచే వెలసి శ్వేతచామరనిబద్ధంబై ఘంటలశబ్దంబు దశదిక్కుల పూరించుచున్న యొక వృషభంబు గాంచి దానిపైగూర్చుండి శుద్ధస్ఫటిక విగ్రహుండై కోటిసూర్యకాంతిచే వెలుంగుచు కోటిచంద్రులుంబోలె యతిశీతలుండై పులిచర్మంబుధరించి నాగయజ్ఞోపవీతియై సర్వాభరణ భూషితుండై మెరుంగులంబోలు జడలంధాల్చి, నీలకంఠుండై వ్యాఘ్రచర్మం బుత్తరీయంబుగా ధరించి చంద్రశేఖరుండై నానావిధాయుధ శోభితంబులైన పదిభుజంబులుగల్గి త్రిలోచనుండై పురుషశ్రేష్ఠుండై యౌవనంబుగలిగి సచ్చిదానంద విగ్రహుండై వెలుంగు మహేశుంగాంచి.

శ్లో॥ తత్రైవచసుఖాసీనాం పూర్ణచంద్రనిభాననాం ।
నీలేందీవరదామాభా ముద్యన్మరకతప్రభాం ॥
౩౨॥ ముక్తాభరణసంయుక్తాం రాత్రింతారాం
చితామివ । వింధ్యక్షితిధరోత్తుంగ స్తనభారభ
రాలసాం॥ ౩౩॥ సదసత్సంశయావిష్ట మధ్యదే
శాంతలోదరీం । దివ్యాభరణసంయుక్తాం దివ్య
గంధానులేపనాం॥ ౩౪॥ దివ్యమాల్యాంబరధ
రాం స్మేరేందీవరలోచనాం । అలకోద్భాసివద
నాం । తాంబూలగ్రాసశోభితాం॥ ౩౫॥ శివా

లింగనసంజాత పులకోద్భాసివిగ్రహం। సచ్చిదా
నందరూపాఢ్యాం జగన్మాతరమంబికాం॥ ౩౩॥
సౌందర్యసారసందోహం దదర్శరఘునందనః॥
౩౪॥ స్వస్వవాహనసంబంధాన్ నానాయుధల
సత్కరాన్॥ ౩౫॥ బృహద్రథంతరాదీని సామా
నిపరిగాయతః॥ ౩౬॥

తా॥ యాతని వెంబడి వృషభంబుమీదం గూర్చుండి పూర్ణచంద్రుం బోలు ముఖంబుగల్గి నల్లకలువలవంటి దేహకాంతిచేనొప్పి మరకతమణిప్రభాభాసురయైముక్తాభరణంబులఁదాల్చి తారలంగూడిన రాత్రింబోలె వెలుంగుచు పర్వతోత్తుంగ స్తనభారయై కలదులేదను సంశయాత్మకంబైన మధ్యంబుగలిగి తలోదరియు దివ్యాభరణభూషితయునై దివ్య మాల్యంబులందాల్చి ఇందీవరలోచనంబులుగల్గి అలకంబులచే ప్రకాశించు ముఖంబుగల్గి తాంబూలంబు చేయుచు శివాలింగనంబుచే మేనెల్లపులకలువొడమ సచ్చిదానందరూపయై జగన్మాతయు అంబికయు సౌందర్యసారభూతయునైయుండు పార్వతింగాంచి మరియు శ్రీరామచంద్రుండు వారివారి వాహనంబులనెక్కి నానాయుధధారులై బృహద్రథంతరాదినామంబులబఠించుచు.

శ్లో॥ స్వస్వకాంతా సమాయుక్తాన్ దిక్పాలాన్పరి
తఃస్థితాన్॥ ౩౭॥ అగ్రతోగరుడారూఢంశంఖచ
క్రగదాధరం। కాలాంబుదప్రతీకాశం విద్యు
త్కాంత్యాశ్రియాయుతం॥ ౩౮॥ జపంతమేకమ
నసా రుద్రాధ్యాయంజనార్దనం॥ ౩౯॥

తా॥ తమతమ భార్యలంగూడిన దిక్పాలురను వారిముందు గరుడారూఢుండై శంఖచక్ర గదాధారియై కాలాంబుద సన్నిభుండై మెరుంగులకాంతిగల లక్ష్మీదేవింగూడి రుద్రాధ్యాయంబేకచిత్తుండై జపించుచున్న విష్ణుదేవుని.

శ్లో॥ పశ్చాచ్చతుర్ముఖం దేవం బ్రహ్మాణంహంసవా
హనం॥ ౪౦॥ చతుర్వక్త్రైశ్చతుర్వేదై రౌద్రై


స్సూక్తైర్మహేశ్వరం। స్తువంతంభారతీయుక్తం
దీర్ఘకూర్చజటాధరం। ౪౧॥

తా॥ హంసవాహనుండై నాలుగు మొగంబులుగల్గి భారతీసమేతుండై రౌద్రసూక్తంబుల శివుని ధ్యానించుచున్న బ్రహ్మను.

శ్లో॥ అథర్వశిరసా దేవం స్తువంతంమునిమండలం।గం
గాదితటినీయుక్త మంబుధింనీలవిగ్రహం ॥ ౪౨॥
శ్వేతాశ్వతరమంత్రేణ స్తువంతంగిరిజాపతిం। అ
నంతాదిమహానాగాన్ కైలాసగిరిసన్నిభాన్ ॥
౪౩ ॥ కైవల్యోపనిషత్పాఠ రతాన్మణివిభూ
షితాన్। సువర్ణవేత్రహస్తాఢ్యం నందీశంపురతః
స్థితం॥౪౪॥ దక్షిణేమూషకారూఢం గణేశంపర్వ
తోపమం। మయూరవాహనారూఢ ముత్తరేష
ణ్ముఖంతథా॥౪౫॥ మహాకాళంచచండీశంపార్శ్వ
యోర్భీషణాకృతిం। కాలాగ్నిరుద్రం దూరస్థం
జ్వలత్కాలాగ్నిసన్నిభం॥ ౪౬॥ త్రిపాదంకుత్సి
తాకారం నటద్భృంగిరిటంపురః। నానావికార
వదనాన్ కోటిశఃప్రమథాధిపాన్॥౪౭ ॥ నానా
వాహనసంయుక్తం పరితోమాతృమండలం।పం
చాక్షరీజపాయుక్తాన్ సిద్ధవిద్యా ధరాదికాన్॥

తా॥ అథర్వమంత్రంబుల దేవదేవుని స్తుతించుచున్న మునులను గంగాదినదులతోగూడి నీలవిగ్రహుండై శ్వేతాశ్వతరమంత్రంబుల సదాశివుని స్తోత్రంబుజేయుచున్న సముద్రుని కైలాసపర్వతంబునుంబోలె శరీరంబులుదాల్చి కైవల్యోపనిషత్తుచే నీశుం ధ్యానించుచు మణిభూషితులై యున్న శేషాదిమహానాగంబులను ముందు సువర్ణవేత్రధారియైయున్న నందీశుని దక్షిణంబున మూషకంబుపై నెక్కియున్న గణేశుని మయూరవాహనారూఢుండై

యుత్తరంబందున్న కుమారస్వామిని యుభయపార్శ్వంబులనున్న మహాకాళ చండీశులను దూరంబందున్న కాలాగ్నిరుద్రుని మూడు పాదంబులుగల్గి కుత్సితాకారుండై పురోభాగంబున నాట్యంబుజేయుచున్న భృంగిరిటిని నానావికార వదనంబులుగలిగియున్న ప్రమథకోటులను నానావాహనంబుల నెక్కియున్న మాతృమండలంబును పంచాక్షరీ జపంబు గావించుచున్న సిద్ధవిద్యాధరాదులను.



శ్లో॥ దివ్యమందరగీతాని గాయత్కిన్నర బృందకం।
తత్రత్రియంబకంమంత్రం జపద్ద్విజకదంబకం ॥
౨౯ ॥ గాయంతంవీణయాగీతం నృత్యంతంనారద
దందివి। నృత్యతోలాస్యనృత్తేన రంభాదీనప్సరో
గణాన్॥ ౩౦॥

తా॥ దివ్యగీతంబులం బాడుచున్న కిన్నరులను త్ర్యంబకమంత్రంబు జపించుచున్న ద్విజులను ఆకాశంబున వీణాగానంబుచేయు నారదుని లాస్యనృత్తంబుచేయురంభాద్యప్సరసలను.

శ్లో॥ గాయచ్చిత్రరథాదీనాం గంధర్వాణాం కదంబ
కం। కంబళాశ్వతరౌశంభోః కర్ణకుండలతాంగ
తౌ॥ ౩౧॥ గాయంతౌపన్నగాగీతం కపాలంకం
బళంతథా। ఏవందేవసభాంద్దృష్ట్వా కృతార్థోర
ఘునందనః॥౩౨॥ హర్షగద్గదయావాచాస్తువన్
దేవంమహేశ్వరం। దివ్యనామసహస్రేణ ప్రణ
నామపునఃపునః॥ ౩౩॥

తా॥ నాడుచు గానంబుచేయుచున్న చిత్రరథాదిగంధర్వులను మహేశునకు కర్ణకుండలంబులై, గీతంబుపాడుచున్న కపాలకంబళులనుపన్నగులను


ఇట్లు పాలించి శ్రీరాముండు ప్రత్యక్షంబై పలికినట్టి వాక్యంబుల శ్రవణపూర్వకంబుగా శివనామ పారాయణంబు చేయుచు మరలమరల నమస్కారంబులు చేయుచుండెను.

ఇతిశ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాంయోగ
శాస్త్రే, శివరాఘవసంవాదే శివప్రాదుర్భా
వోనామ చతుర్థోఽధ్యాయః.

ఇది పద్మపురాణంబున శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు
పరబ్రహ్మవిద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున
శివరాఘవ సంవాదంబున శివప్రాదుర్భావంబను
నాలవ యధ్యాయము ముగిసెను.





పంచమో ధ్యాయః.

శ్రీ సూత ఉవాచ.

శ్లో॥ అథప్రాదురభూత్తత్ర హిరణ్మయరథో మహాన్।
అనేకరత్నదివ్యాంశు కిమ్మీరితదిగంతరః ॥ ౧॥
సద్యోభాతికపంకాఢ్య మహాచక్రచతుష్టయః ॥
ముక్తాతోరణసంయుక్త శ్వేతచ్ఛత్రశతావృతః॥
౨॥ శుద్ధహేమఖలీనాఢ్య తురంగగణసంయుతః।
ముక్తావితానవిలస దూర్ధ్వదేశవృషధ్వజః ॥౩॥
మత్తవారుణికాయుక్త పట్టతల్పోపశోభితః। పా
రిజాతతరూద్బుద్ధ పుష్పమాలాభిరంచితః ॥౪॥
మృగనాభిసముద్భూత కస్తూరీమదపంకిలః ॥ క
ర్పూరాగరుధూపోత్థ గంధాకృష్టమధువ్రతః॥౫॥
సంవర్తఘనఘోషాఢ్య నానావాద్య సమన్వితః।
వీణావేణుస్వనాసక్త కిన్నరీగణసంకులః॥ ౬॥ ఏ
వందృష్ట్వారథశ్రేష్ఠం వృషముత్తీర్యశంకరః। అం
బయాసహితస్తత్ర పట్టతల్పేవిశత్తదా॥౭ ॥ సుర
నీరజనేత్రాణాం శ్వేతచామరచాలనైః। దివ్య
వ్యజనవాతైశ్చ పరిమృష్టోనీలలోహితః॥ ౮॥

తా॥ సూతుండు చెప్పుచున్నాడు, ఓమునులారా పిమ్మట బంగారుమయంబైన అనేక రత్నకాంతుల దిగంతంబులు మిరుమిట్లుగొన మహాచక్రంబులుగలిగి ముత్యాలతోరణంబుల విరాజితంబై అనేక శ్వేతచ్ఛత్రంబులుగలిగి స్వర్ణభూషణభూషిత తురంగంబులుగలిగి ముక్తావితానశోభికంబైన పట్టతల్పంబు గలిగి పారిజాతపుష్పమాలాశోభితంబై కస్తూరిపంకిలంబై కర్పూరధూపగంధవాసనాగతభృంగశోభితంబై ప్రళయమేఘగర్జితంబునుంబోలు నానావాద్యధ్వనితోగూడి వీణావేణు ధ్వనులతోడ కిన్నరగణంబుల సేవిం

పనొక రథంబు తనయెదుట కల్పించిన సదాశివుండు పార్వతితోగూడి వృషభరాజంబుదిగి యారథంబెక్కి యందుపట్టు తల్పంబుపైగూర్చుండి కిన్నరస్త్రీలు వింజామరలు వీవ ప్రమోదంబునసుండె.

శ్లో॥ క్వణత్కంకణనిర్హ్రాదైః మంజుమంజీరశింజితైః।
వీణావేణుస్వనైర్గీతైః పూర్ణమాసీజ్జగత్త్రయం॥౯

తా॥ అప్పుడు కంకణనినాదంబుల మంజుమంజీరశబ్దంబుల వీణావేణుగాన ధ్వనులమూజ్జగంబులునిండె.

శ్లో॥ చలత్పత్రికులారావైః శ్వేతపారావతస్వనైః ॥
ఉన్నిద్రభూషారత్నానాం దర్శనాదేవబర్హిణః॥
౧౦॥ ననృతుర్దర్శయంతస్స్వాన్ చంద్రకాన్ కోటిసంఖ్యయా। ప్రణమంతంతతోరామ ముత్థా
ప్యవృషభధ్వజః॥౧౧॥ ఆనినాయరథందివ్యం ప్ర
హృష్టేనాంతరాత్మనా। కమండలుజలైస్స్వస్య
స్వయమాచమ్యయత్నతః। సమాచమయ్యపుర
తః స్వాంకేరామముపానయత్ ॥౧౨॥అథదివ్యం
ధనుస్తస్మై దదౌతూణీరమక్షయం ॥ మహాపాశు
పతంనామ దివ్యమస్త్రందదౌతతః॥౧౩॥ ఉక్తశ్చ
తేనరామోపి సాదరంచంద్రమౌళినా జగన్నాశ
నికంరౌద్ర ముగ్రమస్త్రమిదంనృప ॥ ౧౪॥అ
తోనేదంప్రయోక్తవ్యం సామాన్యేసమరాజిరే।
అస్యనాస్తి ప్రతీఘాత మస్త్రంవై భువనత్ర
యే। తస్మాత్ప్రాణాత్యయేరామ ప్రయోక్తవ్య
ముపస్థితే॥ ౧౫॥

తా॥ పారావతాది పక్షికుల కలకలధ్వనుల భూషణంబుల మణికాంతులచే నెమళ్లు నృత్తంబులుజేయుచు ననేకవిధంబులనుండెనంత సదాశివుండు తనకునమస్కరించుచుండు రాముని నత్యాదరంబున నెత్తి తనసమీపంబునంగూ

ఝృండం బెట్టికొని కమండలూదకంబున నాచమించి రాముని నాచమింపంబం
చి యాతనికి దివ్యంబైన ధనున్సును అక్షయతూణీరంబుల పాశుపతాస్త్రం
బును యిచ్చి యిట్లనియె. ఓరామచంద్రా యీయస్త్రంబు నెచ్చట నెదురు
లేకనుండు దీని సామాన్యయుద్ధంబుల ప్రయోగింపవలదు ప్రాణాత్యయంబు
నం బ్రయోగించుమూ,

శ్లో॥ అన్యథైవ ప్రయుక్తంతు జగత్సంక్షయకృద్భవే
త్ ॥౧౫॥ అథాహూయ సురశ్రేష్ఠాన్ లోకపా
లాన్మహేశ్వరః । ఉవాచపరమప్రీతః స్వంస్వమ
స్త్రంప్రయచ్ఛత॥ ౧౬ ॥ రాఘవోయంచతైర
స్త్రైః రావణంచహనిష్యతి॥ ౧౭॥

తా॥ అకాలంబున ప్రయోగించిన జగత్సంహారం బొనర్చునని యాయ
స్త్రప్రభావం బెఱింగించి యీశ్వరుండు ఇంద్రాదులం గాంచి మీమీయస్త్రం
బుల నీరామునకొసంగుడు వానిచే రావణుం జంపు,

శ్లో॥ తస్యదేవైరవధ్యత్వ మితిదత్తోవరోమయా ॥
౧౮ ॥ తస్మాద్వానరతామేత్య భవంతోయుద్ధదు
ర్మదాః సాహాయ్యమస్యకుర్వంతు తేనస్వస్థో
భవిష్యతి॥ ౧౯॥

తా॥ పూర్వంబుననే నారావణునికి దేవదైత్యదానవులచేఁ జెడని వరం
బిచ్చితింగాన మీరెల్ల వానరరూపంబులం దాల్చి యితనికి సహాయులుగండు
దాననితండు స్వస్థుండగు.

శ్లో॥ తదాజ్ఞాంశిరసాభ్యర్చ్య సురాఃప్రాంజలయస్త
దా। ప్రణమ్యశరణంశంభుంస్వంస్వమస్త్రందదు
ర్ముదా। నారాయణాస్త్రందైత్యారి రౌద్రమ
స్త్రంపురందరః । బ్రహ్మాపిబ్రహ్మదండాస్త్ర మా
గ్నేయాస్త్రంధనంజయః॥ ౨౦ ॥ యామ్యంయమ
శ్చమోహాస్త్రంరక్షోరాజస్తదాదదౌ। వరుణో

వారుణంప్రాదాద్వాయవ్యాస్త్రంప్రభంజనః ॥
౨౧ ॥ కౌబేరంచకుబేరోపి రౌద్రమీశానఏవ
చ। సౌరమస్త్రందదౌసూర్యః సౌమ్యంసోమశ్చ
పార్వతం॥ ౨౨॥ విశ్వేదేవాదదుస్తస్మై వసవోవా
సవాభిధం। అథతుష్టఃప్రణమ్యేశం రామోదశ
రథాత్మజః। ప్రాంజలిఃప్రణతోభూత్వాభక్తియు
క్తోవ్యజిజ్ఞపత్ ॥ ౨౩॥

తా॥ అని యీశుం డాజ్ఞాపింప యమరులియ్యకొని నమస్కరించుచు
ప్రాంజలులై తమతమయస్త్రంబుల రామునకిచ్చిరి. అది యెఱింగించెద విష్ణు
దేవుండు నారాయణాస్త్రంబును బ్రహ్మబ్రహ్మ దండంబును యగ్నియాగ్నె
యంబును యముండు యామ్యంబును కుబేరుండు సమ్మోహనంబును వరుణుం
డు వారుణంబును వాయువు వాయవ్యంబును ఈశానుండు రౌద్రంబును
సూర్యుండు సౌరంబును చంద్రుండు సౌమ్యంబును విశ్వేదేవతలు పాశు
పతంబును వసువులు వాసవాస్త్రంబును నిచ్చిరంత శ్రీరాముండు సంతోషం
బున శివునకెరగి ప్రాంజలియై భక్తియుతుండై యిట్లని విన్నవించెను.

శ్లో॥ భగవన్మానుషేణైవ దుర్లంఘ్యోలవణాంబుధిః ।
తత్రలంకాభిధందుర్గం దుర్జయందేవదానవైః ॥
౨౪ ॥ అనేకకోటయస్తత్ర రాక్షసా బలవత్త
రాః॥ సర్వేస్వాధ్యాయనిరతా శ్శివభక్తాజితేం
ద్రియాః॥౨౫॥ అనేకమాయాసంయుక్తా బుద్ధి
మంతోగ్నిహోత్రిణః । కథమేకాకినాజేయా మ
యాభ్రాత్రాచసంయుగే॥ ౨౬॥

తా॥ ఓదేవదేవా మనుష్యులకు సముద్రంబుదాట నలవికాదు అందు
లంకాపురంబు దేవదానవ దుర్జయంబై మహాబలులగు అనేకరాక్షస రక్షి
తంబైయున్నది. యారక్కసులెల్ల స్వాధ్యాయపరులు శివభక్తియుతులు
జితేంద్రియులు నిరతాగ్నిహోత్రులు బహుమాయావంతులు బుద్ధిమంతులై
నవారు నేనొకండ నాతమ్మునితోఁగూడి వారల నెట్లు జయింపనేతుఁగా.

శ్రీభగవానువాచ.

శ్లో॥ రావణస్యవధేరామ రక్షసామపిమారణే, విచా
రోనత్వయాకార్య స్తస్యకాలోయమాగతః॥ ౨౭॥
అధర్మేతుప్రవృత్తాస్తే దేవబ్రాహ్మణపీడనైః। త
స్మాదాయుఃక్షయోజాతః తేషాంశ్రీరపిసువ్రత॥
౨౮॥ రాజస్త్రీలంఘనాసక్తం రావణంనిహ
నిష్యసి॥ ౨౯॥

అనిన శంభుం డిట్లనియె.

తా॥ ఓరామచంద్రా యీరావణుంజంపనా రక్కసులవధింప నీవువిచారంబువలదు. దానికిందగు కాలంబువచ్చె వారెల్ల దేవబ్రాహ్మణహింసకులైయధర్మ ప్రవృత్తులై యుండుటంజేసి వారికాయువు శ్రీయునునశించె. రాజస్త్రీల నపహరించి బహు వ్యామోహితుండైన రావణుని జంపగలవాడవు.

శ్లో॥ పాపాసక్తోరిపుర్జేతుం సుకరస్సంగరాంగణే। అ
ధర్మనిరతశ్శత్రుర్భాగ్యేనైవోపలభ్యతే॥ ౩౦॥
అధీతవేదశాస్త్రోపి సదాధర్మరతోపివా। వినాశ
కాలేసంప్రాప్తే ధర్మమార్గాచ్చ్యుతోభవేత్॥
౩౧॥ పీడ్యంతేదేవతాస్సర్వా స్సతతంయేనపా
పినా। బ్రాహ్మణాఋషయశ్చైవ। తస్యనాశస్స్వ
యంస్థితః॥ ౩౨॥

తా॥ పాపాసక్తుండైనరిపుండు జయింపసులభుండు అధర్మ మార్గంబుననున్నరిపుండు భాగ్యవశంబుచే గలుగు సకలవేద శాస్త్రంబులుజదివి ధర్మరతుండైనను కాలవశంబున ధర్మమార్గచ్యుతుండగు సకలదేవతలను మునులను బ్రాహ్మణులను బాధించుచు పాపియగు రావణునికి నాశంబాసన్నంబై యున్నది.

శ్లో॥ కిష్కింధానగరేరామ దేవానా మంశసంభ
వాః। వానరాబహవోజాతా దుర్జేయాబలవ
త్తరాః॥ ౩౩॥

తా॥ కిష్కింధాపురంబున దేవాంశంబునంబుట్టి మహా బలులగు అనేక వానరు లున్నవారు.

శ్లో॥ సాహాయ్యంతేకరిష్యంతే స్తైర్బధ్వాచపయోని
ధిం అనేకశైలసంబంధ సేతౌయాంతువలీము
ఖాః ॥౩౪॥ రావణంసగణంహత్వా తామాన
యనిజప్రియాం॥ ౩౪॥

తా॥ వారెల్లనీకుసాహాయ్యులగుదురు, వారలు అనేకపర్వతంబులం దెచ్చి సముద్రంబున సేతువుంగట్టెదరు ఆమార్గంబున వానరులంగూడి సముద్రంబు దాటి సబలంబుగా రావణుంజంపి నీప్రియురాలిం దెమ్ము.

శ్లో॥ శస్త్రైర్యుద్ధేజయోయత్ర తత్రాస్త్రాణి నయోజ
యేత్। భిన్నాస్త్రేష్వల్పశస్త్రేషు। పలాయనప
రేషుచ ॥౩౫॥ అస్త్రాణిముంచద్దివ్యానిస్వయ
మేవవినశ్యతి। అధకింబహునోక్తేన మయైవో
త్పాదితంజగత్॥ ౩౬॥

తా॥ శస్త్రంబుల జయంబుగలుగుచుండ అస్త్రంబులేల శత్రువులుపలాయనులైయుండ దివ్యాస్త్రప్రయోగంబుజేయుట వినాశకారియగు వేయిమాటలేల యీజగంబెల్ల నావలనగలుగు.

శ్లో॥ మయైవపాల్యతేనిత్యం మయాసంహ్రియతేపి
చ॥ అహమేకోజగన్మృత్యు ర్మృత్యోరపిమహీ
పతే॥ ౩౭॥ గ్రసేహమేవసకలం జగదేతచ్చరా
చరం। మమవక్త్రేహతాస్సర్వే రాక్షసాయుద్ధ


దుర్మదాః॥౩౭॥ నిమిత్తమాత్రంత్వంభూయాః।
కీర్తిమాప్స్యసిరాఘవ॥ ౩౮॥

తా॥ నాచేతనేరక్షింపంబడు నాచేతనేహతంబగు నేనొక్కండనే మృత్యువును మృత్యువుండనగుదు జగంబెల్ల నాశంబుజేయుదు నాచేతనే మహాబలులగు రాక్షసులు హతంబగుదురు. నీవు రాక్షస నాశనంబునకు నిమిత్తమాత్రుండవై కీర్తింబొందుము అని మహేశుండు శ్రీరామునకుంజెప్పెను.

ఇతి శ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సుబ్రహ్మవిద్యాయాం యోగ
శాస్త్రే—శివరాఘవసంవాదేరామస్యాస్త్ర
ప్రాప్తిర్నామ పంచమోధ్యాయః.

ఇది శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు పరబ్రహ్మ విద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున రామునకస్త్ర ప్రాప్తిగల అయిదవ యధ్యాయము ముగిసెను.



షష్ఠోధ్యాయః.

శ్రీరామ ఉవాచ.

శ్లో॥ భగవన్నత్రమేచిత్రం మహాదేతత్ప్రజాయతే।
శుద్ధస్ఫటికసంకాశ స్త్రినేత్రశ్చంద్రశేఖరః ॥ ౧॥
మూర్తస్త్వంతుపరిచ్ఛిన్నా కృతిఃపురుషరూప
ధృత్। అంబయాసహితోత్రైవ రమసేప్రమ
థైస్సహ॥౨॥ త్వంకథంపంచభూతాని జగదేత
చ్చరాచరం। తద్బ్రూహిగిరిజాకాంతమయితేన
గ్రహోయది॥ ౩॥

తా॥ శ్రీరాముండు జెప్పుచున్నాడు. ఓపరమేశా నీవలన నీజగంబుగలుగుట నాశ్చర్యంబు నీవు స్ఫటికసంకాశ విగ్రహంబుగలిగి త్రినేత్రుండవై పరిచ్ఛిన్నస్వరూపివై పురుషరూపధారివై అంబాసహితుండవై విహరించుచు ప్రమథులగూడియున్నవాడవు చరాచరాత్మకంబైన జగంబున పంచభూతంబు లెట్లు గల్గంజేసితివి దీని నాకతిదయం జెప్పుము.

శ్రీభగవానువాచ.

శ్లో॥ సాధుపృష్టంమహాభాగ దుర్జ్ఞేయమమరైర
పి। తత్ప్రవక్ష్యామితేభక్త్యా బ్రహ్మచర్యేణసువ్ర
త॥౪॥ పారంయాస్యస్యనాయాసా ద్యేనసంసార
నీరధేః॥ ౫॥

అనిన సదాశివుండిట్లనియె.

తా॥ ఓ రామచంద్రా మంచివిషయంబడిగితివి దేవతలకైన దుర్జ్ఞేయంబు అట్టిదానింజెప్పెద దానివిని బ్రహ్మచర్యంబున అనాయాసంబున సంసారసాగరంబు దాటంగలవు.

శ్లో॥ దృశ్యంతేపంచభూతాని యేచలోకాశ్చతుర్ద
శ॥౬॥ సముద్రాఃపర్వతాదేవా రాక్షసాఋష

[illegible]

[illegible]

నేను [illegible]

తా॥ [illegible] ఇవియెల్ల నావి [illegible] యెఱుంగుము,

శ్లో॥ పురాబ్రహ్మాదయో దేవా [illegible]
కృతిం। మందరం ప్రయయుస్సర్వే మమ ప్రియాత
మంగిరిం ౯।

తా॥ పూర్వంబున బ్రహ్మాదిదేవతలు నాకతి ప్రియంబైన [illegible]
[illegible] గోరుమండె.

శ్లో॥ తాంశ్చదృష్ట్వామయాదేవాన్ [illegible] చేత
సః। తేషామపహృతంజ్ఞానం। బ్రహ్మాదీనాందివౌ
కసాం। ౯॥ అథ తేసహృతిజ్ఞానా మామూచుః
కోభవానితి। అథాబ్రువమహం దేవా నహమేవ
పురాతనః॥౯॥ ఆసంప్రథమ మేవాహంవర్తామి
చసురేశ్వరాః॥ ౧౦।

తా॥ వారలంగాంచి నేవారిజ్ఞానంబులపహరింప వారలు నన్నుంగాంచి
నీవెవ్వండవనియడుగ నేవారలతో నిట్లంటి. ఓ దేవతలారా నేపురాతనుండ
నే ప్రథమంబునం గలిగి వర్తింతు.

శ్లో॥ భవిష్యామిచలోకేస్మిన్ మత్తోనాన్యోస్తికశ్చ
న : వ్యతిరిక్తంనమత్తోస్తి నాన్యత్కించి త్సురే
శ్వరాః॥ ౧౧॥

తా॥ నాకన్న మరియొకండు లోకంబులలేదు నాకంటెనొండెద్ది యు
న్యంబులేదు.

[illegible]

తా॥ [illegible]

శ్లో॥ త్రిష్టుప్ [illegible] ర్యమః।
[illegible]
[illegible] హంజ [illegible] జ్యేష్ఠస్సర్వసురశ్రేష్ఠో వర్షి
ష్ఠోహమపాంపతిః ౧౬। అన్యోహంధగవాన్
తేజోహంవిధి [illegible] హం। ఋగ్వేదోహంయజుర్వే
దస్సామవేదోహమాత్మభూః। ౧౭। అథర్వణశ్చ
మంత్రోహంతథాచాంగిరసాంవరః। ఇతిహాసా
పురాణానికల్పోహంకల్పవానహం।౧౮॥సరోహ
మస్మి గాథోహంవిద్యోపనిషదోహ్యహం।౧౯

తా॥ త్రిష్టుపగనుష్టుప్పులు పఙ్క్తిఛందంబు సంఖ్యాంబు కాలంబు త్రేతా
గ్నులు గురువు గోప్యగహ్వరంబు ద్యోదివంబులు నేన సర్వంబున కధికారినేన
మరియు నే సర్వసురశ్రేష్ఠుండ వర్షిష్ఠుండ సముద్రుండ సకలంబున కాద్యుండ
తేజోరూపుండ ఋగ్యజుస్సామాధర్వణరూపుండ సకల మంత్రరూపుండ
ఇతిహాసపురాణ కల్పరూపుండ సరోవరంబ గాథంబు విద్యోపనిషత్తులు సర్వం
బు నన్నుంగా నెఱుంగుము.

శ్లో॥ శ్లోకాసూత్రాణిచైవాహం మనువ్యాఖ్యానమే
వచ॥౧౮॥ వ్యాఖ్యానానిపరావిద్యా ఇష్టంహు

తమధాహుతం ॥ దత్తాదత్తమహంలోకః పర
లోకోహమక్షరః॥ ౧౯॥

తా॥ ఓరామచంద్రా సూత్రంబులు మనువ్యాఖ్యానంబాదిగాగల వ్యాఖ్యానంబులు పరావిద్యయు ఇష్టంబుహుతంబహుతంబు నేన దత్తాదత్తంబులు ఇహపరలోకంబులు అక్షరంబు.

శ్లో॥ క్షరస్సర్వాణిభూతానిశాంతిఃక్షాంతిరహంఖగః।
గుహ్యోహం సర్వవేదేషు అరణ్యోహమజో
స్మ్యహం॥౨౦॥పుష్కరంచపవిత్రంచ మధ్యంచా
హంతతఃపరం। బహిశ్చాహంతథాచాంతః పుర
స్తాదహమవ్యయః॥ ౨౧ ॥ జ్యోతిశ్చాహం తమ
శ్చాహం తన్మాత్రాణీంద్రియాణ్యహం।

తా॥ క్షరంబు సర్వభూతంబులు నేన మరియు శాంతియుక్షాంతియు సర్వవేదగుహ్యంబుఖగంబు అరణ్యంబజంబు బుష్కరంబు పవిత్రంబు మధ్య బహిరంతరంబులు నేన అవ్యయుండ జ్యోతిరూపుండతమోమయుండ నేన తన్మాత్రలు సకలేంద్రియంబులు నేనైయుందు.

శ్లో॥ బుద్ధిశ్చాహమహంకారో విషయాణ్యహమేవ
వా॥౨౨॥ బ్రహ్మావిష్ణుర్మహేశోహ ముమాస్కం
దోవినాయకః। ఇంద్రోగ్నిశ్చయమశ్చాహం ని
ఋతిర్వరుణోనిలః॥౨౩॥ కుబేరోహంతథేశానో
భూర్భువస్స్వర్మహర్జనః । తపస్సత్యంచపృథివీ
చాపస్తేజోనిలోప్యహం॥౨౪ ॥ ఆకాశోహంరవి
స్సోమో నక్షత్రాణిగ్రహోప్యహం।

తా॥ బుద్ధియు నహంకారంబు సర్వవిషయంబులు బ్రహ్మవిష్ణుమహేశులు పార్వతియు కుమారుండు ఇంద్రుండు అగ్నియుయముండు నిఋతియు వరుణుండనిలుండు కుబేరుండీశానుండు నేనైయుందు మరియు భూర్భువాదులు

తపస్సత్యంబులు పృథివ్యప్తేజోవాయ్వాకాశంబులు సూర్యచంద్రులును నక్షత్రంబులు నవగ్రహంబులు నేనైయుందు.

శ్లో। ప్రాణఃకాలస్తథామృత్యు రమృతం భూతమప్య
హం॥౨౫॥ భవ్యంభవిష్యత్కృత్స్నంచ విశ్వస్స
ర్వాత్మకోప్యహం। ఓమాదౌచతథామధ్యేభూ
ర్భువస్స్వస్తథైవచ। ౨౬ ॥ అంతేహంవిశ్వరూ
పోస్మి శిష్టంచజగతఃసదా । అశ్నితం పాయితం
చాహం కృతంవాకృతమప్యహం॥౨౭॥ పరంచై
వాపరంచాహ మహంచైవపరాయణః॥ అహం
జగదిదందివ్య మక్షరంసూక్ష్మమవ్యయం ॥ ౨౮॥
ప్రాజాపత్యంపవిత్రంచ సౌమ్యమగ్రాహ్యమగ్రి
యః । అహమేకోపిసంహర్తా మహాగ్రాసోజగ
న్నిధిః॥౨౯॥ హృదియోదేవతాత్వేన ప్రాణత్వే
నప్రతిష్ఠితః। శిరశ్చోత్తరతోయస్య పాదాదక్షి
ణతస్తథా॥౩౦॥ యశ్చసర్వోత్తరస్సాక్షాదోంకా
రోహంత్రిమాత్రకః। ఊర్ధ్వమున్నమయేయస్మా
ద్భక్తానైవనయామ్యధః। తస్మాదోంకారఏవా
హమేకోనిత్యస్సనాతనః॥ ౩౧॥

తా॥ మరియు ప్రాణంబు కాలంబు మృత్యువు అమృతంబు భూతభవ్యభవిష్యంబులెల్ల నేన నేసర్వాత్మకుండ ఆదిని ఓంకారరూపుండ మధ్యంబున భూర్భువాదిరూపుండ అంతంబున విశ్వరూపినైయుందు. శిష్టంబు అశ్నితంబు పాయితంబు కృతంబకృతంబు పరంబపరంబు పరాయణంబును నేన యీజగంబెల్ల నేనైయుందు మరియు సూక్ష్మంబు అవ్యయంబు ప్రాజాపత్యంబు పవిత్రంబు సౌమ్యంబు గ్రాహ్యంబగ్రియంబు నేన యీ లోకంబుల సంహరించువాడనేన మహాగ్రాసంబు జగన్నిధియు నేన నేనసకలదేవతలకును ప్రాణరూపుండనైయుందు నాశిరంబుత్తరంబున పాదంబులు దక్షిణంబున నుండు నేసర్వోత్తరుండనైయుందు మూడుమాత్రలుగల ఓంకారంబును భక్త

లకూర్ధ్వంబుగా నెఱింగింతుగాన నేనోంకారరూపుండ నిత్యుండ సనాతనుండనై యుండు.

శ్లో॥ ఋచోయజూంషిసామాని యోబ్రహ్మయజ్ఞక
ర్మణి। ప్రణామయేబ్రాహ్మణేభ్య స్తేనాహంప్ర
ణవోమతః॥ ౩౨॥ స్నేహయథామాంసపిండం।
వ్యాప్నోతివ్యాపయత్యపి। సర్వాన్ లోకానహం
తద్వత్సర్వవ్యాపీ తతోస్మ్యహం॥ ౩౩॥ బ్రహ్మా
హరిశ్చభగవా నాద్యంతంనోపలబ్ధవాన్। తతో
న్యేచసురాయస్మా దనంతోహ మతోస్మ్యహం॥
౩౪॥ గర్భజన్మజరామృత్యు సంసారభయసా
గరాత్ । తారయామితతోభక్తం తస్మాత్తారో
హమీరితః॥ ౩౫॥ చతుర్విధేషుదేహేషు జీవ
త్వేనవసామ్యహం । సూక్ష్మోభూత్వాచహృద్దే
శే। యత్తత్సూక్ష్మఃప్రకీర్తితః॥ ౩౬॥

తా॥ మఱియు యజుస్సామాదులునేన నేయజ్ఞాదికర్మంబులు బ్రహ్మనై బ్రాహ్మణులకు ప్రణవం బుపదేశింతుగాన ప్రణవరూపుండనైతి మాంసపిండంబురీతి నే సర్వలోకంబులనుందుగాన సర్వవ్యాపినైతి. బ్రహ్మవిష్ణ్వాదిదేవతలెల్ల నాయాద్యంతంబుల నెఱుంగరుగాన నేననంతుండనైతి భక్తులజన్మజరామృత్యు భయంబులుగల సంసారసాగరంబువలన తరింపంజేయుదు గాన తారుండనంబరగుదు చతుర్విధ జీవరాసుల సూక్ష్మంబుగా జీవరూపుండనై యుందుంగాన సూక్ష్ముండనైతి.

శ్లో॥ మహాతమసిమగ్నేభ్యోభక్తేభ్యోయత్ప్రకాశతే।
విద్యుద్వదతులంరూపం యస్మాద్వైద్యుతమస్మ్య
హం॥ ౩౭॥ ఏకఏవయతోలోకాన్ విసృజామి
సృజామ్యహం సర్వాన్ లోకాన్ యదీశోహమీ
శానీభిఃస్వశక్తిభిః॥ ౩౮॥ ఈశానమస్యజగత

స్స్వదృశంచక్షురీశ్వరం । ఈశానమింద్రాఃస్తస్థు
శ్చ సర్వేషామపిసర్వదా। ౩౯॥ ఈశానామృతత్వ
స్యేశానః యదన్నేనాతిరోహతి। ఈశానఃసర్వ
విద్యానాం యదీశానస్తదస్మ్యహం॥ ౪౦॥

తా॥ మహాతమంబున మగ్నులైనభక్తులకు విద్యుద్రూపంబున వెలుంగుదుంగాన వైద్యుతుండననంబరగుదు. ఏనొకండన సకలలోకంబుల సృజింపుచు సంహరింపుచు స్వశక్తులంగూడి జగంబులకు నేత్రప్రాయుండనై రక్షింపుచు సర్వంబునకధికారినై స్థాణురూపుండనై అమృతరూపియు నన్నప్రదాయియునై సర్వవిద్యల నిచ్చువాడనైయుందుగాన నే నీశానుండననంబరగుదు.

శ్లో॥ సర్వాన్భావాన్స్వదీక్షేహ మాత్మజ్ఞానం నిరీక్ష
యే। యోగంచగమయేయస్మా ద్భక్తంచోత్తమ
యోగతః॥ ౪౧॥ అజస్రంయశ్చగృహ్ణాతి విసృ
జామిసృజామిచ। సర్వాన్ లోకాన్ వాసయామి
తేనాహంవై మహేశ్వరః॥ ౪౨॥

తా॥ సకలభావంబుల నాత్మజ్ఞానంబుచే దెలిసికొని భక్తులకాత్మయోగప్రదాతనై సకలలోకనివాసినై సర్వంబునుగ్రహించుచు విసర్జించుచుందుగాన మహేశుండనైతి.

శ్లో॥ మహత్యాత్మజ్ఞానయోగై శ్వర్యేయస్తుమహీయ
తే। సర్వాన్భావాన్పరిత్యజ్య మహాదేవశ్చసోస్మ్య
హం॥ ౪౩॥ ఏషోస్మిదేవఃప్రదిశోనుసర్వాఃపూ
ర్వోహిజాతోస్మ్యహమేవగర్భే । అహంహిజా
తశ్చజనిష్యమాణః ప్రత్యఙ్ముఖస్తిష్ఠతిసర్వతోము
ఖః॥ ౪౪॥ విశ్వతశ్చక్షురుతవిశ్వతోముఖో విశ్వ
తోహస్తఉతవిశ్వతస్స్యాత్ ।సంబాహుభ్యాంన
మతిసంపతత్రైర్ద్యావాపృథివీజనయన్ దేవఏకః॥

తా॥ మహాజ్ఞానయోగైశ్వర్యంబందు సర్వంబునువిడిచి వెలుంగుచుండుగాన మహాదేవుండనైతి నేసకలదిక్కుల విదిక్కుల నెల్లరను నాదియందుజనించియు జనిష్యమాణుండనై సర్వతోముఖుండనై లోకంబులకెల్ల నేత్రప్రాయుండనై హస్తంబులరీతి ద్యావాపృథివుల సంచరింతు.

శ్లో॥ వాలాగ్రమాత్రంహృదయస్య మధ్యేవిశ్వేదేవం
జాతవేదసంవరేణ్యం। మామాత్మస్థంయేనుప
శ్యంతిధీరా స్తేషాంశాంతిశ్శాశ్వతీ నేతరేషాం॥
౪౬॥ అహంయోనిమధితిష్ఠ త్యేకోమయేదం
పూర్ణం పంచవిధంచసర్వం। మామీశానంపు
రుషందేవమీడ్యంవరేణ్యంనిచాయ్యేమాంశాం
తిమత్యంతమేతి॥౪౭॥ ప్రాణేష్వంతర్మనసోలింగ
మాహుర్యస్మిన్ క్రోధోయాచతృష్ణాక్షమాచ॥
తృష్ణాంఛిత్వాహేతుజాలస్యమూలం।బుద్ధ్యాసం
చిత్యస్థాపయిత్వామయిహా॥౪౮॥ ఏవంయే
మాంధ్యాయమానాభజంతే తేషాంశాంతిశ్శా
శ్వతీనేతరేషాం। యతోవాచోనివర్తంతేఅప్రా
ప్యమనసాసహా। ఆనందంబ్రహ్మమాంజ్ఞాత్వాన
భిభేతికుతశ్చన। ౪౯

తా॥ సకలమనంబుల వాలాగ్రమాత్రంబుగానుండి విశ్వదేవుండనై జాతవేదుండనైయున్న నన్నెరుంగువారలకు శాంతి శాశ్వతంబుగాగలుగు నితరులకుంగలుగదు. నేసకలంబునకుం గారణుండ పంచభూతాత్మికంబైన జగంబెల్ల నావలనంగల్గు నిట్టి నన్నెరుంగువారికి శాంతిగలుగు సకలహృదయంబుల లింగభూతుండనైయుందు. కామక్రోధలోభాదులవిడిచి బుద్ధి నాయందుంచి నన్నే ధ్యానించుచున్నవారలకే శాంతికలుగు. మనోవాక్కుల కలవిగాక బ్రహ్మానందమయుండనైయున్న నన్నెరుంగువారల కెచ్చటను భయంబులేదు.

శ్లో॥ శ్రుత్వేతిదేవామద్వాక్యం కైవల్యం జ్ఞానము
త్తమం। జపంతో మమనామాని మమధ్యాన
పరాయణాః॥ సర్వేతే స్వదేహాంతే మత్సా
యుజ్యం గతాస్సురాః। అతోయే పరిదృశ్యం
తే పదార్థా మద్విభూతయః॥ మయ్యేవసక
లంజాతం। మయిసర్వంప్రతిష్ఠితం। మయిసర్వం
లయంయాతి తద్బ్రహ్మాద్వయమస్మ్యహం॥అణో
రణీయానహమేవతద్వన్మహానహంవిశ్వమిదంవి
చిత్రం। పురాతనోహంపురుషోహమీశోహిర
ణ్మయోహంశివరూపమస్మి॥ అపాణిపాదోహ
మచింత్యశక్తిః పశ్యామ్యచక్షుస్సశృణోమ్యక
ర్ణః॥ అహంవిజానామివివిక్తరూపోనచాస్తివేత్తా
మమచిత్సదాహం॥వేదైరనేకైరహమేవవేద్యో
వేదాంతకృద్వేదవిదేవచాహం। నపుణ్యపాపే
మమనాస్తినాశోనజన్మదేహేంద్రియబుద్ధిరస్తి॥
నభూమిరాపోనచవహ్నిరస్తి నచానిలోమేస్తిన
చాంబరంచ। ఏవంవిదిత్వా పరమాత్మరూపం
గుహాశయం నిష్కళమద్వితీయం॥ సమస్తసా
క్షింసదసద్విభాగం ప్రయ[illegible]తిశుద్ధం పరమాత్మ
రూపం॥ ఏవంమాంతత్వతోవేత్తి యస్తురామ
మహీపతే। సఏవనాన్యోలోకేషు కైవల్యం
ఫలమశ్నుతే॥ ౫౦

తా॥ సకలదేవతలును మద్వాక్యంబులవిని మన్నామంబుల జపించుచు నాధ్యానంబుచేయుచు దేహాంతంబున మత్సాయుజ్యంబునొందుదురు. దృశ్యమానంబులగు పదార్థంబులెల్ల నావిభూతులైయుండు నాయందే సకలంబుజనించి సుప్రతిష్ఠితంబైయుండి లయంబునొందు నేనణువుకణువై మహత్తుల

[illegible] పురాణపురుషుండునై [illegible] యుండునట్టి [illegible] పాలిపోదింపులకి [illegible] సంహరించు చున్నాలు [illegible] విచిత్రత [illegible] నై [illegible] సకలంబెరుంగుచుండు [illegible] నేనే [illegible] బుమ నాము పుణ్యసాపంబులు [illegible] కాళింబులులేని నేనుపాకశయుండ [illegible] శుద్ధుడనై యుండు పరిశుద్ధుండనైన నా యాత్మస్వరూపం [illegible] ల్యంబునొందు యితరుల [illegible] మహాదేవుండు శ్రీరామచంద్రునకు జెప్పెను.

ఇతి శ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగ
శాస్త్రే—శివరాఘవసంవాదే విభూతి
యోగోనామ షష్ఠోధ్యాయః.

ఇది పద్మపురాణంబున శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు
పరబ్రహ్మవిద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున
శివరాఘవ సంవాదరూపంబైన విభూతియోగంబను
నారవ యధ్యాయము ముగిసెను.

—



[illegible]

[illegible]

—

[illegible]

శ్లో॥ [illegible]
[illegible]
[illegible] పరిచ్ఛిన్నపరిమాణేదేహే [illegible] ।
ఉత్పత్తిః పంచభూతానాం స్థితిర్విశ్వస్య వా కథం
[illegible] స్థావ్యధికారసంబంధానాం నానాస్థానస్థితాస్తు
[illegible] । తేషాం [illegible] కథం దేవభువనాని చతుర్దశ
[illegible] ౩. [illegible] సందేహో
మేమహానభూత్ । అపి త్వయోదితం సర్వం సంశ
యం ఛేత్తుమర్హసి॥ ౧॥

శ్రీరాముండు జెప్పుచున్నాడు.

తా॥ ఓదేవా నేనడిగినప్రశ్నంబున కుత్తరంబు మీరుజెప్పలేదు పరిచ్ఛి
న్నప్రమాణంబైన మీదేహంబున పంచభూతంబు లెట్లుగల్గు నెట్లుండు నెట్టు
నశించు వారివారి యధికారంబుల నానాస్థానంబులనుండు [illegible] చ
తుర్దశలోకంబులు నీవెట్లయితివి. ఓదేవదేవా నీవుజెప్పినట్లు వినియు నాకు
మిక్కిలి సందియంబుగలిగెడు అస్వస్థచిత్తుండనైన నాసంశయంబుపోగొట్టు
మని రాముండువేడిన,

శ్రీభగవానువాచ.

శ్లో॥ వటబీజేతిసూక్ష్మేపి మహాన్వటతరుర్యథా । సర్వ
దా స్తేన్యథావృక్షః కుతఆయాతితద్వద ॥ ౨ ॥
తద్వన్మమతనోరామభూతానామాగతిర్లయః।
మహాక్షాసైంధవపిండోపిజలేక్షిప్తోవిలీయతే । న
దృశ్యతేపునఃపాకాత్ తతఆయాతిపూర్వవత్

||౬|| ప్రాతఃప్రాతర్యథాలోకో జాయతేసూర్య
మండలాత్ । ఏవంమత్తోజగత్సర్వం జాయతే
స్మిన్విలీయతే ||౭|| మయ్యేవసకలంరామ తద్వ
జ్జానీహిసువ్రత|| ౮||

మహాదేవుం డిట్లనియె.

తా|| ఓరామచంద్రా అతిసూక్ష్మంబైన వటబీజంబున గొప్పవటవృక్షంబు గలిగినట్లు నాశరీరంబువలన సకలభూతంబులు జనించుననియు మహాలవణపిండంబు జలంబునంబడియణంగి పాకంబుచే రూపంబులేకనుండి మరల పూర్వంబువలెనగు సూర్యమండలంబుచే ప్రతిప్రాతఃకాలంబును గలుగుచుండునట్లు లోకంబులెల్ల నాయందుగలుగుననియు చుండునని యెఱుంగుమనిన,

శ్రీరామ ఉవాచ.

శ్లో|| కథితేపిమహాభాగ దిఙ్మోహస్యయథాదిశాం నివ
ర్తతేభ్రమోనైవ । తద్వన్మమకరోమికిం ||౯||

శ్రీరాముం డిట్లనియె.

తా|| ఓదేవదేవా మీరెన్నివిధంబులంజెప్పినను దిగ్భ్రాంతిగలవానికి భ్రమగలిగినట్లు నాకేదియు నెఱుగదయ్యె నేనేమిచేయుననిన.

శ్రీ భగవానువాచ.

శ్లో|| మయిసర్వంయథారామ జగదేతచ్చరాచరం ।
వర్తతేతద్దర్శయామినద్రష్టుంక్షమతేభవాన్
||౧౦|| దివ్యంచక్షుః ప్రదాస్యామితుభ్యందశర
థాత్మజ । తేనపశ్యభయంత్యక్త్వా మత్తేజోమం
డలంధ్రువం ||౧౧|| నచర్మచక్షుషాద్రష్టుంశక్య
తేమామకంమహః । నరేణవాసురేణాపితన్మ
మానుగ్రహంవినా ||౧౨|| ఇత్యుక్త్వాప్రదదా
తస్మై దివ్యంచక్షుర్మహేశ్వరః । అథాదర్శయ
దేతస్మై వక్త్రంపాతాళసన్నిభం ||౧౩|| విద్యు

త్కోటిప్రభందివ్య మతిభీమంభయావహం। త
ద్దృష్ట్వైవభయాద్రామోజానుభ్యామవనీంగ
తః ॥ ౧౪ ॥ ప్రణమ్యదండవద్భూమౌతుష్టావచ
పునఃపునః॥౧౫॥ అథోత్థాయమహావీరఃయావ
దేవప్రపశ్యతి । వక్త్రింపురభిదస్తత్ర హ్యంతబ్ర
హ్మాండకోటయః ॥ చటకాఇవలక్ష్యంతే జ్వాలా
జాలాసమాకులాః॥౧౬॥ మేరుమందరవింధ్యాది
గిరయస్సప్తసాగరాః ॥ దృశ్యంతేచంద్రసూర్యా
ద్యాఃపంచభూతానితేసురాః॥౧౭॥ అరణ్యానిమ
హానాగా భువనానిచతుర్దశ । ప్రతిబ్రహ్మాండమే
వంతు దృష్ట్వాదశరథాత్మజః ॥౧౮ ॥ సురాసు
రాణాంసంగ్రామాం స్తత్రపూర్వాపరానపి । వి
ష్ణోర్దశావతారాంశ్చ తత్కర్తవ్యానిచద్విజాః॥
౧౯ ॥ పరాభవాంశ్చదేవానాం పురదాహంమ
హేశితుః। ఉత్పద్యమానానుత్పన్నాం త్సర్వాన
పివినశ్యతః॥౨౦॥ దృష్ట్వారామోభయావిష్టః ప్ర
ణనామముహుర్ముహుః । ఉత్పన్నతత్వవిజ్ఞానో
బభూవనృపనందనః ॥ అథోపనిషదాంసారై ర
ర్థైస్తుష్టావశంకరం॥ ౨౧॥

శంభుండు చెప్పుచున్నాడు.

తా|| ఓరామచంద్రా చరాచరాత్మకంబులైన జగంబులెల్ల నాయందుండు దాని నీకుంజూపెద యీచర్మచక్షువులచే నీవు జూడంజాలవు నీకే దివ్యదృష్టినిచ్చెద దానిచే భయంబువిడిచి నాతేజోమండలంబుంజూడుము. నరులైన దేవాసురులైన నాయనుగ్రహంబులేక నన్నుంగాంచనేరరని మహేశుండు రామునకు దివ్యదృష్టినిచ్చి పాతాళసదృశంబును విద్యుత్కోటికాంతిగలదియు అతిభయంకరంబైన తనముఖంబుంజూపిన రాముండతిభయంబున

మోకాళ్లనూదుకొనుచు నేలంబడి మరలలేచి దండప్రణామంబులు గావించి యనేకవిధంబులంబొగడుచు నాదేవదేవుని ముఖంబుగాంచి యందు అనేక బ్రహ్మాండకోటులు ధగద్ధగాయమానంబులై అణుమాత్రంబులుగా నుండంజూచి వానియందు మేరుమందరవింధ్యాది పర్వతంబులను సప్తసముద్రంబుల చంద్రసూర్యుల పంచభూతంబుల అరణ్యంబుల నాగంబుల పదునాలుగులోకంబుల ననేకబ్రహ్మాండంబుల మరియు సురాసురసంగరంబుల విష్ణుదేవుని దశావతారంబుల తత్కార్యంబుల త్రిపురాసుర యుద్ధంబులపుట్టినవారి పుట్టబోవువారిని నివి యెల్లంగాంచి శ్రీరాముండు భయంబంది యాదేవదేవునకు మరలమరల నమస్కరించుచు తత్వజ్ఞానంబునొంది వేదసారంబులైన స్తుతుల నిట్లనిపొగడే.

శ్రీరామ ఉవాచ.

శ్లో॥ దేవప్రపన్నార్తి హారప్రసీద విశ్వేశ విశ్వేశ్వర
విశ్వవంద్య ప్రసీదగంగాధర చంద్రమౌళేమాం
త్రాహిసంసారభయాదనాథం ॥౨౨॥ త్వత్తో
హిజాతంజగదేతదీశ త్వయ్యేవభూతానివసంతి
నిత్యం। త్వయ్యేవశంభోవిలయంప్రయాంతి భూ
మౌయథావృక్షలతాదయోపి॥౨౩॥ మహేం
ద్రరుద్రాగ్నిమరు ద్గణాశ్చగంధర్వయక్షా స్సు
రసిద్ధసంఘాః। గంగాదినద్యోవరుణాల యాశ్చ
వసంతిశూలిన్ తవవక్త్రయంత్రే॥౨౪॥త్వన్మాయ
యాకల్పితమిందు మౌళేత్వయ్యేవదృశ్యత్వ ము
పైతివిశ్వం॥ భ్రాంత్యాజనఃపశ్యతి విశ్వమేతచ్ఛు
క్త్యాయథారౌప్యమహించరజ్జౌ॥౨౫॥ తేజోభిరా
పూర్యజగత్స మగ్రంప్రకాశయత్యగ్ని శశాంక
భానూన్॥ వినాప్రకాశంతవదేవదేవ నదృశ్యతే
విశ్వమిదంక్షణేన॥౨౬॥ అల్పాశ్రయోనైవబృ
హంతమర్థం ధత్తేణురేకోనహివింధ్యశైలం।త్వ

ద్వక్త్రయంత్రేజగదేతదస్తి త్వన్మాయయైవేతి వి
నిశ్చినోమి॥౨౭॥ రజ్జౌభుజంగోభయదోయథైవ
వనజాయతేనాస్తినచైవనాశః। త్వన్మాయయాకే
వలమాత్మ రూపంతథైవ విశ్వంతవ నీలకంఠ ॥
౨౮॥ విచార్యమాణేతవయచ్ఛరీర మాధారభా
వంజగతాముపైతితదప్యవశ్యంయదవిద్యయైవ॥౨౯॥

తా॥ ఓదేవదేవా విశ్వనాథా విశ్వరూపా ప్రపన్నార్తినివారణా ఓగంగాధరా నన్నుంగావుము సకలభూతంబులెల్ల భూమిని వృక్షలతాదులంబోలె నీయందుబుట్టు వృద్ధినొందులయంబునుం బొందు ఓదేవా నీముఖంబున ఇంద్రాద్యమరబృందంబులు గంగాదినదులు సప్తసాగరంబులు గానంబడుచున్నవి యీవిశ్వంబెల్ల నీమాయచేగల్గి నీయందగానంబడు యెట్టివారయిన శుక్తియందు రజతభ్రాంతియు రజ్జువందు సర్పభ్రాంతియుంబోలె జగంబు వేరనిభ్రాంతి నొందుదురు,నీస్వతేజంబున సూర్యచంద్రాగ్నులంబోలె జగంబుల వెలుంగంజేయుదువు. అణువువింధ్యంబుతో సరిగానియట్లు యితరుండు నీకుసదృశుండుగాడు నీమొగంబున జగంబులెల్ల మాయచేనణంగియుండు నీకు జననమరణంబులులేవు విచారింపనీశరీరంబే సకలజగంబుల కాధారంబుగానున్నది.

శ్లో॥ పూర్ణశ్చిదానందమయో యతస్త్వం ॥ ౨౯॥
పూజ్యేష్టపూర్తాదివరక్రియాణాంభోక్తాఫలంయ
చ్ఛసియత్త్వమేవ। మృషైతదేవం వచనంపురా
రేత్వత్తోస్తిభిన్నంనహికించిదేవ ॥౩౦॥ అజ్ఞాన
మూఢామునయో వదంతిపూజోపహారాదిపర
క్రియాభిః। తోషంగిరీశోభజతీతిమిథ్యా కుతస్త్వ
మూర్తస్య తుభోగలిప్సా॥౩౧॥ కించిద్దళంవా
చుళుకోదకంవాయస్త్వంమహేశప్రతిగృహ్య ధ
త్సే। త్రైలోక్యలక్ష్మీమపియజ్జనేభ్య స్సర్వంత్వవి
ద్యాకృతమేవమన్యే ॥౩౨॥ ప్రాప్నోషిసర్వాపి

దిశో దిశశ్చ త్వం విశ్వమేకః పురుషః పురాణః। న
ష్టేఽపి తస్మిం స్తవ నాస్తి హానిః। ఘటే వినష్టే నభ
సో యథైవ ॥౩౩॥ యథైవ మాకాశగమర్క
బింబం క్షుద్రేషు పాత్రేషు జలాన్వితేషు। భజ
త్యనేకప్రతిబింబభావం। తథా త్వమంతః కరణే
షు దేవ॥ ౩౪॥

తాత్పర్యము. [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

శ్లో॥ సంవర్తనే వా హ్యవనే వినాశే విశ్వస్య కించి త్తవ నా
స్తి కార్యం॥ అనాదిభిర్దేహభృతా మదృష్టై స్తథా
పి త త్స్వప్న వదాతనోషి॥౩౫॥ స్థూలస్య సూక్ష్మ
స్య జడస్య భోగో దేహస్య శంభో నచిదంశకస్య॥
అత స్త్వదారోపణతః శ్రుతిః పురాణేషు
భుముఖమాస్తు॥ ౩౬॥

తా॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]

శ్లో॥ నమస్సచ్చిదంభోధిహంసాయ తుభ్యం నమః కా
లకాలాయ కాలాంతకాయ। నమస్తే సమస్తాయ



సంహారకర్త్రే నమస్తే వృషాచిత్త నృత్త్యైకభో
క్త్రే॥౩౭॥ ఏవంప్రణమ్య విశ్వేశం పురతః ప్రాం
జలిః స్థితః। విస్మితః పరమేశానం జగాద రఘునం
దనః॥౩౮॥ ఉపసంహార సర్వాత్మన్ విశ్వరూప
మిదంతవ । ప్రతీతంజగదైకాత్మ్యం శంభో భవ
దనుగ్రహాత్ ॥ ౩౯॥

తా॥ ఓ దేవదేవా సచ్చిదానంద సముద్రంబున హంసరూపివై కాలకం ఠుండవై కాలాంతకుండవై సమస్తపాపసంహర్తవై వెలుంగు నీకే నమస్కరించెదనని యనేకవిధంబుల శ్రీరాముండు నమస్కరింపుచు ప్రాంజలియై ఓ మహాత్మా నీవిశ్వరూపంబుపసంహరింపుము నీవు జగదాత్మస్వరూపుండవని నీయనుగ్రహంబుచే నెఱింగితినని శ్రీరాముఁడు పలుకుచుండ నీశుండు,

శ్రీ భగవానువాచ.

శ్లో॥ పశ్య రామ మహాబాహో మత్తో నాన్యోస్తిక
శ్చన। ఇత్యుక్త్వోపసంజహ్రే స్వదేహే దేవ
తాదికాన్॥౪౦॥ మీలితాక్షః పునర్ద్రష్టా ద్రా
వద్రామః ప్రపశ్యతి॥ తావదేవగిరేశ్శృంగే వ్యా
ఘ్రచర్మోపరిస్థితః॥౪౧॥ దదర్శ పంచవదనం నీల
కంఠంత్రిలోచనం। వ్యాఘ్రచర్మాంబరధరం భూతి
భూషితవిగ్రహం॥౪౨॥ ఫణికంకణభూషాఢ్యం
నాగయజ్ఞోపవీతినం। వ్యాఘ్రచర్మోత్తరీయంచ వి
ద్యుత్పింగజటాధరం॥ ౪౩॥ ఏకాకినంచంద్రమౌ
ళిం। వరేణ్యమభయప్రదం । చతుర్భుజంఖండప
రశుం మృగహస్తంజగత్పతిం॥౪౪॥ తదాజ్ఞయా
పురస్తస్య ప్రణమ్యోపవివేశ సః॥౪౫ ॥ అథాహ
రామం దేవేశో యద్యత్ప్రష్టుమభీప్ససి । తత్స
ర్వం పృచ్ఛ రామ త్వం మత్తో నాన్యోస్తి తే గురుః ॥౪౬॥

తా॥ ఓరామచంద్రా నాకన్న వేఱొద్దియునులేదు చూడుమని వచించి యాదేవతాది రూపంబులనణంచి రాముని కనులముందఱ పర్వతాగ్రంబున వ్యాఘ్రచర్మంబుమీదం గూర్చుండెనంత శ్రీరాముండు దేవదేవుండును పంచముఖుండును వ్యాఘ్రచర్మాంబరధారియు భూతి భూషితుండును ఫణికంకణధారియు మెఱుంగులంబోలుజడలధరించి యేకాకియై చంద్రమౌళియైయభయప్రదాతయై నాలుగు భుజంబులందాల్చి మృగహస్తుండై జగన్నాయకుండైన మహేశుంగాంచి ప్రణమిల్లి యాదేవునాజ్ఞచే గూర్చుండెనంత సదాశివుండా రాముంగాంచి ఓరాఘవా నీవేది యడుగంగోరెదవో దానినెల్ల నడుగుమని వచించెను.

ఇతి శ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శివరాఘవసంవాదే—విశ్వరూపసందర్శనయోగోనామ సప్తమోధ్యాయః.

ఇది పద్మపురాణంబున శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు పరబ్రహ్మవిద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున శివరాఘవ సంవాదరూపంబైన విశ్వరూపసందర్శన యోగంబను ఏడవ యధ్యాయము ముగిసెను.





అష్టమోధ్యాయః.

శ్రీరామ ఉవాచ

శ్లో ౧ పాంచభౌతికదేహస్య చోత్పత్తిర్విలయఃస్థితిః॥
స్వరూపంచకథందేవ భగవన్వక్తుమర్హసి। ౧॥

తా॥ శ్రీరాముండు చెప్పుచున్నాడు ఓదేవదేవా పంచభూతాత్మకంబైన దేహంబెట్లుగు నెట్లువృద్ధినొందు నెట్లునశించు దీని తెఱంగెఱింగింపుమని వేడిన.

శ్రీభగవానువాచ.

శ్లో ౹ పంచభూతైస్సమారబ్ధో దేహోయం పాంచ
భౌతికః ౹ తత్రప్రధానంపృథివీ శేషాణాం సహ
కారితా ॥౨॥ జరాయుజాండజాశ్చైవ స్వేద
జాశ్చోద్భిదస్తథా ౹ ఏవంచతుర్విధఃప్రోక్తో దే
హోయంపాంచభౌతికః॥౩॥ మానసోపిపరఃప్రో
క్తో దేవానామితితత్స్మృతః౹ తత్రవక్ష్యేప్రథ
మతః ప్రధానత్వాజ్జరాయుజం॥౪॥ శుక్లశోణిత
సంభూతః౹ పిత్రోరేవజరాయుజః ౹ స్త్రీణాంగ
ర్భాశయేశుక్ల మృతుకాలేవిశేద్యదా॥౫॥రజసా
యోషితోయుక్తం తదేవస్యాజ్జరాయుజం౹ బా
హుళ్యాద్రజసఃస్త్రీస్యా చ్ఛుక్లాధిక్యేపుమాన్భ
వేత్॥౬॥ శుక్లశోణితయోస్సామ్యే జాయతేచ
నపుంసకః౹ఋతుస్నాతాభవేన్నారీచతుర్థదివసే
తతః౹ఋతుకాలస్సనిర్దిష్టః ఆషోడశదినావధి॥౭॥

మహేశుండు చెప్పుచున్నాడు.

తా॥ఓరామాపంచభూతంబుల శరీరంబుగలుగు దానికిప్రధానంబు భూమియైయుండు నితర భూతంబులు సహకారంబులగు యీదేహంబులు జరా

యుజంబులు అండజంబులు స్వేదజంబులు ఉద్భిజంబులని నాలుగు విధంబులుగానుండు మరియు దేవాదులకు మానసంబని యొకటికలదు. అందు మొదటిదియగు జరాయుజంబు నెరుంగించెద తల్లిదండ్రుల శుక్లశోణితంబులజరాయుజంబుగల్గు స్త్రీగర్భంబున ఋతుకాలంబున శుక్లంబు ప్రవేశించి స్త్రీరజంబునంగూడి జరాయుజంబగు రజంబధికంబైన స్త్రీయగు శుక్లం బధికంబైన పురుషుండు ఆరెండును సమంబైన నపుంసకుండగు స్త్రీలు నాలవ దినంబు ఋతుస్నానంబుజేయు నాకాలంబు పదియారుదినంబులవరకు ఋతుకాలంబనంబరగు.

శ్లో॥ తత్రాయుగ్మదినే స్త్రీస్యా త్పుమాన్యుగ్మదినేభ
వేత్ ॥౮॥ షోడశేదివసేగర్భో జాయతేయదిను
భ్రువః । చక్రవర్తిమహారాజో జాయతేసననం
శయః॥౯॥ ఋతుస్నాతాయస్యపుంస స్సాకా
క్షంముఖమీక్షతే । తదాకృతిర్భవేద్గర్భ స్తత్ప
శ్యేత్స్వామినోముఖం॥ ౧౦॥

తా॥ ఆ కాలంబున గర్భంబు గలిగిన సరిదినంబుల పురుషుండును బేసి దినంబుల స్త్రీయుం గలుగుదురు పదియారవ దినంబున గర్భంబుగలిగెనేని చక్రవర్తియగు పురుషుండుపుట్టునిది నిశ్చయంబు ఋతుస్నాతయైనవనిత తన మగని మొగంబును సానురాగయై వీక్షించెనేని తదాకృతిగల బాలుండుపుట్టు.

శ్లో॥ యాస్తిచర్మావృతిస్సాస్త్రా జరాయుస్సేతి గద్య
తే । శుక్లశోణితయోర్యోగ స్తస్మిన్నేవ భవే
ద్యతః ॥౧౧॥ తత్రగర్భోభవేద్యస్మా ద్యేనప్రో
క్తాజరాయుజః । అండజాఃపక్షిసర్పాద్యాస్స్వే
దజామశకాదయః ॥౧౨॥ ఉద్భిజా వృక్షగుల్మా
ద్యా మానసాశ్చసురర్షయః ॥ జన్మకర్మ వశా
దేవ నిమిత్తంన్మరమందిరే॥ ౧౩॥

తా॥ అస్థిచర్మరూపంబైన గర్భంబు జరాయుజంబు పక్షిసర్పాదు లండజంబులుమశకాదులు స్వేదజంబులు వృక్షగుల్మలతాదులు ఉద్భిజంబులు సురమునులు మానసంబులు అనంబరగు వారివారి కర్మాధీనులై సకల యోనులంబుట్టుదురు.

శ్లో॥ శుక్లంరజస్సమాయుక్తం ప్రథమేమాసితద్ద్రవం॥
బుద్బుదంకలలంతస్మా త్తత్తుపేశీభవేదిదం॥ ౧౪॥
పేశీఘనంద్వితీయేతు మాసేపిండఃప్రజాయతే ।
కరాంఘ్రిశీర్షాద్యంగానితృతీయేసంభవంతిహి॥
౧౫॥అభివ్యక్తిశ్చజీవశ్చ చతుర్థేమాసిజాయతే
తతశ్చలతిగర్భోపిజనన్యాజఠరేస్వతః ॥౧౬॥ పు
త్రశ్చేద్దక్షిణేపార్శ్వేకన్యావామేచతిష్ఠతి॥౧౭॥

తా॥ ఆశుక్లంబు ప్రథమమాసంబున బుద్బుదంబు కలలంబై పేశీరూపంబగు రెండవమాసంబుననాపేశి ఘనంబై పిండంబుగానగు మూడవమాసంబున చేతులు కాళ్లు శిరంబు మొదలగు నంగంబులేర్పడు నాలవమాసంబున వ్యక్తిగల జీవుండై గర్భంబున గదలుచుండు పురుషుండు దక్షిణ భాగంబునందును స్త్రీవామ భాగంబందును గదలుచుండు.

శ్లో॥ నపుంసకస్తూదరస్య భాగేతిష్ఠతిమధ్యమే ॥౧౮॥
అతోదక్షిణపార్శ్వేతు మాతుశ్శేతేపుమానపి
అంగప్రత్యంగభాగాశ్చ సూక్ష్మాస్స్యుర్యుగపత్త
దా ॥౧౯॥ విహాయశ్మశ్రుదంతాదీన్ జన్మానంత
రసంభవాన్। ఏషాప్రకృతిరస్యాతు వికృతిస్సమ్మ
తామతా ॥౨౦॥ చతుర్థేవ్యక్తతాతేషాంభావా
నామపిజాయతే॥

తా॥ నపుంసకుడు వుదరమధ్య భాగంబున చరించు కావున తల్లి గర్భంబున దక్షిణభాగంబున పురుషుండుండు అంగ ప్రత్యంగంబులు సూక్ష్మంబులుగానగు మీసంబులు దంతాదులు ప్రకృతి వికృతులు గలుగు నాలవమాసంబున వ్యక్తంబులుగానగు.

శ్లో॥ పుంసాంకార్యాదయో భావా భీరుత్వాద్యాస్తు యోషితాం ॥౨౦॥ నపుంసకేతు తేమిశ్రాభవంతి రఘునందన ॥౨౦౹॥ మాతృజంవాస్యహృదయం విషయానభికాంక్షతే। అతోమాతుర్మనోభీష్టం కుర్యాద్గర్భవివృద్ధయే ॥౨౧౹॥ తాం చద్విహృదయాంనారీ మాహుర్దౌహృదినీంతతః ॥౨౨॥ అదానాద్దోషదాశ్చస్యుర్గర్భస్యవ్యంగతాదయః ॥౨౩॥ మాతుర్యద్విషయాలాభస్తదార్తోజాయతేసుతః॥ ౨౩॥

తా॥ పురుషులకు శౌర్యాదులు స్త్రీలకు భీరుత్వంబులు నపుంసకులకు మిశ్రంబులు గలుగు గర్భస్థునకు తల్లి హృదయంబు గలుగుగాన గర్భవృద్ధికై తల్లి కోరినవాని నివ్వవలయుదానిచే గర్భిణిద్విహృదయనంబరగు గర్భిణి గోరినవాని నివ్వకున్న గర్భంబునకు అంగవైకల్యాది దోషంబులగు మరియును గర్భస్థుండార్తినొందు.

శ్లో॥ ప్రబుద్ధంపంచమేచిత్తం మాంసశోణితపుష్టతా। షష్ఠేస్తిస్నాయునఖరకేశలోమవివిక్తతా॥౨౪॥ బలవర్ణాచోపచితౌ సప్తమేత్వంచిపూర్ణతా। పాదాంతరితహస్తాభ్యాం శ్రోత్రరంధ్రేపిధాయసః॥ ౨౫॥ ఉద్విగ్నోగర్భసంవాసాదాస్తే గర్భభయాన్వితః। ఆవిర్భూతప్రబోధోసౌ గర్భదుఃఖాదిసంయుతః ॥౨౬॥ హాకష్టమితినిర్విణ్ణః స్వాత్మానంశోచతీత్యథః। అనుభూతామయాసహ్యాపూర్వమర్మభిదానకృత్ ॥౨౭॥ కరంభవాలుకాస్తప్తా యాదహ్యాంత్యసుఖాదయః। జఠరానలసంతప్త పిత్తాఖ్యరసవిప్రుషః ॥౨౮॥ గర్భాశయేనిమగ్నంతు దహంత్యతిభృశంతుమాం।

ఔదర్య క్రిమివక్త్రాణి కూటశాల్మలికంటకైః ॥౨౯॥ తుల్యానిచతుదంత్యార్తంపార్శ్వాస్థిక్రకచార్దితం॥౨౯౹॥ గర్భేదుర్గంధభూయిష్ఠేజఠరాగ్నిప్రదీపితే। దుఃఖంమయాప్తంయత్తస్మాత్కనీయంకుంభపాకజం॥౩౦॥ పూయాసృక్ శ్లేష్మపాయిత్వం వాతాశిత్వంచయద్భవేత్। అశుచౌక్రిమిభావశ్చతత్ప్రాప్తంగర్భశాయినాం ॥౩౦౹॥ గర్భశయ్యాంసమారుహ్య దుఃఖంయాదృఙ్మయాపితత్। నాతిశేషేమహద్దుఃఖం నిశ్శేషంనరకేషుయత్॥ ౩౧౹॥

తా॥ అయిదవనెల శరీరంబున మాంసశోణితంబులు గల్గు నారవమాసంబందు రోమములు, గోళ్లు, వెంట్రుకలు గలుగు బలవర్ణంబులుం గలుగు ఏడవమాసంబున సకలాంగంబుల వృద్ధినొందు గర్భస్థుండు తెలివిగల్గి గర్భవాస భయాతురుండై దుఃఖంబంది నిర్విణ్ణుండై అయ్యయో నాకిట్టి కష్టంబబ్బెనే పూర్వకర్మంబుల ననేకనరకదుఃఖంబులం బొందితి నిప్పుడు జఠరాగ్ని నన్నుం గాల్చుచున్నది వాతపిత్తాదులు బాధించెడు క్రిమికీటాదులు కూటశాల్మలికంటకాదులుంబోలె నన్నుం బాధించుచున్నది పార్శ్వంబులనస్థులు కత్తులుం బోలెనున్నవి యీగర్భంబు దుర్గంధంబైయున్నది జఠరాగ్ని కుంభీపాకంబుంబోలె దహించుచున్నది పూ...బును వాయువును పానంబుజేయవలసె యీగర్భవాసంబు అశుచికరంబయె ...యీదుఃఖంబులెల్ల నరకబాధలకన్న నధికంబుగానున్నది నేనేమిసేతు.

శ్లో॥ ఏవంస్మరన్ పురాప్రాప్తానానాజాతీశ్చయాతనాః। మోక్షోపాయమభిధ్యాయన్ వర్తతేభ్యాసతత్పరః ॥ ౩౩౹ ॥ అష్టమేత్వక్ శ్రుతీస్యాతామోజస్తేజశ్చహృద్భవం ॥౩౪॥ శుద్ధమాపీతరక్తంచ నిమిత్తంజీవితేమతం। మాతురంతః పునర్గర్భేచంచలంతత్ప్రధావతి ॥౩౫॥ అతోజంతోష్ట

మేమాసినజీవత్యోజసోఖితః । కంజత్కాల
మవస్థానం। సంస్కారాత్ఖండితాంగవత్ ॥౩౬॥

తా॥ అని యనేకవిధంబుల తాబడిన యమబాధలం దలంచుచు మోక్షో
పాయంబెట్లు గల్గునని యెంచుచుండు ఎనిమిదవమాసంబున చర్మంబువో
ముదాహంబు ఓజంబును తేజంబునుంగలుగు పరిశుద్ధంబు పీతంబు రక్తంబునై
జీవితంబుండు అప్పుడు తల్లిగర్భంబందుండి తేజోహీనంబై బయలు వెడలె
నేని నాశిశువు కొంత కాలంబుండక ఖండితాంగంబైనశించు.

శ్లో॥ సమయఃప్రసవస్యాస్యాన్మాసేషునవమాదిషు ।
మాతురస్రవహాంనాడీ మాశ్రిత్యా నవతారి
తాః ॥౩౭॥ నాభిస్థనాడీగర్భస్య మాత్రాహార
రసావహా । తేనజీవతిగర్భోపి మాత్రాహారేణ
పోషితః॥ ౩౮॥

తా॥ ప్రసవంబునకు తొమ్మిదవ మాసంబు మొదలు కాలంబు తల్లి యస్రవ
వహంబై నాడింబొంది గర్భస్థనాడి మాత్రాహారంబున వృద్ధినొందుచుండు
దానిచే గర్భంబు తల్లి యాహారంబున పోషితంబగు.

శ్లో॥ అస్థియంత్రాద్వినిస్సృష్టః పతితఃకుక్షివర్త్మనా।
మేదోసృగ్దిగ్ధసర్వాంగో జరాయుపుటసంవృతః॥
౩౯॥ నిష్క్రామన్ భృశదుఃఖార్తో రుదన్నుచ్చై
రధోముఖః । యంత్రాదివవినిర్ముక్తః పతత్యు
త్తానశాయ్యధః ॥౪౦॥ అకించిత్తదాబాలో
మాంసపేశీతథాస్థితః । శ్వమార్జాలాదిదం
ష్ట్రిభ్యో రక్ష్యతేదండపాణిభిః॥ ౪౧॥

తా॥ పిమ్మట నాగర్భంబు అస్థియంత్రంబువలనం జారికుక్షి మార్గంబున
పతితంబై మెదడు నెత్తురు శరీరంబెల్ల నావరింప జరాయు పుటంబుతో
గూడి బయలువెడలి దుఃఖంబున నధోముఖంబై విలపించుచు యంత్రంబువల
నంబోలె నిర్ముక్తంబై యుత్తానశాయియై నేలంబడు అప్పుడాశిశువు మాంస

పేశియై కుక్కలు పిల్లులు మొదలైనవానివలన భయంబులొందకుండ దండధా
రులచే రక్షింపంబడు.

శ్లో॥ పితృవద్రాక్షసంవేత్తి మాతృవద్డాకినీమపి। పూ
యంపయోవదజ్ఞానః దీర్ఘకష్టంతుశైశవం॥౪౨॥
శ్లేష్మణాపిహితానాడీ సుషుమ్నాయావదేవతు ।
వ్యక్తవర్ణంచ వచనంతావద్వక్తుంనశక్యతే॥౪౩॥
అతఏవచగర్భేపిరోదితుంనైవశక్యతే॥ ౪౩½॥

తా॥ ఆశిశువు రాక్షసుని తండ్రివలెను ఢాకినీభూతంబును తల్లివలెను
పూయంబును పాలుంబోలెను దలంచుంగాన శైశవంబతికష్టంబు సుషుమ్న
నాడి శ్లేష్మంబుతో గూడియుండువరకు శిశువు వ్యక్తంబుగా పలుకంజాలడు
కాన గర్భంబుననుండువరకు శిశువు రోదనంబుఁ జేయంజాలడు.

శ్లో॥ దృప్తోథయౌవనంప్రాప్య మన్మథజ్వరవిహ్వలః ।
గాయత్యకస్మాదుచ్చైస్తు తథాకస్మాచ్చవల్గతి ॥
౪౪½॥ ఆరోహతితరూన్వేగా చ్ఛాంతానుద్వేజ
యత్యపి॥ కామక్రోధమదాంధస్స న్నకించిదపివీ
క్షతే ॥౪౫½॥ అస్థిమాంసనికాయాయారామా
యామన్మథాలయే । ఉత్తానపూతిమండూకపా
టితోదరసన్నిభే॥ ౪౬½ ॥ ఆసక్తస్స్మరబాణా
ర్త ఆత్మనాదహ్యతేభృశం । అస్థిమాంససిరా
సృగ్భ్యః కిమన్యద్వర్తతేవపుః॥ ౪౭½॥ రామమ
న్మాయయామూఢో నకించిద్వీక్షతేజగత్ । నిర్గ
తేప్రాణపవనే దేహీహంతమృగీదృశః॥ ౪౮½॥
యథాహిజ్ఞాయతేనైవ వీక్ష్యతేపాంచభౌతికః॥ ౪౯॥

తా॥ పిమ్మట నాబాలుండు యౌవ్వనంబుననుండి మన్మథజ్వరపీడితుండై
మదించి అకస్మాత్తుగా గానంబుచేయు అట్లువల్గనంబునుం జేయు మరియు వృ
క్షంబుల నతివేగంబున నెక్కు శాంతులం దిరస్కరించు కామక్రోధమదాం

ఘుండై యేదియునెఱుంగనేరక అస్థిమాంసనిలయంబైన స్త్రీల మన్మథాలయం బుపై నాశక్తినొంది మన్మథబాణార్దితుండై దహింపంబడు నీశరీరంబెల్ల మాంసనిరాసృక్సహితంబు మూఢుండు నామాయచే మోహితుండై యేది యునెఱుంగండు ప్రాణంబులు పోయినవెనక మోహంబుగలస్త్రీలఁ జూడ నేరండు యీదేహంబు పాంచభౌతికంబు.

శ్లో॥ మహాపరిభవస్థానం జరాంప్రాప్యాతిదుఃఖితః ।
శ్లేష్మణాపిహితోరస్కో జగ్ధమన్నంనజీర్యతే॥ ౧౦॥
సన్నకంఠోమంద దృష్టిః కటుతిక్తకషాయభుక్
వాతభుగ్నకటిగ్రీవ కరోరూచరణోబలః॥ ౧౧॥
గదాయుతసమావిష్టః పరిభూతస్స్వబంధుభిః ।
నిశ్శౌచోమలదిగ్ధాంగ ఆలింగితపరోక్షితః॥ ౧౨॥
ధ్యాయన్నసులభాన్ భక్ష్యాన్ కేవలంవర్తతే
చలః । సర్వేంద్రియక్రియాలోపా ద్ధస్యతేబాల
కైరపి॥ ౧౩॥ తతోపిజరదుఃఖస్యదృష్టాంతోనో
పలభ్యతే యస్మాద్విభ్యతిభూతాని ప్రాప్తాన్యపిప
రాంరుజం॥ ౧౪॥

తా॥ పిమ్మట నరుండు పరిభవాస్పదంబైన జరంబొంది దుఃఖితుండై శ్లేష్మనాడి యుదరంబావరింప అన్నంబు జీర్ణంబుగాక సన్నకంఠుండు మంద దృష్టియునై కటుకషాయాదుల భుజించుచు శరీరంబెల్ల వాతంబావరింప బ లంబులేక ననేకరోగంబులంగూడి బంధువులు తిరస్కరింప అశుచియు మలి నుండై భూమింబవళించుచు మృదుభక్ష్యంబులంగోరుచు అచలుండై సర్వేం ద్రియకార్యంబుల మాని బాలులచేతనుం పీడింపంబడుచుండుగాన ముసలిత నంబుకన్న దుఃఖంబులేదు. భూతంబులెల్లను జరంగాంచి భయంబందు.

శ్లో॥ నీయతేమృత్యునాజంతుఃపరిష్వక్తోపిబంధుభిః ।
సాగరాంతర్జలగతో గరుడేనేవపన్నగః॥ ౧౫॥
హాకాంతేహాధనంపుత్రాః క్రందమానస్సుదా
రుణం । మండూకఇవసర్పేణ మృత్యునానీయతే

నరః॥ ౧౬॥ మర్మసూత్కృష్యమాణేషు ముచ్య
మానేషుబంధుషు । యద్దుఃఖంమ్రియమాణస్య
స్మర్యతాంతస్ముముక్షుభిః॥ ౧౭॥ దృష్ట్వావాక్షిప్య
మాణస్య సంజ్ఞయాహ్రీయమాణయా । మృత్యు
పాశేనబద్ధస్య పుత్రానైవోపలభ్యతే॥ ౧౮॥

తా॥ నరుండు కాలంబువచ్చిన బంధుపరివృతుండైయున్నను సాగంజ లంబులనణంగియున్న పామును గరుడుండునుంబోలె మృత్యుగృహీతుండగు అప్పుడాతండు ఓకాంతా ఓధనంబా ఓసుతులారా యని యనేకవిధంబుల దుఃఖించుచు సర్పంబుచే గ్రహింపంబడిన కప్పయుంబోలె మృత్యుగ్రస్తుండై యమపాశంబులు మర్మంబులు ఛేదింప బంధువులు దన్ను విడువ యెట్టికష్టం బనుభవించునో అట్టిదాని ముముక్షువులుస్మరింపందగు మృత్యుపాశబద్ధుండై సాజ్ఞలేకనుండువాని పుత్రాదులు రక్షింపంజాలరు.

శ్లో॥ సంరుధ్యమానస్తమసామహాశ్వభ్రమివావిశత్ ।
ఉరోఘ్నతస్తదాజ్ఞాతీ నీక్షతేదీనచక్షుషా॥ ౧౯॥
యమపాశేనకాలేన స్నేహపాశేనబంధుభిః । ఆ
త్మానంకృష్యమాణంతమీక్షతేపరితస్తథా॥ ౨౦॥
హిక్కయాబాధ్యమానస్యశ్వాసేన పరితప్యతః।
మృత్యునాకృష్యమాణస్య నఖల్వస్తి పరాయణః॥
౨౧॥ సంసారయంత్రమారూఢో యమదూతై
రధిష్ఠితః । క్వయాస్యామీతిదుఃఖార్తః కాల
పాశేనయోజితః॥ ౨౨॥ కింకరోమిక్వగచ్ఛామి।
కింగృహ్ణామిత్యజామికిం । ఇతికర్తవ్యతామూఢః
కృచ్ఛ్రాద్దేహాత్త్యజత్యసూన్॥ ౨౩ ॥ యాతనా
దేహసంబంధో యమదూతైరధిష్ఠితః। ఇతోగ
త్వానుబధ్నంతి యాయాస్తాయమయాతనాః॥
౨౪॥ యాసుయల్లభ్యతేదుఃఖం తద్వక్తుం సహ
తేతుకః॥ ౨౫॥

తా॥ నరుండంధకారంబున కనులెఱుంగక మహాశ్వభ్రంబునంబడు రీతిం బోవుచు రొమ్మురొమ్మునం గొట్టుకొనుచున్న తమవారల దీనుండై చూచుచు యమపాశంబుచేతను కాలంబుచేతను స్నేహపాశంబుచేతను బంధువులచేతను కృష్యమాణుండై హిక్కాబాధితుండై శ్వాసంబుచే తపించుచు మృత్యుగ్రస్తుండగువాని కెవ్వరు నడ్డపడువారులేరు సంసారయంత్రంబెక్కి యమదూతలచే నీడ్వంబడుచు దుఃఖార్తుండై కాలపాశబద్ధుండై నేనేమి చేతు నింక నెచటికింబోదు దేనిగ్రహింతు దేనివిడుతునని కర్తవ్యాకర్తవ్యంబు లెఱుంగక యతికష్టంబున ప్రాణంబులవిడిచి యాతనాశరీరంబునొంది యమదూతలచే బాధింపంబడుచు బహుబాధలం బొందుదాని నెఱుంగింప నెవ్వండును జాలడు.

శ్లో॥ కర్పూరచందనాద్యైస్తు లిప్యతే సతతం హియత్ ।
భూషణైర్భూష్యతే చిత్రైస్సువస్త్రైః పరిధార్య
తే॥ ౬౬॥ అస్పృశ్యం జాయతే ప్రేక్ష్యం జీవత్య
క్తం తదా వపుః ॥ ౬౭ ॥ నిష్కాసయంతి నిలయాత్
క్షణం నస్థాపయంత్యపి । దహ్యతే తైస్తతః కాష్ఠై
స్తద్భస్మీక్రియతే క్షణాత్ ॥ ౬౮॥ భక్ష్యతే వాసృ
గాలైశ్చ గృధ్రకుక్కుటవాయసైః । పునర్నదృ
శ్యతే సోఽపి కోటిజన్మశతైరపి॥ ౬౯॥

తా॥ కర్పూరచందనాదుల నలందుకొని సకలభూషణాలంకృతంబై సువస్త్రంబులధరించియున్న శరీరంబు జీవంబువాసినవెనుక అస్పృశ్యంబు ప్రేక్ష్యంబగు పిమ్మట నాశరీరంబును క్షణంబైననింటనుంచక తక్షణంబె కాష్ఠంబులదహింతురు. అట్లుగాకున్న నక్కలు గృధ్రంబులు వాయసంబు మొదలైనవిదిను ఆనరుంటు కోటిజన్మంబులకైన మరలగానంబడడు.

శ్లో॥ మాతాపితా గురుజనస్స్వజనో మమేతి । మా
యోపమే జగతి కస్యభవేత్ప్రతిజ్ఞా । ఏకోయదా
వ్రజతి కర్మపురస్సరోఽయం విశ్రామవృక్షసదృశః
ఖలు జీవలోకః॥ ౭౦॥ సాయం సాయం వాసవృ

క్షం విహంగా స్తస్య త్తద్వత్ జ్ఞాతయోఽజ్ఞాతయ
శ్చ ॥ ౭౧॥ మృతిబీజం భవేజ్జన్మ జన్మబీజం భవే
న్మృతిః । యోనియంత్రపథభ్రాంతో బభ్రామ
త్యనిశం నరః॥ ౭౨॥ గర్భేప్రనష్టస్మృతి పాతాస్య
మస్తం మరణావధి । తదేతస్యా మహావ్యాధేస్త
త్త్వనాన్యాస్తి భేషజం॥ ౭౩॥

తా॥ నాతల్లి నాతండ్రి నాగురుండు నాబంధువులని మాయాబద్ధుండై తలంచువాడు జీవంబువిడిచినవెనక వారినెల్లంబాసి యేకాకియై స్వకర్మపురస్సరుండైయరుగు. జీవలోకంబెల్ల విశ్రామవృక్షఛాయనుండువానికిం దుల్యంబు ప్రతిసాయంకాలంబు వృక్షంబులుజేరు పక్షులంబోలె సకలజనులొకరొకరిం జేరుచుం బాయుచుందురు. చావునకు బీజంబుజన్మంబు జన్మంబునకు మృతియేబీజంబగు నరుండు యోనియంత్రపథభ్రాంతుండై తిరిగితిరిగి మరల గర్భంబునంబడి మరణావధిగానుండు యీసంసారమహావ్యాధికి నన్నువిడిచిన మరియొకయౌషధంబులేదని శివుండు రామునకెరింగించెను.

ఇతి శ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగ
శాస్త్రే శివరాఘవసంవాదే—గర్భోత్పత్త్యాది
కథనం నామాష్టమోఽధ్యాయః.

ఇది పద్మపురాణంబున శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు
పరబ్రహ్మవిద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున
శివరాఘవ సంవాదరూపంబై గర్భోత్పత్త్యాదికథనం
బను ఎనిమిదవ యధ్యాయము ముగిసెను.



నవమోధ్యాయః.

శ్రీ భగవానువాచ.

శ్లో॥ దేహస్వరూపంవక్ష్యామిశృణుష్వావహితోనృప।
మత్తోహిజాయతే విశ్వంమయ్యైవైతత్ప్రధార్యతే।
మయ్యేవేదమధిష్ఠానే లీయతేశుక్తిరౌప్యవత్ ॥
౧॥ అహంతునిర్మలఃపూర్ణ స్సచ్చిదానందవిగ్ర
హః । అసంగోనిరహంకార శ్శుద్ధబ్రహ్మసనాత
నః ॥౨॥ అనాద్యవిద్యయాయుక్తో జగత్కార
ణతాంవ్రజె ॥౩॥ అనిర్వాచ్యామహావిద్యాత్రిగు
ణాపరిణామినీ॥

మహాదేవుండు చెప్పుచున్నాడు.

తా॥ ఓ రామచంద్రా పరాకులేకవినుము నేనీవిశ్వంబునుసృజించి రక్షించి నాశంబుజేయుచుందు ఇది శుక్తియందు రజతంబునుంబోలె నాయందు నుండు నేనిర్మలుండ పరిపూర్ణుండ సచ్చిదానంద స్వరూపుండ అసంగుండ అనహంకారుండ శుద్ధబ్రహ్మరూపుండ సనాతనుండనై అనాద్యవిద్యాయుక్తుండనై జగత్కారణుండనైయుందు నాశక్తి అనిర్వాచ్యయై త్రిగుణాత్మకంబైయుండు.

శ్లో॥ రజస్సత్వంతమశ్చేతి తద్గుణాఃపరికీర్తితాః ॥౪॥
సత్వంశుక్లం సమాదిష్టం సుఖంజ్ఞానాస్పదంనృ
ణాం। దుఃఖాస్పదంరక్తవర్ణం చంచలంహిరజో
మతం ॥౫॥ తమఃకృష్ణంజడంప్రోక్త ముదాసీనం
సుఖాదిషు । అతోమమనమాయోగా చ్ఛక్తి
స్స్యాత్త్రిగుణాత్మికా ॥౬॥ అధిష్ఠానేతుమయ్యేవ
భజతేవిశ్వరూపతాం । శుక్తౌరజతవద్రజ్జౌభుజం
గోయద్వదేవతు ॥౭॥ ఆకాశాదీనిజాయంతేమ
త్తోభూతానిమాయయా। తైరారబ్ధమిదంసర్వం
దేహోయంపాంచభౌతికః। ౮॥

తా॥ సత్వంబు, రజంబు, తమంబని మూడుగుణంబులుగలవు అందు సత్వంబు శుక్లంబై జనంబులకు సుఖజ్ఞానాస్పదంబైయుండు రజంబురక్తవర్ణంబుగల్గి దుఃఖాస్పదంబైయుండు తమంబు కృష్ణవర్ణంబై జడంబై యుదాసీనంబైయుండు యీగుణంబులతోగూడి నాశక్తి త్రిగుణాత్మకంబైయుండు. శుక్తియందు రజతంబునుంబోలె రజ్జువందు సర్పభ్రాంతిచందంబున సకలభూతంబులు నాయందధిష్ఠానంబై మాయచేజనించు నాపంచభూతంబులవలన సకలదేహంబులు గలుగు.

శ్లో॥ పితృభ్యామశ్నితాదన్నాత్ షట్కోశంజాయతే
వపుః । స్నాయురస్థిచమజ్జాచ జాయంతేపితృత
స్తథా ॥౯॥ త్వఙ్మాంసంశోణితమితి మాతృతశ్చ
భవంతిహి॥

తా॥ తల్లిదండ్రులుభుజించిన యన్నంబుచే శరీరంబువృద్ధినొందు, స్నాయువు, అస్థులు, మెదడు నివి పితృజంబులు త్వఙ్మాంసశోణితంబులు మాతృజంబులగు.

శ్లో॥ భావాస్స్యుష్షడ్విధాస్తస్య మాతృజాఃపితృజాస్త
థా ॥౧౦॥ మృదవశ్శోణితంమేదోమజ్జాప్లీహాయ
కృద్గుదః । హృన్నాభీత్యేవమాద్యాస్తు భావా
మాతృభవామతాః ॥౧౧॥ శ్మశ్రులోమకచస్నా
యు సిరాధమనయోనఖాః । దశనాశ్శుక్లమి
త్యాది స్థితాఃపితృసముద్భవాః॥ ౧౨॥

తా॥ ఇట్లారువిధంబులుగా భావంబులు మాతృపితృజన్యంబులై వెలయు మృదుత్వంబు శోణితంబు మేదంబు మజ్జాప్లీహాలు గుదంబు మనంబు నాభియు. ఇవి మాతృజంబులు శ్మశ్రులోమంబులు కచస్నాయువులు సిరాధమనులు నఖంబులు దశనంబులు శుక్లంబివి పితృసంభవంబులు.

శ్లో॥ శరీరోపచయోవర్ణోవృద్ధిస్తృప్తిర్బలంస్థితిః।అలో
లుపత్వముత్సాహ ఇత్యాదీన్ రసజాన్విదుః॥౧౩॥

తా॥ శరీరవర్ణంబు వృద్ధియు, తృప్తియు, బలంబు, స్థితియు అలోలు
పత్వంబుత్సాహంబు ఇవి రసజంబులు.

శ్లో॥ ఇచ్ఛాద్వేషస్సుఖందుఃఖం ధర్మాధర్మౌచభావనా।
ప్రయత్నోజ్ఞానమాయుశ్చ ఇంద్రియాణ్యాత్మ
జామతాః॥ ౧౪ ॥ జ్ఞానేంద్రియాణిశ్రవణం దర్శ
నంస్పర్శనంతథాః । రసనంఘ్రాణమిత్యాహుః
పంచతేషాంచగోచరాః ॥౧౫॥ శబ్దస్స్పర్శ స్తథా
రూపం రసోగంధఇతిక్రమాత్। వాక్కరాంఘ్రి
గుదోపస్థా నాహుఃకర్మేంద్రియాణితు ॥౧౬॥
వచనాదానగమననిసర్గరతయఃక్రమాత్॥౧౬॥
క్రియాస్తేషాంమనోబుద్ధి రహంకార స్తతఃపరం॥
౧౭॥ అంతఃకరణమిత్యాహు శ్చిత్తంచేతిచతుష్ట
యం। సుఖందుఃఖంచవిషయౌ విజ్ఞేయామన
సఃక్రియాః॥ ౧౮॥

తా॥ ఇచ్ఛాద్వేషంబులు సుఖదుఃఖంబులు ప్రయత్నంబు తెలివి ఆయు
వు ఇంద్రియంబులివి ఆత్మసంభవంబులు శ్రవణదర్శన స్పర్శన రసనఘ్రాణం
బులైదు జ్ఞానేంద్రియంబులు శబ్దస్పర్శరూపరసగంధంబులు వానిగుణంబులు
వాక్కు, కరంబు, పాదంబు, గుదంబు, ఉపస్థయు ఇవియైదును కర్మేంద్రి
యంబులు మాటలాడుట గ్రహించుట నడుచుట విసర్జించుట రతిచేయుట
యివి వానిగుణంబులు మనోబుద్ధ్యహంకార చిత్తంబులు నాలుగును అంతఃక
రణచతుష్టయంబు అందు సుఖదుఃఖంబులు విషయేచ్ఛయు మనఃక్రియలుగా
నుండు.

శ్లో॥ స్మృతిర్భీతిర్వికల్పాద్యా బుద్ధిస్స్యాన్నిశ్చయా
త్మికా। అహంమమేత్యహంకార శ్చిత్తంచేత

యతేయతిః ॥౧౯॥ సత్వాఖ్యమంతఃకరణం గుణ
భేదా స్త్రథామతాః। సత్వంరజ స్తమఇతిగుణాస్స
త్వాత్తుసాత్వికాః ॥ ౨౦ ॥ ఆస్తిక్యశుద్ధధర్మైక
శుచిప్రకృత యోమతాః॥

తా॥ స్మృతియు, భయంబును, వికల్పాదులు, బుద్ధిజన్యంబులు, చిత్త
జాతం బహంకారంబు. అంతఃకరణంబువలన సత్వరజస్తమాదిగుణంబులు గలు
గు. అందు సత్వంబున సాత్వికంబాస్తికంబు శుద్ధియు ధర్మప్రకృతియుం
గలుగును.

శ్లో॥ రజసోరాజసా భావాః కామక్రోధమదాదయః॥
౨౧॥ నిద్రాలస్యప్రమాదాది వంచనాద్యాస్తుతా
మసాః। ప్రసన్నేంద్రియతారోగ్యా నాలస్యా
ద్యాస్తుసాహజాః ॥౨౨॥ దేహోభూతాత్మ
కస్తస్మా దాదత్తేతద్గుణానిమాన్। శబ్దంశ్రోత్రం
ముఖరతాం వైచిత్ర్యంసూక్ష్మతాధృతాః ॥౨౩॥
బలంచగగనాద్వాయుః స్పర్శంచస్పార్శనేంద్రి
యః। ఉత్క్షేపణమపక్షేపా కుంచనేగమనం
తథా ॥౨౪॥ ప్రసారణమితీమాని పంచకర్మాణి
సూక్ష్మతాం॥

తా॥ రజోగుణంబువలన రాజసభావంబును కామక్రోధాదులుం గలుగు
నిద్రాలస్యతంద్రాదులు తామససంభవంబులు ఇట్లు దేహంబు పంచభూతాత్మి
కంబుగాన వానిగుణంబులం బొందు శ్రోత్రంబు శబ్దంబును సూక్ష్మత వైచి
త్ర్యంబును వాయువు బలంబును స్పర్శంబు స్పార్శనంబును ఉత్క్షేపణ
కుంచనాకుంచనాదుల ప్రసారణంబునుం జేయు.

శ్లో॥ ప్రాణాపానౌతథావ్యాన సమానోదానసంజ్ఞి
కాన్ ॥౨౫॥ నాగంచకూర్మంకృకరం దేవదత్తం

ధనంజయం । దశేతివాయువికృతి స్తథాగృష్ణో
తిలాఘవం ॥౨౫॥ తేషాంముఖ్యతమః ప్రాణో
నాభేఃకంఠాదవస్థితః । చరత్యాస్యేనాసికయో
ర్నాభౌహృదయపంకజే ॥ ౨౬॥ శబ్దోచ్చారణని
శ్వాసోచ్ఛ్వాసాదేరపికారణం॥ ౨౭॥

తా॥ ప్రాణంబపానంబు వ్యానంబు సమానంబు ఉదానంబు నాగకూర్మకృకరంబులుదేవదత్తధనంజయంబులనిదశవాయువులుగలవు వానియందు ప్రాణవాయువు ముఖ్యంబుగానుండు అది నాభికంఠ మధ్యమందుండి ముఖనాసికలనాభిని హృదయపంకజంబునం దిరుగుచు శబ్దోచ్ఛ్వాస నిశ్వాసంబులకు కారణంబైయుండు.

శ్లో॥ అపానస్తుగుదేమేఢ్రే కటిజంఘోదరేష్వపి । నా
భౌకంఠేవృషణయోరూరుజానూనితిష్ఠతి॥౨౮॥
తస్యమూత్రపురీషాది విసర్గఃకర్మకీర్తితం ॥౨౯॥

తా॥ అపానంబు గుదంబున మేఢ్రంబున కటిజంఘల నుదరంబుననాభిని కంఠంబున వృషణంబుల నూరువులనుండి మూత్రపురీషాదుల విడుచుచుండు,

శ్లో॥ వ్యానోఽక్షిశ్రోత్రగుల్ఫేషు జంఘాఘ్రాణేచతిష్ఠతి।
ప్రాణాపానధృతిత్యాగ గ్రహణాద్యస్యకర్మచ॥౩౦॥

తా॥ వ్యానంబుచెవుల గుల్ఫంబునందొడల ఘ్రాణంబులనుండిప్రాణాపానధృతు లత్యాగగ్రహణంబులం జేయుచుండు,

శ్లో॥ సమానోవ్యాప్యనిఖిలం శరీరంవహ్నినాసహ ।
ద్వాసప్తతిసహస్రేషు నాడీరంధ్రేషుసంచరన్ ॥
౩౧॥ భుక్తపీతరసాన్సమ్య గానయన్దేహపుష్టి
కృత్ ।

తా॥ సమానంబు జఠరాగ్నితోఁగూడి దేహంబెల్ల వ్యాపించి డెబ్బదిరెండువేల నాడీరంధ్రంబులందిరుగుచు భుజించిన పీతరసంబుల దేహపుష్టింగావించుచుండు,

శ్లో॥ ఉదానఃపాదయోరాస్తే హస్తయోరంగసంధిషు॥
౩౨॥ కర్మాస్యదేహోన్నయనోత్క్రమణాదిప్ర
కీర్తితం॥ ౩౩॥

తా॥ ఉదానంబు పాదంబుల హస్తంబుల శరీరరంధ్రంబులనుండి దేహంబునఉన్న మనోత్క్రమణాదులం జేయుచుండు,

శ్లో॥ త్వగాదిధాతూనాశ్రిత్యపంచనాగాదయఃస్థితాః ।
ఉద్గారాదినిమేషాదిక్షుత్పిపాసాదికంక్రమాత్ ॥
౩౪ ॥ తంద్రాప్రభృతిశోకాది తేషాంకర్మప్ర
కీర్తితం॥ ౩౫॥

తా॥ నాగకూర్మాది పంచవాయువులు త్వగాదిధాతువుల నాశ్రయించి ఉద్గారనిమేషాదుల నాకలిదాహంబుల ఆలస్యశోకాదులంజేయుచుండు,

శ్లో॥ అగ్నేస్తులోచనంరూపందీప్తకాశంప్రకాశతాం।
మర్షాంచతైక్ష్ణ్యంసూక్ష్మంచబీజస్తేజశ్చశూరతా॥
౩౬॥ మేధావితాతథాధత్తే జలాత్తురసనంరసః।
శైత్యంస్నేహంద్రవంస్వేదం మూత్రాదిమృదు
తామపి॥ ౩౭॥ భూమేఘ్రాణేంద్రియంగంధం
స్థైర్యంధైర్యంచగౌరవం । త్వగసృఙ్మాంసమేదోఽస్థి
మజ్జాశుక్లానిధాతవః॥ ౩౮॥

తా॥ అగ్ని లోచనరూపంబై ప్రకాశదీప్తుల మర్షాతైక్ష్ణ్యంబుల సూక్ష్మంబును తేజంబునుంజేయుచుండు,రసంబు మేధయు శైత్యంబు స్నేహంబు ద్రవస్వేదంబుల మూత్రమృదుత్వంబులంజేయు,భూమివలన ఘ్రాణంబు స్థైర్యధైర్యంబుల గౌరవంబుంజేయు,త్వగింద్రియంబు అసృఙ్మాంబుల మజ్జా శుక్లాదులంజేయు,

శ్లో॥ అన్నంపుంసాశ్నితంత్రేధాజాయతేజఠరాగ్నినా।
మలంస్థవిష్ఠోభాగస్స్యాన్మధ్యమోమాంసతాం

ప్రజేత్ ॥ ౩౮ ॥ మనఃకనిష్ఠోభాగస్స్యాత్తస్మాద
న్నమయంమనః॥ ౩౮½॥

తా॥ అన్నంబు భుజింపంబడి జఠరాగ్నిచే మూడువిధంబులు గానగు అందు మొదటిభాగంబు మలినంబు రెండవది మాంసంబు మూడవది మనోరూపంబగు,

శ్లో॥ అపాంస్థవిష్ఠోమూత్రం స్యాన్మధ్యమోరుధిరంభ
వేత్ । అణిష్ఠభాగఃప్రాణస్స్యాత్తస్మాత్ప్రాణో
జలాత్మకః॥ ౩౯½॥

తా॥ జలంబుద్రావంబడి మూడువిధంబులగు. అందు మొదటిదిమూత్రంబు రెండవది రుధిరంబు మూడవది ప్రాణరూపంబగు,

శ్లో॥ తేజసోస్థిస్థవిష్ఠంస్యాన్మజ్జాస్యాన్మధ్యమోద్భవా।
అణిష్ఠావాఙ్మతాతస్మాత్తేజోభిన్నాత్మకంజగత్ ॥
౪౦½॥ లోహితాజ్జాయతేమాంసం। మేదోమాం
ససముద్భవం । వాతపిత్తకఫాస్తత్ర ధాతవఃపరి
కీర్తితాః॥౪౧½॥ దశాంజలిజలంజ్ఞేయం రసస్యాం
జలయోనవ॥ ౪౨॥

తా॥ తేజంబునకు అస్థి ప్రథమభాగంబు రెండవది మజ్జయు మూడవది వాగ్రూపంబగు లోహితంబున మాంసంబుగలుగు దానివలన మేదంబుగలుగు వాతపిత్తకఫంబులు దానికి ధాతువులు దేహంబందు జలంబు పదియంజలులుండు రసంబు తొమ్మిదియంజలులుండు.

శ్లో॥ రక్తస్యాష్టౌపురీషస్య సప్తస్యుఃశ్లేష్మణశ్చషట్।
పిత్తంచపంచచత్వారో మూత్రస్యాంజలయస్త్ర
యః॥ ౪౩॥ వసాయామేదసోద్వౌతు మజ్జాత్వాం
జలిసమ్మితా । అర్ధాంజలిమితంశుక్లం తదేవబల
ముచ్యతే॥ ౪౪॥

తా॥ రక్తంబున కెనిమిదిపురీషంబునకేడు శ్లేష్మంబున కారునంజలులై యుండు మరియు పిత్తంబునకునలువదైదు మూత్రంబుకు మూడునసకు మేదంబునకు రెండుమజ్జకొకటి శుక్లంబున కొకటియునైయుండు అది యబలంబనంబరగు.

శ్లో॥ అస్థ్నాంశరీరేసంఖ్యాస్యాత్ షష్టియుక్తంశతత్ర
యం। జలజానికపాలాని రుచకాస్తరుణానిచ॥
౪౫॥ నవకానితథాన్యాహుః పంచధాస్థీనిసూర
యః। ద్వేశతేత్వస్థిసంధీనాం స్యాతామత్రదశో
త్తరే॥ ౪౬॥ రౌరవాఃప్రసరాస్తుంద సేచనాస్యు
రులూఖలాః। సముద్రామండలాశ్శంఖా వర్తక
వాయసకుండలాః॥ ౪౭॥ ఇత్యష్టధాసముద్దిష్టా
శ్శరీరేత్వస్థిసంధయః।సార్ధకోటిత్రయంలోమ్నాం
శ్మశ్రుకేశాంస్త్రిలక్షితాః॥ ౪౮॥

తా॥ శరీరంబున నెముకలు మున్నూటరువదియుండు, అవి జలజంబులు కపాలంబులు రుచకంబులు తరుణంబులు నవకంబులుసని యైదువిధంబులుగానుండు, శరీరంబున అస్థిసంధులు యిన్నూటపదికలవు, అవి రౌరవంబులు ప్రసరంబులు తుందసేచనంబులు ఉలూఖలంబులు సముద్రంబులు మండలంబులు శంఖంబులు ఆవర్తవాయస కుండలంబులు సని యెనిమిదివిధంబులుగానుండు, శరీరంబుననుండు రోమంబులకు మూడున్నరకోటిసంఖ్య గలిగియుండును.

శ్లో॥ దేహస్వరూపమేవంతే ప్రోక్తందశరథాత్మజ ।
యస్మాదసారోనాస్త్యేవ పదార్థోభువనత్రయే॥
౪౯॥ దేహేస్మిన్నభిమానేన మహాయోపాధేయ
బుద్ధయః । అహంకారేణపాపేన క్రియతేహంత
సాంప్రతం॥ ౫౦॥ తస్మాదేతత్స్వరూపంతుబో
ద్ధవ్యంతుముముక్షుభిః॥ ౫౦½॥

తా॥ ఓదశరథనందనా దేహస్వరూపం బిట్టిది నీకెఱుంగించితి యీశరీరంబునకన్న సారంబులేని పదార్థం బొకటియు మూడులోకంబులలేదు యిట్టిదేహంబుపై భ్రాంతిచే బుద్ధిహీనులు అహంకారయుతులై పాపంబులాచరింతురు గాన దీనిస్వరూపంబు మోక్షాపేక్షగలవా రెఱుంగందగునని సదాశివుండు శ్రీరామున కెఱుంగించెను.

ఇతి శ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగ
శాస్త్రే శివరాఘవసంవాదే శరీరనిరూపణం
నామ నవమోధ్యాయః.

ఇది పద్మపురాణంబున శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు
పరబ్రహ్మ విద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున
శివరాఘవ సంవాదరూపంబైన శరీర నిరూపణంబను
తొమ్మిదవ యధ్యాయము ముగిసెను.





దశమోధ్యాయము.

శ్రీరామ ఉవాచ.

శ్లో॥ భగవన్కుత్రజీవోసౌ జంతోర్దేహేవతిష్ఠతి।జా
యతేవాకుతోజీవః స్వరూపం వాస్యకింవద। దే
హాంతేవాకుత్రయాతి గత్వావాకుత్రతిష్ఠతి।కథ
మాయాతివాదేహం పునర్నాయాతివావద॥౨

తా॥ శ్రీరాముండు చెప్పుచున్నాడు ఓదేవదేవా జీవుండు జంతుదేహంబున నెక్కడనుండు దానిస్వరూపంబెట్టిది యట్లుగలుగు దేహంబు నశించినపిమ్మట నెచటికరుగు నెచటనుండు మరల నెట్లువచ్చు నెఱుంగింపుమనిన,

శ్రీ భగవానువాచ.

శ్లో॥ సాధుపృష్టంమహాభాగ గుహ్యాద్గుహ్యతరంహి
యత్ । దేవైరపిసుదుర్జ్ఞేయం ఇంద్రాద్యై
ర్వామహర్షిభిః ॥౩ ॥ అన్యస్మైనైవవక్తవ్యం మ
యాపిరఘునందన । త్వద్భక్త్యాహం పరంప్రీతో
వక్ష్యామ్యవహితశ్శృణు॥౪॥ సత్యజ్ఞానాత్మకో
నంత స్సచ్చిదానందవిగ్రహః। పరమాత్మాపరం
జ్యోతిరవ్యక్తోవ్యక్తకారణం॥ ౫॥ నిత్యోవిభుశ్చ
సర్వాత్మా నిర్లేపోహంనిరంజనః। సర్వధర్మవిహీ
నశ్చనగ్రాహ్యోమనసాపివా॥౬॥ నాహంసర్వేం
ద్రియైర్గ్రాహ్యస్సర్వేషాంగ్రాహకోప్యహం।

శంభుండిట్లనియె.

తా॥ ఓమహాత్మా యతిరహస్యంబైన దాని నడిగితివి ఇంద్రాద్యమరులకు సనకాదిమహర్షులకైన నెఱుంగనవిగాదు నేనొకరికిం జెప్పలేదు నీభక్తికి బ్రసన్నుండనై వచించెద నాదరణచే వినుము. నేసత్యజ్ఞానాత్మకుండనై సచ్చి

దానందరూపుండనై అవ్యక్త కారణుండనై నిత్యుండవిభుండ నిర్మలుండ నిరంజనుండనై సర్వకర్మంబులవిడిచి మనంబున కింద్రియంబుల కగమ్యుండ నైయుందు.

శ్లో॥ జ్ఞాతాహంసర్వలోకస్య మమజ్ఞాతానవిద్యతే॥
౬॥ మాయాసర్వవికారాణాం పరిమాణాదికస్య
చ। యతోవాచోనివర్తంతే అప్రాప్యమనసా
సహ॥౭॥ ఆనందంబ్రహ్మణోవిద్వాన్ నబిభేతి
కుతశ్చన॥ ౮॥

తా॥ సర్వలోకంబుల కగమ్యుండనై సకలంబెఱింగినవాడ సర్వవికారంబులకు పరిమాణంబులులేక వాక్కులవచింప నలవిగాకమనంబున కగోచరుండనై ఆనందమయుండనైయున్న నన్నెఱుంగువారికి భయంబులేదు.

శ్లో॥ యస్తుసర్వాణిభూతాని మయ్యేవేదంప్రపశ్యతి।
మాంచసర్వేషుభూతేషు తతోనవిజుగుప్సతే॥౯
యస్యసర్వాణిభూతాని ఆత్మైవాభూద్విజానతః।
తత్రకోమోహఃకశ్శోకఏకత్వమనుపశ్యతః॥౧౦॥

తా॥ యెవ్వండైన సకలభూతంబుల నేకరూపుంగా నన్నెఱుంగునాతనికి జుగుప్సలేదు సర్వభూతంబుల కాత్మనైయున్న నన్నెఱుంగువానికి మోహశోకంబులులేవు.

శ్లో॥ ఏషుసర్వేషుభూతేషు గూఢాత్మాన ప్రకాశతే।
దృశ్యతేత్వగ్రియాబుద్ధ్యా సూక్ష్మయా సూక్ష్మద
ర్శిభిః॥౧౧॥ అనాద్యవిద్యయాయుక్తస్తథాప్యే
కోహమవ్యయః। అవ్యాకృతబ్రహ్మరూపో జగ
త్కర్తాహమీశ్వరః॥ ౧౨॥

తా॥ సకలభూతంబుల గూఢంబుగానున్న నన్ను సూక్ష్మబుద్ధులెఱుంగుదురు. నేననాద్యవిద్యాయుక్తుండనై ఏకరూపుండ నవ్యయుండనై బ్రహ్మరూపినై జగత్కారణుండనై ఈశుండనైయుందు.

శ్లో॥ జ్ఞానమాత్రేయథాదృశ్య మిదంస్వప్నే జగత్త్ర
యం। తద్వజ్జాగ్రత్ [illegible]
తే॥౧౩॥ నానావిద్యాసమాయుక్తో జీవత్వేనవ
సామ్యహం। పంచకర్మేంద్రియాణ్యేవం పంచజ్ఞా
నేంద్రియాణిచ॥౧౪॥ మనోబుద్ధిరహంకారశ్చి
త్తంచేతిచతుష్టయం। వాయవః పంచమిళితా
యాంతిలింగశరీరతాం॥ ౧౫॥

తా॥ లోకత్రయంబులు స్వప్నపదార్థంబులుంబోలె నాయందుగానంబడునట్టు నేనవిద్యాసమేతుండనై జీవరూపంబుననుందు పంచకర్మేంద్రియంబులు పంచజ్ఞానేంద్రియంబులు మనోబుద్ధ్యహంకార చిత్తంబులు పంచవాయువులుంగూడి లింగరూపంబునొందు.

శ్లో॥ తత్రావిద్యాసమాయుక్తం చైతన్యం ప్రతిబింబి
తం। వ్యావహారికజీవస్తు క్షేత్రజ్ఞః పురుషోపిచ॥
౧౬॥ సఏవజగతాంభోక్తా నాద్యయోఃపుణ్య
పాపయోః। ఇహాముత్రగతీ తస్య జాగ్రత్స్వ
ప్నాదిభోక్తృతా॥౧౭॥యథాదర్పణకాళిమ్నా
మలినందృశ్యతేముఖం। తద్వదంతఃకరణగైర్దో
షైరాత్మాపిదృశ్యతే॥౧౮॥ పరస్పరాధ్యాసవ
శాత్స్యాదంతఃకరణాత్మనోః। ఏకీభావాభిమా
నేన పరాత్మాభోగభాగివ॥ ౧౯॥

తా॥ అందవిద్యతోగూడి చైతన్యంబొప్పు వ్యవహారంబున క్షేత్రజ్ఞుండై జీవుండువెలుంగు నాతండె భోక్తయైనాశరహితుండై జాగ్రత్స్వప్నాదులంగూడియుండు నద్దంబున మలినంబు ముఖంబున గానంబడునట్లు అంతఃకరణదోషంబుల పరమాత్మయుగానంబడు సర్వాధ్యాసవశంబున అంతఃకరణాత్మలకేకీభావంబున పరమాత్మ సర్వభోగభాగియుంబోలెనుండు.

శ్లో॥ మరుభూమౌజలత్వేన మధ్యాహ్నార్కమరీచి
కాః। దృశ్యంతేమూఢచిత్తస్యనహ్యార్ద్రా స్తపతేర

వి॥ ౨౦॥ తద్వదాత్మాపి నిర్లేపో దృశ్యతేమూఢ
చేతసా।

తా॥ మరుభూమియందు సూర్యకిరణములు జలభ్రాంతి గలుగంజేయుగాని సూర్యుం డాగ్రాహ్యుండుగాడు అట్లనాత్మయు మూఢులచే నిర్లేపుండుగా నెఱుంగంబడఁడు.

శ్లో॥ స్వావిద్యామాత్రదోషేణ కర్తృత్వాదిక ధర్మ
వాన్ ॥ ౨౧॥ తత్రచాన్నమయేపిండే హృదిజీ
వోవతిష్ఠతి । ఆనఖాగ్రంవ్యాప్య దేహం తద్వ్ర
వోవహితఃశృణు ॥ ౨౨ ॥ పురీతదభిమానేన
మాంసపిండోవిరాజతే । నాభేరూర్ధ్వ మధఃకం
ఠాద్వ్యాప్యతిష్ఠతియత్సదా॥ ౨౩॥

తా॥ విద్యామాత్రదోషంబున కర్తృత్వధర్మంబున అన్నమయపిండంబున జీవుండుండు అతండునఖంబుల పర్యంతంబు దేహంబున వ్యాపించి భ్రూమధ్యంబున మాంసపిండంబున నాభికూర్ధ్వంబునకంఠాధోభాగంబునుండు.

శ్లో॥ తస్యమధ్యేస్తిహృదయం సనాళంపద్మకోశవత్ ॥
౨౪॥ అధోముఖంచతత్రాస్తి సూక్ష్మంసుషిరము
త్తమం । దహరాకాశమిత్యుక్తం తత్రజీవోవతి
ష్ఠతి ॥ ౨౫ ॥ వాలాగ్రశతభాగస్య శతధాకల్పిత
స్యచ। భాగోజీవస్సవిజ్ఞేయ స్సచానంత్యాయక
ల్పతే ॥ ౨౬॥ కదంబకుసుమోద్భూతాః కేస
రాఇవసర్వతః । ప్రసృతా హృదయాన్నాడ్యో
యాభిర్వ్యాప్తంశరీరకం ॥ ౨౭ ॥ హితంబలంప్ర
యచ్ఛంతి తస్మాత్తేనహితాఃస్మృతాః । ద్వాస
ప్తతిసహస్రైస్తాః స్సంఖ్యాతాయోగవిత్తమైః ॥
౨౮॥ హృదయాత్తావినిష్క్రాంతాయథార్కా
ద్రశ్మయస్తథా। ఏకోత్తరశతంతాసు ముఖ్యావి

షయోగినస్మృతాః ॥ ౨౯ ॥ ప్రతీంద్రియంపరేవిషయస్య
తావిషయోన్ముఖాః। నాడ్యఃకర్మాదిహేతూద్భవస్వ
స్వాదిఫలభుక్తయే॥౩౦ ॥ విహాంత్యంభోయథా
నద్యో నాడ్యఃకర్మఫలంతథా। అనాహతైకగా
నాడీ మూర్ధపర్యంతమంజసా॥౩౧॥ సుషుమ్నేతి
సమాదిష్టాతయాగచ్ఛన్విముచ్యతే । తత్రావచ్ఛి
న్న చైతన్యం జీవాత్మానంవిదుర్బుధాః॥౩౨ ॥ య
థారాహురదృశ్యోపి దృశ్యతే చంద్రమండలే ।
తద్వత్సర్వగతోప్యాత్మా లింగదేహేపి దృశ్యతే॥
౩౩ ॥ నీయమానేయథాకుంభే ఘటాకాశోపినీ
యతే । నిశ్చలంపరిపూర్ణోపి గచ్ఛతీత్యుపచర్య
తే॥౩౪ ॥ జాగ్రత్కాలెయథాజ్ఞేయ మభివ్యక్త
విశేషధీః । వ్యాప్నోతినిమిక్రియాస్సర్వాభాను
ర్దశదిశోయథా॥ ౩౫॥

తా॥ వానిమధ్యంబున సనాళపద్మకోశంబున అధోముఖంబై సూక్ష్మంబైన సుషిరంబు దహరాకాశంబనం బరగియుండు దానిపై జీవుండుండు అనేకవిధ కల్పితంబైన వాలాగ్రశతభాగంబు జీవభాగంబైయుండు అదిఅనంత్యంబునకై కల్పితంబయ్యె కదంబకుసుమసంభూత కేసరంబులుంబోలె హృదయ ప్రసృతంబులై శరీరంబెల్ల వ్యాపించి డెబ్బదిరెండువేల సంఖ్య గలిగి నాడులు సూర్యరశ్ములుంబోలెనుండు అందు నూటొక్కనాడులు ముఖ్యంబులై యింద్రియంబుల కొకట్కొకదేనివంతున విషయోన్ముఖంబులై కర్మహేతుకంబులై స్వస్వఫలభుక్తికై సముద్రముఁజేరు నదులంబోలె కర్మఫలంబునొందు అందొకటి మూర్ధపర్యంతంబువ్యాపించి సుషుమ్నయనంబరగి యుండు దానితోఁగూడి చైతన్యరూపుండై జీవాత్మయుండు రాహువుతాఁగానంబడక చంద్రమండలంబు గ్రహించురీతి ఆత్మసర్వగతుండై లింగదేహరూపియైయుండు కుంభంబునెత్తికొనిపోవ దానియందలి నాకాశంబును పోవు రీతి పరిపూర్ణుండైన ఆత్మగదలుచుండు సూర్యుండుదశదిక్కుల వెలుంగుచుదంబున ఆత్మసకలదేహంబుల వెలుంగు.

శ్లో॥ నాడీభిర్వృత్తయోయాంతి లింగదేహ సముద్భ
వాః। తత్తత్కర్మానుసారేణ జాగ్రద్భోగోపలబ్ధ
యే॥ ౩౬॥ ఇదంలింగశరీరాఖ్య మామోక్షాన్న
వినశ్యతి। ఆత్మజ్ఞానేననష్టేస్మి౯ సావిద్యేస్వశరీ
రకే॥ ౩౭॥ ఆత్మస్వరూపావస్థానం ముక్తిరిత్యభిధీ
యతే। ఉత్పాదితఘటేయద్వద్ఘటాకాశత్వమే
త్యచ॥ ౩౮ ॥ ఘటేనష్టేఘటాకాశః స్వరూపే
ణావతిష్ఠతే ॥ జాగ్రత్కర్మక్షయవశా త్స్వప్న
భోగఉపస్థితే॥ ౩౯॥ బోధావస్థాంతిరోధాయ దే
హాద్యాశ్రయలక్షణం। కర్మోత్పాదితసంస్కార
స్తత్రస్వప్నరిరంసయా॥ ౪౦॥

తా॥ లింగదేహసంభవంబులై నానావిధనాడులు తత్తత్కర్మానుసారం
బులగునా లింగశరీరంబు మోక్షంబువరకు నశించదు శరీరనాశంబైనను ఆత్మ
జ్ఞానంబుననంట మోక్షంబు ఘటంబు నశించినను దానియందలి యాకాశం
బుండురీతి శరీరనాశంబైన నాత్మస్థిరంబుగానుండు జాగ్రత్కర్మక్షయం
బున స్వప్నభోగంబులభాతి దేహాదులు తిరోధానంబులగు.

శ్లో॥ అవస్థాంచప్రయాత్యన్యాం మాయావీచాత్మమా
యయా। ఘటాదివిషయాంత్సర్వా౯ బుధ్యాది
కరణానిచ॥ ౪౧॥ భూతాదీన్కర్మవశతో వాస
నామాత్రతఃస్థితా౯। ఏతా౯పశ్య౯ స్వయం
జ్యోతి స్సాక్ష్యాత్మావ్యవతిష్ఠతే॥ ౪౨॥

తా॥ మాయావియగు ఆత్మ తన మాయచే మరియొక యవస్థం బొంది
ఘటాదివిషయంబుల బుధ్యాదికరణంబుల వాసనామాత్ర స్థితంబులైన భూ
తాదుల సాక్షాత్కారంబున పరమాత్మ వెలుంగు.

శ్లో॥ తత్రాంతఃకరణాదీనాం సర్వేషాం వాసనాత్మ
తాం। ప్రపంచమాత్రసాక్షిత్వం తేనతత్రపరా

త్మనః ॥ ౪౩॥ వాసనాభిఃప్రపంచోత్ర దృశ్యతేస్వ
ప్నగోచరః। జాగ్రద్భూమౌయదాతద్వత్కర్త్ర
కర్మక్రియాత్మకః ॥ ౪౪ ॥ నిశ్శేషబుద్ధిసాక్ష్యా
త్మాస్వయమేవప్రకాశతే।

తా॥ ప్రపంచంబు స్వప్నపదార్థంబుబోలె గానంబడుచు కర్మక్రియా
ఫలం గూడియుండు అదినశించినను ఆత్మ తానశించదు.

శ్లో॥ వాసనామాత్రసాక్షిత్వం సాక్షిణఃస్వాప ఉచ్య
తే॥ ౪౫॥ భూతజన్మనియమ్యాతం కర్మతద్వాస
వశాత్। నేదీయఃస్యాద్వయస్యాద్వేస్వప్నేప్రా
యఃప్రపశ్యతి॥ ౪౬॥

తా॥ వాసనాసాక్షిత్వంబు స్వాపంబని చెప్పంబడు భూతంబులవలనం
గలిగి కర్మవాసనచే శరీరంబు స్వప్నప్రాయంబుగానుండు.

శ్లో॥ మదేవయసికార్కశ్యా త్కరణానామిహార్పితః।
ప్రాయేణవీక్ష్యతేస్వప్నె వాసనాఃకర్మణోవశా
త్ ॥ ౪౭ ॥ యియాసుఃపరలోకంతు కర్మవిద్యాది
సంభృతం। భావినోజన్మనోరూపం స్వప్నఆత్మా
ప్రపశ్యతి॥ ౪౮ ॥ యద్వత్పతపతనా[illegible]నః శ్రాం
తోగగనమండలే। సంకుచ్యపక్షౌయతతే నీడో
నిలయనాయసః॥ ౪౯ ॥ ఏవంజాగ్రత్స్వప్నభూ
మౌశ్రాంతఆత్మాపిసంచర౯। విలీనకరణగ్రామః
కారణేనైతిచైకతాం॥ ౫౦ ॥ నాడీమార్గేణేంద్రి
యాణా మాకృష్యాదాయవాసనాః। సర్వంగ్ర
సిత్వాకార్యంచ విజ్ఞానాత్మాప్రలీయతే॥ ౫౧॥ ఈ
శ్వరాఖ్యేవ్యాకృతేచ తదాసుఖమయోభవేత్।
కృత్స్నప్రపంచవిలయస్తదాభవతిచాత్మనః॥ ౫౨

తా॥ వయోమదంబున కఠినకార్యంబుల నొనర్చిక తనుముగా పరలోకాపేక్షచే అవిద్యారూపంబులైన కర్మంబు లాచరించెనేని అది భవివ్యజన్మకారణంబగుఁగాని పరంబుగలుగంజాలదు అచ్చటచ్చట పతనంబుచే శ్రాంతంబై విహంగంబుగ గగనమండలంబున రెక్కలసంకోచించి నిలయనంబుజేర యత్నించినరీతి ఆత్మయు జాగ్రత్స్వప్నాదుల శ్రాంతినొంది విలీనంబైనయే కత్వంబునొంది నాడీమార్గంబున వాసనచే సర్వంబుగ్రహించి విజ్ఞానరూపంబై వెలుంగు ఈశ్వరాఖ్యంబైన వ్యాకృతియందు సుఖమయంబైన సకలప్రపంచంబు ఆత్మమయంబగు.

శ్లో॥ యోషితఃకామ్యమానాయా స్సంభోగాంతేయ
థాభవేత్। సఆనందమయోబాహ్యో నాంతరః
కేవలస్తథా॥ ౫౩॥ ప్రజ్ఞాత్మతాంసమాసాద్య వి
జ్ఞానాత్మాతథైవసః । విజ్ఞానాత్మాకారణాత్మా త
దాతిష్ఠంస్తథాపిసః॥౫౪॥ అవిద్యాసూక్ష్మవృత్త్యా
నుభవత్యేవసుఖంతథా । అజ్ఞానమపిసూక్ష్మాభి
ర్వృత్తిభిశ్చానుభూయతే ॥౫౫॥ తదాహంసు
ఖమస్వాప్సం నైవకించిదవేదిషం । ఇత్యేవంప్ర
త్యభిజ్ఞాపి పశ్చాత్తస్యోపపద్యతే ॥౫౬॥ జాగ్ర
త్స్వప్నసుషుప్త్యాఖ్యమేవేహాముత్రలోకయోః।
పశ్చాత్కర్మవశాదేవ విస్ఫులింగా ఇవానలా
త్ ॥౫౭॥ జాయంతేకారణాదేవ మనోబుద్ధ్యాది
కానితు। పయఃపూర్ణఘటోయద్వ న్నిమగ్నస్స
లిలాశయే॥౫౮॥ తైరేవోద్ధృతఆయాతి విజ్ఞా
నాత్మాతథైత్యజాత్ ॥ విజ్ఞానాత్మాకారణాత్మా త
యాతిష్ఠంస్తథాపిసః ॥ ౫౯ ॥ దృశ్యతేసత్సుతే
ష్వేవ నష్టేష్వాయాత్యదృశ్యతాం। ఏకాకారో
ర్యమాయద్వ త్కార్యేష్వేవ పరఃపుమాన్ ॥
౬౦॥ కూటస్థోదృశ్యతేతద్వ ద్గచ్ఛత్యాగచ్ఛతో

పిసః। మోహమాత్రాంతరాయత్వా త్సర్వం
తస్యోపపద్యతే ॥౬౧॥ దేహాద్యతీతఆత్మాపి స్వ
యంజ్యోతిస్స్వభావతః।ఏవంజీవస్వరూపం తేప్రో
క్తందశరథాత్మజ॥ ౬౨॥

తా॥ నరుండుతాఁగోరిన స్త్రీ సంభోగాంతంబున గలిగిన యానందంబు బాహ్యానందంబట్ల అంతరానందంబు వెలుంగు విజ్ఞానాత్మప్రజ్ఞంబొందు అవిజ్ఞానాత్మకారణాత్మయై అవిద్యచేగూడి సుఖంబునొంది సూక్ష్మవృత్తుల నజ్ఞానంబునొంది నేసుఖించితి ననితలంచుచు పిమ్మట దానింబొందు ఇహపరలోకంబుల జాగ్రత్స్వప్నసుషుప్తులు కర్మవశంబున అగ్నివిస్ఫులింగంబులుంబోలె కర్మవశంబున మనోబుద్ధ్యాదికంబులుగలుగు జలపూర్ణఘటంబు జలంబులమునిఁగి ఆజలంబుల మరల సుద్ధృతంబైవెలుంగునట్లవిజ్ఞానాత్మయు కారణాత్మంగూడి లోకంబులవెలుంగు ఆలోకంబులు నశించిన తానదృశ్యంబగు సూర్యంబోలె పరమాత్మ ఏకాకారుండై కూటస్థుండైయుండు అతండు సకలంబున సంచరించుచు వచ్చుచుంబోవుచు మోహాదులగలిగించుచు దేహాదుల స్వయం జ్యోతియై వెలుంగు ఓరామచంద్రా జీవస్వరూపంబు నీకెరుఁగించితి నని యీశ్వరుండు వక్కాణించెను.

ఇతి శ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగ
శాస్త్రే శివరాఘవసంవాదే—జీవస్వరూపనిరూ
పణంనామ దశమోధ్యాయః.

ఇది పద్మపురాణంబున శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు
పరబ్రహ్మవిద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున
శివరాఘవ సంవాదరూపంబై జీవస్వరూప నిరూప
ణంబను పదవ యధ్యాయము ముగిసెను.



ఏకాదశోధ్యాయః.

శ్రీభగవానువాచ.

శ్లో॥ దేహాంతరగతింతస్య పరలోకగతింతథా । వ
క్ష్యామినృపశార్దూలమత్తః శ్రుణుసమాహితః॥
౧॥ భుక్తంపీతంయదస్త్యత్ర తద్రసోద్ధానుబంధ
నం । స్థూలదేహస్యలింగస్య తేనజీవనధారణం॥
౨॥ వ్యాధినాజరయావాపి పీడ్యతేజాఠరోనలః।
శ్లేష్మణాతేనభుక్తాన్నం పీతంవానపచత్యలం ॥౩॥
భుక్తపీతరసాభావా త్తదాశుష్యం తిధాతవః ।
భుక్తపీతరసేనైవ దేహిణోలిప్యతినిత్యశః॥౪॥ నమి
కరోతియత్తస్మా త్సమనోవాయురుచ్యతే। ఇదా
నీంతద్రసాభావా ద్దామబంధనహానితః ॥౫॥ పరి
పక్వరసత్వేన యథామ్రంవృంతతఃఫలం ॥౬॥
స్వయమేవపతత్యాశుతథాలింగతనోర్వ్రజేత్ ॥
౭॥ తత్తత్స్థానాదపాకృష్య హృషీకాణాంచవా
సనాః । ఆధ్యాత్మికాధిభూతాని హృత్పద్మేచైక
తాంగతః ॥౮॥ తతఊర్ధ్వగతఃప్రాణ స్సంయు
క్తోనవవాయుభిః। ఊర్ధ్వోచ్ఛ్వాసీభవత్యేవయదా
త్వైనైకతాంగతః ॥౯॥ చక్షుషోర్వాథమూర్ధ్వో
వానాడీమార్గంసమాశ్రితః। విద్యాకర్మసమా
యుక్తో వాసనాభిశ్చసంయుతః॥

తా॥ సదాశివుండు చెప్పుచున్నాడు ఓరామచంద్ర జీవునకు దేహాంతరగమనంబు పరలోకగమనంబును నెఱింగించెదవినుము భుజించిన యన్నంబు పీతంబైరసంబులతోఁగూడి స్థూలదేహలింగంబుల జీవనధారణంబై వెలయు

వ్యాధిచేతను ముసలితనంబుచేతను జాఠరాగ్నిపీడితంబైయుండు శ్లేష్మచేతను భుక్తాన్నంబు పీడితంబై పచనంబగు భుక్తిరసాభావంబులై ధాతువులుశోషించు భుక్తపీతరసంబులచే దేహంబులుతృప్తంబగు మనోవాయువులు సమంబులగు ఆరసాభావంబు దామబంధనహానివలన పరిపక్వరసముచే వృంతంబునుండిజారిన మామిడిపండురీతి తానె నశించు ఇట్లు లింగశరీరంబువలన నానాస్థానంబులనుండి ఇంద్రియంబులు వాసనావశంబున ఆధ్యాత్మికాధిభూతంబులేకంబైయుండు పిమ్మట ప్రాణంబూర్ధ్వగతంబై నవవాయువులంగూడి యూర్ధ్వోచ్ఛ్వాసియై యేకత్వంబునొంది కనులవలననైన శిరంబువలననైన నాడీమార్గంబున విద్యాకర్మయుతంబై వాసనాసమేతంబై.

శ్లో॥ ప్రజ్ఞాత్మానంసమాశ్రిత్య విజ్ఞానాత్మోపసర్పతి। ✓
యథాకుంభోనీయమానో దేశాద్దేశాంతరంప్ర
తి॥ ౧౦॥ సంపూర్ణఏకస్సర్వత్ర సఆకాశోపితత్ర
తు । ఘటాకాశాత్మతాంయాతి తద్వల్లింగంప ✓
రాత్మనః॥ ౧౧॥ పునర్దేహాంతరంయాతి యథా
కర్మానుసారతః । ఆమోక్షాత్సంచరత్యేవం మ
త్స్యఃకూలద్వయంతథా॥ ౧౨॥ పాపభోగాయ
చేద్గచ్ఛే ద్యమదూతైరధిష్ఠితః। యాతనాదేహ
మాశ్రిత్య నరకానేవగచ్ఛతి॥ ౧౩॥

తా॥ ప్రజ్ఞాత్మనుంబొంది విజ్ఞానాత్మంగూడు ఘటంబుదేశాంతరంబునకుఁ జేర్పనీయమానంబై సంపూర్ణంబై యాకాశంబు ఘటాకాశత్వంబునొందినట్లు లింగంబాత్మయగు అదియెఱఁగల మరియొక దేహంబును కర్మానుసారంబుగానొంది మోక్షపర్యంతంబు దిరుగుచు పాపంబులనుభవించుచు యమదూతలచే యాతనాశరీరంబునొంది బాధింపంబడుచు నానా నరకబాధలం బొందు.

శ్లో॥ ఇష్టాపూర్తాదికర్మాణి యోనుతిష్ఠతిసర్వదా । పి
తృలోకంవ్రజత్యేష యామమాశ్రిత్యబర్హిషః
॥౧౪॥ ధూమోరాత్రిస్తథాకృష్ణపక్షస్తస్మాచ్చ
దక్షిణం। అయనంచతతోలోకం పితౄణాంచత

తతఃపరం॥ ౧౫॥ చంద్రలోకేదివ్యదేహం ప్రాప్య
భుఙ్త్తేపరాంశ్రియం । తత్రచంద్రసమానోసా
యావత్కర్మఫలంవసేత్॥ ౧౬॥ తదైవకర్మశే
షేణ యథేతంపునరావ్రజేత్ । వపుర్విహాయ
జీవత్వం ఆసాద్యాకాశమేతిసః॥ ౧౭॥ ఆకాశా
ద్వాయుమాగత్య వాయోరభ్రంవ్రజత్యథ । అ
భ్రాన్మేఘంసమాసాద్య తతోవృష్టిర్భవేదసౌ॥
౧౮॥ తతోధాన్యానిభక్ష్యాణి జాయంతేకర్మ
చోదితాః । యోనిమన్యేప్రపద్యంతే శరీరత్వా
యదేహినః॥ ౧౯॥ ముక్తిమన్యేనుసంయాంతి
యథాకర్మయథాశ్రుతం । తతోన్నత్వంసమా
సాద్య పితృభ్యాంభుజ్యతేపరం॥ ౨౦॥ తతశ్శుక్లం
రజశ్చైవ భూత్వాగర్భోభిజాయతే । తతఃక
ర్మానుసారేణ భవేత్స్త్రీపుంనపుంసకః॥ ౨౧॥

తా॥ ఇష్టాపూర్తాది సుకర్మంబు లాచరించినవాడు పితృలోకంబునకుం బోయి యామంబాశ్రయించి బర్హిషంబు ధూమంబు రాత్రియు పక్షంబు దక్షిణంబు అయనంబిట్లు పితృలోకంబుననుండి పిమ్మట, చంద్రలోకంబుజేరి దివ్యదేహధారియై చంద్రసమానుండై కర్మక్షయంబువరకు ఫలంబనుభవించి కర్మశేషంబునమరలి జీవత్వంబునొంద నాకాశంబుంజేరి అచ్చటనుండి వాయువుంజేరి అచ్చటనుండి మేఘంబునంజేరి దానివల్ల వర్షంబునంజేరి దానివలన ధాన్యరూపంబునొందు, కొందరు యోనులంబ్రవేశింతురు కొందరు ముక్తింగాంతురు, పిమ్మట అన్నరూపంబునొంది తల్లిదండ్రులచే భుజింపంబడి పిమ్మట శుక్లంబు రజంబునై గర్భరూపంబునొంది వారివారి కర్మానుసారంబుగా పురుషుండైన స్త్రీయైన నపుంసకుండైన నగు.

శ్లో॥ ఏవంజీవగతిఃప్రోక్తాముక్తింతస్యవదామితే। య
స్తుశాంత్యాదియుక్తస్సంతప్స్యన్విద్యారతో
భవేత్॥ ౨౨॥ సయాతిదేవయానేన బ్రహ్మలో

కపథంనరః। ౨౨। అర్చిరహ్నాత్వాదిసంప్రాప్య
శుక్లపక్షమథోవ్రజేత్ । ఉత్తరాయణమాసా
ద్య సంవత్సరమథోవ్రజేత్॥ ౨౩॥ ఆదిత్యచం
ద్రలోకేతు విద్యుల్లోకమతఃపరం । అథదివ్యం
పుమాన్కశ్చిత్ బ్రహ్మలోకాదిహైతిసః॥ ౨౪॥
దివ్యేవపుషిసంధాయజీవమేనంనయత్యసౌ॥౨౫॥
బ్రహ్మలోకేదివ్యదేహాభుక్త్వాభోగాన్యథేప్సి
తాన్ । తత్రోషిత్వాచిరంకాలంబ్రహ్మణాసహ
ముచ్యతే॥ ౨౬॥



తా॥ ఓ రామచంద్రా ఇట్లు జీవగతిగల్గు నింక మోక్షప్రాప్తి నెరుంగింతెద ఏనరుండైన శాంతిచే విద్యలనభ్యసించునాతండు బ్రహ్మలోకంబునొందు అర్చియై దినంబై శుక్లపక్షంబై అయనంబై సంవత్సరంబై ఆదిత్యచంద్రలోకంబుల విద్యుల్లోకంబుననుండి దివ్యరూపధారియై బ్రహ్మలోకంబున అనేకభోగంబు లనుభవించుచు, బ్రహ్మతోగూడి బహుకాలంబుండు.

శ్లో॥ శ్రుద్ధబ్రహ్మరతోయశ్చ ననయాత్యేవకుత్రచిత్ ।
తస్యప్రాణావిలియ్యంతె జలేసైంధవపిండవత్॥
౨౭॥ స్వప్నసృష్టిర్యథాస్వప్నె ప్రబుద్ధస్యవిలీ
యతె । బ్రహ్మజ్ఞానవతస్తద్వ ద్విలీయంతేంతర
వతే॥ ౨౮॥ విద్యాకర్మవిహీనోయ స్తృతీయం
స్థానమేతిసః । భుక్త్వాత్రనరకాన్ఘోరాన్ మ
హారౌరవరౌరవాన్॥ ౨౯॥ పశ్చాత్ప్రాక్తన
శేషేణ క్షుద్రోజంతుర్భవేదసౌ । యూకామ
శకదంశాది జన్మాసౌలభతేభువి॥ ౩౦॥ ఏవంజీవ
గతిఃప్రోక్తా కిమన్యచ్ఛ్రోతుమిచ్ఛసి॥ ౩౧॥



తా॥ ఏనరుండైన బ్రహ్మరతుండైయుండు నాతండెచటికింబోకయుండు నాతనిప్రాణంబులు జలంబునంబడిన సైంధవంబునుంబోలె లీనంబులగు

స్వప్నపదార్థంబులు మేలుకన్న వానికిలేనియట్లు బ్రహ్మజ్ఞానికి సకలప్రపంచంబును బ్రహ్మరూపంబుగానగు, విద్యాకర్మవిహీనుండైనవాడు బహు నరకఫలంబొంది పిమ్మట నాపాపశేషంబున శూద్రజన్మంబునొంది పిమ్మట యూకామశకదంశాది జన్మంబులంబొందు నిది జీవగతి యింక నేమివినంగోరెద వనిన,

శ్రీరామ ఉవాచ.

శ్లో॥ భగవన్యత్త్వయాప్రోక్తంఫలంతుజ్ఞానకర్మణోః।
బ్రహ్మలోకేచంద్రలోకే భుంక్తేభోగానితిప్రభో॥
౩౧॥ గంధర్వాదిషులోకేషుకథంభోగస్స్వమీ
రితః। దేవత్వంప్రాప్నుయాత్కశ్చిత్కశ్చిదిం
ద్రత్వమేతిచ॥ ౩౨॥ యత్తత్కర్మఫలంవాస్తు
విద్యాఫలమథాపివా। తద్బ్రూహిగిరిజాకాంత
తత్రమేసంశయోభవేత్॥ ౩౩॥

తా॥ శ్రీరాముండుచెప్పుచున్నాడు ఓదేవదేవా నీవానతిచ్చినట్లు నరుండు జ్ఞానకర్మఫలంబుల బ్రహ్మలోకంబున చంద్రలోకంబున గంధర్వాదిలోకంబుల నేయేభోగంబు లనుభవించు వానికి దేవత్వంబు బ్రహ్మత్వం బింద్రత్వంబును ఏయే కర్మఫలంబులు గలుగు దాని నెఱింగించి నా సందియంబు వాపుమనిన,

శ్రీభగవా నువాచ.

శ్లో॥ తద్విద్యాకర్మణోరేవా నుసారేణఫలంభవేత్।
యువాచసుందరశ్శూరో నిరోగోబలవాన్భవే
త్॥ ౩౪॥ సప్తద్వీపాంవసుమతీం భుంక్తేనిష్కం
టకంయది। సఃప్రోక్తోమానుషానంద స్తస్మాచ్ఛ
తగుణోమతః॥ ౩౫॥ మనుష్యస్తపసాయస్తు గం
ధర్వోజాయతేసతు। తస్మాచ్ఛతాగుణానందో
గంధర్వస్యనసంశయః॥ ౩౬॥

కంఠుం కిట్లనియె.

తా॥ ఓరామచంద్రా! నరుండు పూర్వార్జితసుకృత విద్యాకర్మఫలంబున యౌవనంబుగలిగి సుందరరూపధారియై శూరుండై నిరోగుండై యుండు సప్తద్వీపంబుల నిష్కంటకంబుగా నేలి చున్న, మానుషానందంబది దానికన్న నూరంతలధికంబు మనుజుండు తపంబుచే గంధర్వుండగుట వానికన్న నధికంబు ఇందుకు సందియంబులేదు.

శ్లో॥ ఏవంశతగుణో దేవ ఉత్తరోత్తరతోభవేత్।
పితౄణాం చిరలోకానా మాజానసురసంప
దాం॥ ౩౭॥ దేవతానామథేంద్రస్య గుణస్తద్వ
త్ప్రజాయతే। బ్రహ్మణశ్చైవమానందః పురస్తా
దుత్తరోత్తరః॥ ౩౮॥ జ్ఞానాధిక్యాత్సుఖాధిక్యం
నాన్యదస్తిసురాలయె। శ్రోత్రియోవృజినోకామ
హతోయశ్చద్విజోభవేత్॥ ౩౯॥ తస్యాప్యేవం
సమాఖ్యాత ఆనందశ్చోత్తరోత్తరః। ఆత్మజ్ఞా
నాత్పరంనాస్తి తస్మాద్దశరథాత్మజ॥ ౪౦॥ బ్రహ్మ
ణఃకర్మభిర్నైవ వర్ధతేనైవహీయతే। నలిప్య
తేపాపకేన కర్మణోజ్ఞానతాస్వతః॥ ౪౧॥ తస్మా
త్సర్వాధికోవిప్రో జ్ఞానవానేవజాయతే। జ్ఞా
త్వాయఃకురుతేకర్మ తస్యాక్షయ ఫలంభవే
త్॥ ౪౨॥

తా॥ ఇట్లొకటికన్న నొకటి యతిశయంబగు పితృలోక సుఖంబులనొంది పిమ్మట సురలోకసుఖంబులనుభవించి ఇంద్రసుఖంబులంబొంది బ్రహ్మసుఖప్రాప్తినొందు జ్ఞానాధిక్యంబున సుఖాధిక్యంబుగలుగు మరియొకటిలేదు. శ్రోత్రియుండు కామాసక్తింబొందనేని పాపంబునొందు. గావున నిదియెఱింగి యుత్తరోత్తరానందంబులం బొందవలయు. ఆత్మజ్ఞానంబుకన్న మరియొకటిలేదు. బ్రహ్మకర్మంబుల పాపంబులంబొందదు, గాన బ్రాహ్మణుండు జ్ఞానియయ్యెనేని సర్వాధికుండగు జ్ఞానంబున కర్మంబులాచరించిన అక్షయఫలంబబ్బు.

శ్లో॥ యత్ఫలం లభతేమర్త్యః కోటిబ్రాహ్మణభోజ
నైః । తత్ఫలంసమవాప్నోతి జ్ఞానినం యస్తుభో
జయేత్ ॥ ౪౩॥ జ్ఞానినోభ్యాదియ్యతేయత్ప తతోకో
టిగుణితంభవేత్ । జ్ఞానవంతంద్విజంయస్తు ద్వే
షత్యేవనరాధమః॥ ౪౪॥ సశుష్యమాణోమ్రియ
తే యస్మాదీశ్వరఎవసః॥ ౪౫॥ ఉపాసకోనయా
త్యేవ యస్మాత్పునరధోగతిం । ఉపాసనపరో
భూత్వా తస్మాదాస్వసుఖీభవాన్॥ ౪౫॥

తా॥ నరుండు కోటిబ్రాహ్మణభోజనంబు గావించినం గలుగుఫలంబొక జ్ఞానవంతున కన్నంబిడినఁగల్గు బహుజ్ఞానులకన్నంబిడినదానికన్న కోటిగుణంబుగల్గు. యేనరుండైన జ్ఞానికపకారంబుజేయునాతం డెంతయధికుండైనను శుష్కకంఠుండై మృతిం బొందు ఉపాసకుం డధోగతి నెన్నఁడును బొందంజాలఁడు గావున, నీవును ఉపాసకుండవై సుఖివగుమని శివుండు రామునకుంజెప్పెను.

ఇతి శ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగ
శాస్త్రే శివరాఘవసంవాదే—ఉపాసనమాహా
త్మ్యం నామైకాదశోధ్యాయః.

ఇది పద్మపురాణంబున శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు పరబ్రహ్మ
విద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబునశివరాఘవసం
వాదరూపంబైన ఉపాసన మాహాత్మ్యం బను పదు
నొకండవ యధ్యాయము ముగిసెను.



శ్రీరామ ఉవాచ

శ్లో॥ భగవన్ దేవదేవేశ న హేశ్వర। ఉపా
సనవిధిం బ్రూహి దేశం ॥ ౧॥
లింగాని నియమాం శ్చైవ మయి తేనుగ్రహో
యది॥ ౧౫॥

తా॥ శ్రీరాముండు చెప్పుచున్నాఁడు ఓదేవదేవా ఓమహేశా నీకనేకవందనములు జేసెద ఉపాసనవిధి దెలుపుము దానికి దేశకాలంబుల లక్షణంబు నియమంబుల ననుగ్రహం బున నెఱుంగింపుమనిన,

శ్రీభగవానువాచ.

శ్లో॥ శ్రుణురాజన్ప్రవక్ష్యామి దేశంకాలముపాసనే॥
౨॥ సర్వాకారోహమేవైక స్సచ్చిదానందవిగ్ర
హః । మదంశేనపరిచ్ఛిన్నా దేవాస్సర్వేదివౌ
కసః॥ ౩॥ యేప్యన్యదేవతాభక్తా యజంతేశ్రద్ధ
యాన్వితాః । తేపిమామేవరాజేంద్ర యజంత్య
విధిపూర్వకం॥ ౪॥ యస్మాత్సర్వమిదంవిశ్వం మ
త్తోనవ్యతిరిచ్యతే । సర్వక్రియాణాంభోక్తాహం
సర్వస్యాహంఫలప్రదః॥ ౫॥ యేనాకారేణయే
మర్త్యా మామేవైకముపాసతే । తేనాకారే
ణతేభ్యోహం ప్రసన్నోవాంఛితందదే॥

సదాశివుండిట్లనియె.

తా॥ ఓ రామచంద్రా! ఉపాసనంబునకు దేశకాలంబు లెఱుంగించెద వినుము. నే సర్వాకారుండ సచ్చిదానందవిగ్రహుండ సకలదేవతలును నా యంశభవులుగా నెఱుంగుము. యేనరులైన యితరదేవతల నారాధించిరేనియు వారలునన్నుంబూజించినవారలే సర్వవిశ్వంబును నాయంశంబు నన్ను

విడిచి మరియొకటిలేదు. నేసర్వక్రియాభోక్తనై సర్వఫలప్రదాతనైయుందు నరులు యేరూపంబున బూజించిన నారూపంబుచే వారలకు ప్రసన్నుండనై వాంఛితంబొసంగుదు.

శ్లో॥ విధినావిధినావాపి భక్త్యాయెమాముపాసతే।
తేభ్యఃఫలంప్రయచ్ఛామి ప్రసన్నోహంనసం
శయః॥ ౮॥

తా॥ విధిపూర్వకంబుగానైన అట్లులేకనైన నన్ను పూజించువారలకే ప్రసన్నుండనై ఫలంబొసంగుదు సందియంబులేదు.

శ్లో॥ అపిచెత్సుదురాచారో భజతేమామనన్యభాక్।
సాధురేవసమంతవ్య స్సమ్యగ్వ్యవసితోహిసః॥
౯॥ స్వజీవత్వేనయోవేత్తి మామ్మేవైకమనన్య
ధీః। తంనస్పృశంతిపాపాని బ్రహ్మహత్యాదికా
న్యపి॥ ౯॥

తా॥ దురాచారుండైనను నన్ను భజించెనేని యాతండుసజ్జనుండేయని తెలియుము. యేనరుండైన సర్వజీవగతుండనైయున్న నన్నెఱుంగు వానిని బ్రహ్మహత్యాది పాపంబులుగూడ లేవు.

శ్లో॥ ఉపాసావిధయస్తత్ర చత్వారస్సముదాహృతాః।
సంపదారోపసంసర్గా ధ్యాసా ఇతిమనీషిభిః॥
౧౦॥ అల్పస్యచాధికత్వేన గుణయోగాద్విచింత
నం। అనంతంవైమనఇతి సంపద్విధిరుదీరితః॥
౧౧॥ విధినారోప్యయావచ్ఛ సఆరోపఃప్రకీర్తి
తః। యద్వదోంకారఉద్గీథ ముపాసీతేత్యుదా
హృతః॥ ౧౨॥ ఆరోపోబుద్ధిపూర్వేణ యఉపా
సావిధిశ్చసః। యోషిత్యగ్నిమతిర్యద్వ ద్ధ్యాస
స్సఉదాహృతః॥ ౧౩॥ క్రియాయోగేనచోపాసా
విధిస్సంసర్గఉచ్యతే॥

(vide Sankara, on Br. S. I-1-4)

తా॥ సంపత్తు, ఆరోపము, సంసర్గము, అధ్యాసము అని యుపాసనవిధులు నాలువిధంబులు. అల్పంబు నధికంబుగా మనంబున నెంచుట సంపద్విధిగా జెప్పంబడు. విధిపూర్వకంబుగాజేయుట ఆరోపంబు అది ఓంకారంబును బుద్ధిపూర్వకంబుగా నుపాసింపవలయు. అగ్నిస్త్రీలను పూర్వకంబుగా నుపాసించుట అధ్యాసంబండ్రు క్రియాయుక్తంబుగా నుపాసించుట సంసర్గంబండ్రు.

శ్లో॥ సంహృత్యవాయుఃప్రళయె భూతాన్యేకోవసీదతి॥
౧౪॥ ఉపసంయమ్యబుధ్యాయో పాసనందేవ
తాత్మనా। తదుపాసనమంతస్స్యా త్తద్బహిస్సం
పదాదయః॥ ౧౫॥ జ్ఞానాంతరానంతరిత సజాతి
జ్ఞానసంతతేః। సంపన్నదేవతాత్మత్వ ముపాస
నముదీరితం॥౧౬॥సంపదాదిషుబాహ్యేషు దృఢ
బుద్ధిరుపాసనం। ఉపాసనమితిప్రోక్తం తదంగాని
బ్రువెశ్రుణు॥ ౧౭॥ తీర్థక్షేత్రాదిగమన శ్రద్ధాం
తత్రపరిత్యజేత్। స్వచిత్తైకాగ్రతాయత్ర తత్రా
సీతసుఖంద్విజః॥ ౧౮॥ కంబళేమృదుతల్పేవా
వ్యాఘ్రచర్మణివాస్థితః। వివిక్తదెశేనియత స్స
మగ్రీవాశిరస్తనుః॥ ౧౯॥ అత్యాశ్రమస్థస్సకలా
నీంద్రియాణినిరుధ్యచ। భక్త్యాథస్వగురూన్న
త్వా యోగంవిద్వాన్ప్రయోజయేత్॥ ౨౦॥

తా॥ ప్రళయంబుగా వాయువులనణంచి సకలభూతసంయమనంబుజేసి సకలదేవతల నేకరూపంబుగా నుపాసించుట అంతరుపాసనంబు బహిఃప్రదేశంబుల నుపాసించుట సంపదాద్యుపాసనంబులు జ్ఞానంబుచే సకలభూతంబుల నేకంబుగానెంచుట సాంతరంబండ్రు. బాహ్యప్రదేశంబులదృఢబుద్ధియై నుపాసించుట సంపదాదులండ్రు, వానిలక్షణంబుల నెఱింగించెద వినుము. తీర్థక్షేత్రాదుల శ్రద్ధమాని ఏకాగ్రచిత్తుండై యెచ్చటనైన కంబళి

మీదనైన మృదుతల్పంబుపైనైన వ్యాఘ్రాజినంబుననైన కూర్చుండి వివిక్త దేశంబున శిరంబును గ్రీవంబును దేహంబును సమంబులుగాఁజేసి ఆత్మాశ్రితుండై ఇంద్రియంబుల నిరోధించి భక్తిచేఁ గురువులకుఁ జొక్కి యోగంబభ్యసింపవలయు.

శ్లో॥ యస్తువిజ్ఞానవాన్భవతి యుక్తేనమనసా సదా ।
తస్యేంద్రియాణి వశ్యాని సదశ్వాఇవసారథేః॥
౨౧॥ యస్త్వవిజ్ఞానవాన్భవత్యయుక్తమనసా
సదా । తస్యేంద్రియాణ్యవశ్యాని దుష్టాశ్వాఇ
వసారథేః॥ ౨౨॥ యస్తువిజ్ఞానవాన్భవతి అమన
స్కస్సదాశుచిః । సతుతత్పదమాప్నోతి యస్మా
ద్భూయోనజాయతే॥ ౨౩॥

తా॥ విజ్ఞానంబుగలవానికి ఇంద్రియంబులు సదశ్వంబులుసారథికివశ్యంబులగునట్లు స్వాధీనంబులగు. యెవఁడైన జ్ఞానహీనుండైమనోనిగ్రహంబు లేకనుండు నాతనికింద్రియంబులు దుష్టాశ్వంబులు సారథికింబోలె వశ్యంబులుగావు. యెవ్వఁడైన జ్ఞానంబుచే అమనస్కుండు శుచియునగు నాతండు జన్మంబులేని పదంబునొందు.

శ్లో॥ విజ్ఞానసారథిర్యస్తు మనఃప్రగ్రహఎవచ । సోధ్వ
నఃపారమాప్నోతి మమైవపరమంపదం॥ ౨౪॥

తా॥ యెవనికి విజ్ఞానంబు సారథియు మనంబు పగ్గంబుగానుండు నతండు పరమపదంబుఁజేరు.

శ్లో॥ హృత్పుండరీకంవిరజం విశుద్ధంవిశదంసదా । వి
శోధకంవిచింత్యాత్ర ధ్యాయేన్మాం పరమేశ్వరం॥
౨౫॥ అచింత్యరూపమవ్యక్త మనంతమమృతం
శివం । ఆదిమధ్యాంతరహితం ప్రశాంతంబ్రహ్మ
కారణం॥ ౨౬॥ ఏవంవిభుంచిదానంద మరూ
పమజమద్భుతం । శుద్ధస్ఫటికసంకాశ ముమా
దేహార్ధధారిణం॥ ౨౭॥ వ్యాఘ్రచర్మాంబరధరం

నీలకంఠంత్రిలోచనం । జటాధరంచంద్రమౌళిం
నాగయజ్ఞోపవీతినం॥ ౨౮॥

తా॥ హృత్పుండరీకవాసియు విశుద్ధుండును విశదుండునుపరమేశ్వరుండును అచింత్యరూపియు అనంతుండమృతుండు శివుం డాదిమధ్యాంతరహితుండు ప్రశాంతుండు బ్రహ్మకారణుండును, విభుండును చిత్స్వరూపియు ఆనందమయుం డద్భుతుండును శుద్ధస్ఫటికసదృశదేహుండు ఉమాదేహార్ధధారియు వ్యాఘ్రచర్మవసనుండును నీలకంఠుండును త్రిలోచనుండును జటాధారియు చంద్రమౌళియు సర్పంబుల ధరించినవాడును,

శ్లో॥ వ్యాఘ్రచర్మోత్తరీయంచ వరేణ్యమభయప్రదం।
పరాభ్యామూర్ధ్వహస్తాభ్యాం బిభ్రాణంపర
శుంమృగం। ౨౯॥ కోటిమధ్యాహ్నసూర్యాభం
చంద్రకోటిసుశీతలం । చంద్రసూర్యాగ్నినయ
నం స్మేరవక్త్రసరోరుహం॥ ౩౦॥ భూతిభూషిత
సర్వాంగం సర్వాభరణభూషితం । ఏవమా
మరణింకృత్వా ప్రణవంచోత్తరారణిం । జ్ఞాన
నిర్మథనాభ్యాసాత్సాక్షాత్పశ్యతిమాంజనః॥ ౩౧॥

తా॥ వరేణ్యుండభయప్రదాతయు, పరశుమృగధారియు, కోటిసూర్యప్రకాశుండును, చంద్రకోటి శీతలుండును, చంద్రసూర్యాగ్ని నేత్రుండును, స్మేరవక్త్రారవిందుండును, భూతిభూషిత సర్వాంగుండును, సకలభూషణధారియునై ప్రకాశించు నన్నరణింగాఁజేసి ప్రణవం బుత్తరారణింగాభావించి జ్ఞానంబుచే మథనంబు గావించి జనుండు నన్నుఁగాంచు.

శ్లో॥ వేదవాక్యైకలభ్యోహం నశాస్త్రైర్నాపిచేతసా।
ధ్యానేనవృణుతేయోమాం సర్వదాహంవృణో
మితాం॥ ౩౨॥

తా॥ వేదవాక్యంబులచే లభ్యుండఁగాని శాస్త్రంబులకు మనంబునకు గోచరుండఁ యెవరును నన్నుధ్యానించుచుందురో వారికినే గానంబడుదు.

శ్లో॥ నావిరక్తోదుశ్చరితో నాశాంతో నాసమీహితః।
నాశాంతమానసోవాపి ప్రజ్ఞానేనలభేతమాం ॥
జాగ్రత్స్వప్నసుషుప్త్యాది ప్రపంచోయః ప్రకాశ
తే।తద్బ్రహ్మాహమితిజ్ఞాత్వాసర్వబంధైః ప్రముచ్యతే॥ ౩౪॥

తా॥ విరక్తింబొందక దుశ్చరితుండై శాంతిలేకయున్నవాఁడైన జ్ఞానంబు చెనన్నుఁబొందు నరుండు జాగ్రత్స్వప్న సుషుప్త్యాదులంగూడియున్న ప్రపంచంబెల్ల నారూపంబని యెఱింగనేని సకలబంధవిముక్తుండగు.

శ్లో॥ త్రిషుధామసుయద్భోజ్యం భోక్తాభోగశ్చయద్భ
వేత్॥ ౩౫॥ తేభ్యోవిలక్షణస్సాక్షీ చిన్మాత్రో
హంసదాశివః॥ ౩౫॥

తా॥ భోజ్యంబులు భోక్తయు భోగంబును మొదలగువానికి విలక్షణుండై సాక్షినై చిన్మాత్రుండనై శివస్వరూపుండనైయుందు.

శ్లో॥ ఏకోదేవస్సర్వభూతేషు గూఢస్సర్వవ్యాపీసర్వ
భూతాంతరాత్మా। సర్వాధ్యక్షస్సర్వభూతాధి
వాసస్సాక్షీచేతాః కేవలో నిర్గుణోహం॥ ౩౬॥
ఏకోదేవః సర్వభూతాం తరాత్మాఏకంబీజం బ
హుధాయఃకరోతి। తంమాంనిత్యం యేనుప
శ్యంతి ధీరాస్తేషాం శాంతిశ్శాశ్వతీనేతరేషాం
౩౭॥ అగ్నిర్యథైకోభువనం ప్రవిష్టోరూపంరూ
పం ప్రతిరూపోబభూవ। ఏకస్తథాసర్వభూతాం
తరాత్మానలిప్యతే లోకదుఃఖేనబాహ్యః ॥౩౮॥

తా॥ నేనొకండ సకలభూతనివాసినై గూఢుండనై సర్వవ్యాపకుండనై సర్వాధ్యక్షుండనై సర్వసాక్షినై నిర్గుణుండనైయుందు బీజం బొకటియయ్యును అనేకవిధంబులై వెలయునట్లు నేనొకండ సకలభూతరూపంబుల నొందుదు శాశ్వతుండనైన నన్నెఱుంగువారికిశాంతిగలుగునితరులకుంగలగదు అగ్ని యొకటియైనను సకలలోకంబుల బహురూపంబు లొందునట్లు నేనొకండనైయును సకలభూతరూపధారినై లోకదుఃఖ బాహ్యుండనగుదు.

శ్లో॥ వేదాహమేతం పురుషం మహాంత మాదిత్యవర్ణంతమ
సఃపరస్తాత్। సఏవంవిద్వానమృతోత్రభూయో
నాన్యఃపంథాఅయనాయవిద్యతే। ౩౯॥

తా॥ ఏకరూపుండైన మహాపురుషుండ ఆదిత్యరూపుండ తమఃపరుండనైన నన్నెఱుంగువాఁడు అమృతత్వంబునొందు మఱియొకమార్గంబులేదు.

శ్లో॥ హైరణ్యగర్భంవిదధాతిపూర్వం వేదాంశ్చతస్మై
ప్రహిణోమియోహం। తందేవమాద్యం పురు
షంపురాణంనిశ్చిత్యమాంమృత్యుముఖాత్ప్రము
చ్యతే॥ ౪౦॥ ఏవంశాంత్యాదియుక్తస్సన్వేత్తి
మాం మత్పరస్తుయః। నిర్ముక్త దుఃఖసంతాన
స్సాంతేమయ్యేవలీయతే॥ ౪౧॥

తా॥ నే పూర్వంబున నలువను సృజించి వానికి వేదంబుల నొసంగితి. ఆద్యుండపురాణపురుషుండనైన నన్నెఱుంగువాఁడు మృత్యుభయంబునొందఁడు యేనరుండైన శాంతినొంది నన్నెఱుంగువాఁడు సకల దుఃఖంబులవాసి యంతంబున నన్నుఁజేరునని శివుండు శ్రీరామున కెఱింగించెను.

ఇతి శ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగ
శాస్త్రే శివరాఘవసంవాదే ఉపాసనవిధి
ర్నామ ద్వాదశోధ్యాయః.

ఇది పద్మపురాణంబున శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు పరబ్రహ్మ
విద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున శివరాఘవ
సంవాద రూపంబైన ఉపాసన విధియను పండ్రెం
డవయధ్యాయము ముగిసెను.

త్రయోదశోధ్యాయః.

శ్లో॥ ఏవం శ్రుత్వా కౌసలేయ స్తుష్టో మతిమతాం వరః।
పప్రచ్ఛ గిరిజాకాంతం సుభగం ముక్తిలక్షణం॥ ౧॥

తా॥ బుద్ధిమంతుండైన శ్రీరామచంద్రుండు ప్రీతుంపొసుచు పార్వతీనాయకుండైన పరమేశ్వరుని ముక్తిలక్షణం బడుగుచున్నాడు.

శ్రీరామ ఉవాచ.

శ్లో॥ భగవన్కరుణావిష్ట హృదయత్వం ప్రసీద మె।
స్వరూపలక్షణం ముక్తేః ప్రబ్రూహి పరమేశ్వర॥ ౨॥

తా॥ ఓ దేవదేవా కరుణామయహృదయా ముక్తిలక్షణం బెట్లు దాని నెరుంగింపుమనిన సదాశివుండు చెప్పుచున్నాడు.

శ్రీ భగవానువాచ.

శ్లో॥ సాలోక్యం చాపి సారూప్యం సార్ష్టిం సాయుజ్య
మేవ చ। కైవల్యం చేతి తాం విద్ధి ముక్తిం రాఘవ
పంచధా॥ ౩॥

తా॥ ఓ రామచంద్రా వినుము సాలోక్యంబు సారూప్యంబు సార్ష్టియు సాయుజ్యంబు కైవల్యంబు అని ముక్తి యైదు విధంబులు.

శ్లో॥ మాం పూజయతి నిష్కామ స్సర్వదాజ్ఞానవర్జి
తః। స మే లోకం సమాసాద్య భుంక్తే భోగాన్య
థేప్సితాన్॥ ౪॥ జ్ఞాత్వా మాం పూజయేద్యస్తు
సర్వకామవివర్జితః। మయా సమానరూపస్స న్మ
మలోకే మహీయతే॥ ౫॥

తా॥ ఏనరుండైన కామంబులేక అజ్ఞానంబు విడిచి నన్నుం బూజించునతండు నాలోకంబుజేరి తాగోరిన భోగంబుల ననుభవించు. ఏనరుండైన నన్నెరింగి కామంబుల విడిచి పూజించునో యాతండు నాలోకంబున నాస్వరూపంబునొంది విహరించు.

శ్లో॥ ఇష్టాపూర్తాని కర్మాణి మత్ప్రీత్యై కురుతే తు యః।
యత్కరోతి యదశ్నాతి యజ్జుహోతి దదాతి య
త్। ౬। యత్తపస్యతి తత్సర్వం యః కరోతి మదర్ప
ణం। మల్లోకే స శ్రియం భుంక్తే మత్తుల్య
ప్రాభవం భజేత్। ౭।

తా॥ ఏనరుండైన నాప్రీతికై ఇష్టాపూర్తాది కర్మంబుల మరియు నేయే కర్మంబుల నేయే హోమంబుల దానంబుల తపంబుల మదర్పణంబుగాఁ జేయు నాతండు మదీయలోకంబున నాతో సమానుండై సకలభోగంబు లనుభవించు.

శ్లో॥ యస్తు శాంతో వ్యాదియుక్తః స్వ మాత్మాన మాత్మనా
పశ్యతి। స జాయతే పరం జ్యోతి రద్వైతం బ్రహ్మ
కేవలం। ౮। సర్వధర్మవిహీనంచ తస్మాద్వాచా
మగోచరం। సజాతీయవిజాతీయ పదార్థానా
మసంభవాత్॥ ౯॥ అతస్తద్వ్యతిరిక్తానామద్వై
తమితి సంజ్ఞితం। మత్స్వరూపమిదం రామ శుద్ధం
యదభిధీయతే॥ ౧౦॥ మయ్యేవ దృశ్యతే సర్వం
జగత్థ్సావరజంగమం। వ్యోమ్ని గంధర్వనగరం
యథాదృష్టం న దృశ్యతే॥ ౧౧॥ అనాద్యవిద్యయా
విశ్వం సర్వం మయ్యేవ కల్ప్యతే। నివర్తతే తు మ
య్యేవ మయ్యేవేదం విలీయతే॥ ౧౨॥

తా॥ ఏనరుండైన శాంతినొంది ఆత్మరూపుండై నన్నెఱుంగునో యతండు పరంజ్యోతియై యద్వైతంబైన బ్రహ్మంజేరు, సర్వధర్మంబులులేక వాక్కులకగోచరుండనై సజాతి విజాతులులేక నేనుండుగాన నద్వైతరూపుండ ఇట్టి నారూపంబు పరిశుద్ధంబై యుండు స్థావరజంగమాత్మకంబులైన జగంబులెల్ల నాకాశంబుననుండు గంధర్వలోకంబునుంబోలె అవిద్యాయుక్తంబై నాయందనుండు వృద్ధినొందు లీనంబులునగు.

శ్లో॥ మమ స్వరూపజ్ఞానేన యదావిద్యా ప్రణశ్యతి। త
దైక ఏవ వర్తేహం మనోవాచామగోచరః॥ ౧౩॥

తదైవపరమానందః స్వప్రకాశశ్చిదాత్మకః । స
కాలఃపంచభూతాని నదిశోవిదిశశ్చన॥ ౧౪॥
మదన్యంనాస్తియత్కించిత్తదావర్తేహమేవవా।
౧౫॥ నసంధృశేతిష్ఠతిమే స్వరూపంనచక్షుసా
పశ్యతిమాంతుకశ్చిత్ । హృదామనీషామనసా
భిక్లృప్తంయేమాంవిదుస్తే.హ్యమృతాభవంతి॥౧౬॥

తా॥ నాస్వరూపజ్ఞానంబు గలవానికి ఏకరూపుండనై వాగగోచరుండనై పరమానందరూపుండనై స్వప్రకాశుండ చిదాత్మకుండనై యుండు, కాలంబు పంచభూతంబులు దిక్కులు విదిక్కులు ఇవియెల్ల నాకన్యంబులుగావు నీనయందును నారూపంబును కనులజూడనేరండు, మనంబున బుద్ధిచే నన్నెఱుంగువారల మృతరూపులగుదురు అనిన,

శ్రీరామ ఉవాచ.

శ్లో॥ కథంభగవతోజ్ఞానంశుద్ధంమర్త్యస్యజాయతే।త
త్రోపాయంహరబ్రూహిమయితేనుగ్రహోయది॥౧౭॥

శ్రీరాముం డిట్లనియె.

తా॥ ఓమహాత్మా నాయందు నీకనుగ్రహంబుగలదేని మనుజుండెట్లు శుద్ధజ్ఞానంబునొందు, దానికిందగు నుపాయం బెఱింగింపుమనిన.

శ్రీ భగవానువాచ.

శ్లో॥ విరజ్యసర్వభూతేభ్యఆవిరించిపదాదపి। ఘృణాం
వితత్యసర్వస్మిన్ పుత్రమిత్రాదికేష్వపి॥ ౧౮॥
శ్రద్ధాళుర్ముక్తిమార్గేణ వేదాంతజ్ఞానలిప్సయా ।
ఉపాయనకరోభూత్వా గురుంబ్రహ్మవిదంవ్రజే
త్ ॥ ౧౯॥ సేవాభిఃపరితోష్యైనం చిరకాలం
సమాహితః। సర్వవేదాంతవాక్యార్థాం చ్ఛృణు
యాత్సుసమాహితః। సర్వవేదాంతవాక్యానాం
మయితాత్పర్యనిశ్చయః॥ ౨౦॥ శ్రవణంనామ

తత్సాహాయ్యస్సర్వస్వైర్బ్రహ్మవాదిభిః । లోహమ
ణ్యాదిదృష్టాంతైర్యుక్తిభిర్యద్విచింతనం॥ ౨౧॥
తదేవమననంప్రాహుర్వాక్యార్థస్యోపబృంహ
ణం। నిర్మమోనిరహంకారస్సర్వసంగవివర్జి
తః॥ ౨౨॥ సదాశాంత్యాదియుక్తస్సన్నాత్మ
న్యాత్మానమీక్షతే। యత్సదాధ్యానయోగేన
తన్నిధిధ్యాసనంమతం॥ ౨౩॥

సదాశివుం డిట్లనియె.

తా॥ ఓ రామచంద్రా! నరుండు విరక్తుండై బ్రహ్మాది సకలభూతంబులయందు దయగలిగి, పుత్రమిత్రాదులవిడిచి శ్రద్ధగలిగి వేదాంతజ్ఞానంబుగోరి ఉపాయనంబుగొని బ్రహ్మవేత్తయైన గురుంజేరి వానిపరిచర్యల సంతుష్టుంగావించి సమాహితుండై చిరకాలంబుండి సర్వవేదవాక్యార్థం బాతనిచే వినవలయు అదివినుట శ్రవణంబనంబరగు అట్లు వినువారలు బ్రహ్మవాదులు లోహమణ్యాది దృష్టాంతయుక్తుల చింతించుట మననంబండ్రు, వాక్యార్థంబులవిని నిర్మోహుండై నిరహంకారుండై సర్వసంగంబుల విడిచి శాంతిగలిగి, ధ్యానయోగంబున నాత్మంగాంచుట నిధిధ్యాసనంబండ్రు.

శ్లో॥ సర్వకర్మక్షయవశాత్సాక్షాత్కారోపిచాత్మనః।
కస్యచిజ్జాయతేశీఘ్రంచిరకాలేనకస్యచిత్ ॥ ౨౪॥

తా॥ సర్వకర్మక్షయంబుచే గొందఱికి శీఘ్రంబుననే ముక్తిగలుగు గొందఱికి చిరకాలంబునంగల్గు.

శ్లో॥ కూటస్థానిచకర్మాణి కోటిజన్మార్జితాన్యపి । జ్ఞానే
నైవవినశ్యంతి నతుకర్మాయుతైరపి॥ ౨౫॥ జ్ఞా
నాదూర్ధ్వం చయత్కించిత్పుణ్యంవాపాపమే
వవా । క్రియతేబహువాస్వల్పం నతేనాయంవి
లిప్యతే॥ ౨౬॥ శరీరారంభకంయత్తు ప్రారబ్ధం
కర్మతన్మతం । తద్భోగేనైవనష్టంస్యా న్నతుజ్ఞా
నేననశ్యతి॥ ౨౭॥

తా॥ కోటిజన్మార్జితంబులైన కూటస్థకర్మంబు లెన్ని సంకర్మంబులజేసి ననుంబోవు. అవి జ్ఞానంబున నశించును జ్ఞానంబుకన్న పుణ్యపాపంబులు ఎన్ని జేసినను వానిచే విలీనుండుగాడు శరీరారంభకంబైన ప్రారబ్ధకర్మంబు అనుభవించినంగాని జ్ఞానంబు చేతను నశించదు.

శ్లో॥ నిర్మోహో నిరహంకారో నిర్లేపస్సంగవర్జితః।
సర్వభూతేషుచాత్మానం సర్వభూతానిచాత్మని॥
౨౯॥ యఃపశ్యన్ సంచరత్యేష జీవన్ముక్తోభిధీయ
తే। అహినిర్ల్వయనీయద్వద్ద్రష్టుస్సర్పమతిప్రదా॥
౩౦॥ తస్యాపినాంతరంకించి త్తద్వద్ద్రష్టురయం
జనః। యదాసర్వేప్రముచ్యంతే కామాయేస్య
హృదిస్థితాః॥ ౩౦॥ అథమర్త్యోమృతోభవ త్య
త్రబ్రహ్మసమశ్నుతె। యదాసర్వేప్రభిద్యంతే
హృదయస్యేవగ్రంథయః॥ ౩౧॥ అథమర్త్యో
మృతోభవ త్యేతావదనుశాసనం। మోక్షస్య
నహివాసోస్తి నగ్రామాంతరమేవవా॥ ౩౨॥ అ
జ్ఞానహృదయగ్రంథేర్నాశో మోక్షఇతిస్మృతః।
వృక్షాగ్రాచ్చ్యుతపాదో యస్సర్వ్వోదైవపతత్యధః॥
౩౩॥ తద్వత్ జ్ఞానవతో ముక్తిర్జాయతేనిశ్చయా
పితు। తీర్థేచండాలగేహేవా యదివానష్టచేత
నః॥ ౩౪॥ పరిత్యజన్ స్వకం దేహం జ్ఞానాదేవవి
ముచ్యతే। సంవిదాయేనకేనాశ్నన్ భక్ష్యంవా
భక్ష్యమేవవా॥ ౩౫॥ శయానోయత్రకుత్రాపి
సర్వాత్మాపివిముచ్యతే। క్షీరాదుద్ధృతమాజ్యం
యత్క్షిప్తంపయసియత్పునః॥ ౩౬॥ నతేన నైక
తామేతి సంసారీజ్ఞానవాం స్తథా॥ ౩౭॥ నిత్యం
౧౪ పఠతియోధ్యాయ మిమంరామశృణోతివా। స

ముచ్యతే దేహబంధా దనాయాసేనరాఘవ॥
౩౮॥ అతస్త్వంయతచిత్తస్సన్ నిత్యంపఠమహీ
పతే। అనాయాసేన తేనైవ సర్వదా మోక్షమా
ప్స్యసి॥ ౩౯॥

తా॥ నిర్మోహుండు నిరహంకారుండై సర్వసంగంబులవిడిచి సర్వభూత వాసియై యెవ్వండు సంచరించు నాతండు జీవన్ముక్తుండనంబరగు సర్పంబు బు సవిడుచునట్లు నరుండు దనశరీరంబువిడుచు. ఏనరునికి కామంబులెల్లవిడు చునో అతండు మృతిలేక బ్రహ్మమయుండగు యెప్పుడు నరునకు మనంబున సకలసంశయంబులు నశించునో పిమ్మట నతండమృతుండై వెలయు. మోక్షం బునకు వాసంబు గ్రామంబేదియును లేదు. అజ్ఞానగ్రంథి నాశనంబే మో క్షంబంద్రు వృక్షాగ్రంబందుండి నేలంబడునట్లు అజ్ఞానంబువిడిచిన ముక్తిగ లుగు నిది నిశ్చయంబు సత్ క్షేత్రంబునంగాని చండాలునింటంగాని నరుండు జ్ఞానంబున దేహంబువిడిచెనేని ముక్తిం బొందు. నరుండు భక్ష్యంబైన నభ క్ష్యంబైన భుజించుచు, నెచ్చటనైన శయనించుచు జ్ఞానంబున ముక్తుండగు క్షీరంబందుండి ఉద్ధృతంబైన ఘృతంబు మరలదానింజేర నట్లు సంసారియు జ్ఞానవంతుండయ్యెని మరల సంసారిగాడు. ఓరామచంద్రా యేనరుండైన నీయధ్యాయంబును నిత్యంబుపఠించునో యతండు ముక్తుండగుగాన నీవును దీనింబఠింపుము. అనాయాసంబున మోక్షంబునొందెదవని సదాశివుండు శ్రీ రాముని కెఱింగించెను.

ఇతి శ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగ
శాస్త్రే శివరాఘవసంవాదే — మోక్షయోగో
నామ త్రయోదశోధ్యాయః.

ఇది పద్మపురాణంబున శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు
పరబ్రహ్మ విద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున
శివరాఘవ సంవాదరూపంబైన మోక్షయోగంబను
పదమూడవ యధ్యాయము ముగిసెను.



శ్రీరామ ఉవాచ.

శ్లో॥ భగవన్యదితేరూపం సచ్చిదానందవిగ్రహం । ని
ష్కళంనిష్క్రియంశాంతం నిరవద్యంనిరంజనం॥
౧॥ సర్వధర్మవిహీనంచ మనోవాచామగోచ
రం । సర్వవ్యాపినమాత్మానం క్షీరేసర్పిరివార్పి
తం॥ ౨॥ ఆత్మవిద్యాతపోమూలం తద్బ్రహ్మోప
నిషత్పరం । అమూర్తంసర్వభూతస్థం కార్యకా
రణకారణం॥ ౩॥ యత్తచ్చాదృశ్యమగ్రాహ్యం
తద్గ్రాహ్యంవాకథంభవేత్ । అత్రోపాయమ
జానానస్తేనఖిన్నోస్మిశంకర॥ ౪॥

శ్రీరాముండు చెప్పుచున్నాడు.

తా॥ ఓ దేవదేవా నీరూపంబు సచ్చిదానందమయంబు నిష్కళంబు నిష్క్రియంబు శాంతంబు నిరవద్యంబు నిరంజనంబు మనోవాగగోచరంబు సర్వవ్యాపియు ఆత్మరూపియునై క్షీరంబందున్న ఘృతంబుచందంబున ఆత్మవిద్యాతపోమూలంబై బ్రహ్మయు ఉపనిషత్పరంబు అమూర్తంబు పంచభూతస్థితంబు కార్యకారణంబు అదృశ్యంబు అగ్రాహ్యంబైయున్న దదియెట్లు గ్రాహ్యంబగు దానిఉపాయం బెఱుంగకనే ఖిన్నుండనైయున్నవాడ.

శ్రీభగవానువాచ.

శ్లో॥ శృణురామప్రవక్ష్యామి తత్రోపాయంమహాభు
జ । సగుణోపాసనాభిస్తు చిత్తైకాగ్ర్యంవిధాయ
చ॥ ౫॥ స్థూలారుంధతికన్యాయా స్తత్రచిత్తం
ప్రవర్తయేత్ । అస్మిన్నన్నమయేపిండే స్థూలదే
హేతనూభృతాం॥ ౬॥ జన్మవ్యాధిజరామృత్యు

నిలయేవర్తతేదృఢా । ఆత్మబుద్ధిరహంమానా
త్కదాచిన్నైవహీయతే॥ ౭॥ ఆత్మానజాయతే
నిత్యో మ్రియతేవాకథంచన । నజాయతేఽస్తి
విపరిణమతేవర్ధతేఽపిచ॥ ౮॥ క్షీయతేనశ్యతీత్యే
తే షడ్భావావపుషఃస్మృతాః । ఆత్మనోనవికా
రిత్వం ఘటస్థనభసోయథా॥ ౯॥

ఈశ్వరుండు చెప్పుచున్నాడు.

తా॥ ఓరామచంద్రా వినుము దానికిందగునుపాయం బెఱుంగించెద సగుణోపాసనాదుల మనం బేకాగ్రంబుగాఁజేసి స్థూలంబైన యరుంధతీకన్యయందు మనంబు ప్రవర్తింపంజేసి అన్నమయపిండంబున జన్మమృత్యుజరావ్యాధినిలయంబైన దేహంబునందు బుద్ధి అహంకారంబుచే లీనంబగుపరమాత్మ యెన్నటికి నశించదు జాతంబునుగాదు పరిణమింపదు వృద్ధినొందదు. శరీరభావంబులాఱును వృద్ధింబొందు నశించు ఆత్మకు, ఘటస్థితంబైన యాకాశంబునకుంబోలె వికారంబులులేవు.

శ్లో॥ నేదమాత్మావపుస్తస్మా దితిసంచింతయేద్బుధః ।
మూషానిక్షిప్తహేమాంభః కోశఃప్రాణమయో
ఽత్రతు॥ ౧౦॥ వర్తతేంతరతోదేహే బద్ధఃప్రాణా
దివాయుభిః । కర్మేంద్రియైస్సమాయుక్త శ్చల
నాది క్రియాత్మకః॥ ౧౧॥ క్షుత్పిపాసాపరోభూ
త్వా నాయమాత్మాజరోయతః। చిద్రూపఆత్మా
యేనైవ సందేహమభిపశ్యతి ॥ ౧౨ ॥ ఆత్మైవా
హంపరంబ్రహ్మ నిర్లేపస్సుఖనీరధిః । నతదశ్నాతి
కించైనం నతదశ్నాతికశ్చన॥ ౧౩॥

తా॥ పండితుండీశరీరం బాత్మగాదనిదలంచు మూషాక్షిప్తంబైన స్వర్ణజలంబురీతి ప్రాణకోశంబు ప్రాణాదివాయువులంగూడి దేహంబునసుండుచు కర్మేంద్రియంబులతోఁగూడి చలనంబులఁజేయుచు క్షుత్పిపాసాయుతంబైయుం

డుయిది యాత్మగాదు. ఆత్మ చిద్రూపంబై దేహంబుననుండు. ఆత్మ పరబ్రహ్మరూపంబు నిర్లేపంబు సుఖసాగరంబైయుండు అదిదేనినిభుజించదు.

శ్లో॥ తత్రప్రాణమయేకోశేకోశోస్త్యేవంమనోమయః।
3 ససంకల్పవికల్పాత్మా బుద్ధీంద్రియసమాయుతః॥
౧౪॥ కామఃక్రోధస్తథాలోభో। మోహోమా
త్సర్యమేవచ। మదశ్చేత్యరిషడ్వర్గో మమతే
చ్ఛాదయోపిచ॥ ౧౫॥ మనోమయస్యకోశస్య
ధర్మాఏతేస్యురత్రతు॥ యాకర్మవిషయాబుద్ధి
4 ర్వేదశాస్త్రార్థనిశ్చితా॥ ౧౬॥ సాతుజ్ఞానేంద్రి
యైస్సార్థం విజ్ఞానమయకోశగా। ఇహకర్తృ
త్వాభిమానీచ సఏవతునసంశయః॥ ౧౭॥ ఇహా
ముత్రగతిస్తస్య సజీవోవ్యావహారికః। వ్యోమా
దేస్సాత్వికాంశే భ్యోజాయంతే చేంద్రియాణి
తు॥ ౧౮॥ వ్యోమ్నఃశ్రోత్రంభువోఘ్రాణం జ
లాజ్జిహ్వాపితేజసః। చక్షుర్వాయోస్త్వగుత్పన్నా
తేషాంభౌతికతాతతః॥ ౧౯॥ వ్యోమాదీనాం
సమస్తానాం సాత్వికాంశేభ్యఏవతు। జాయంతే
బుద్ధిమనసీబుద్ధిఃస్యాన్నిశ్చయాత్మికా॥ ౨౦॥ వా
క్పాణిపాదపాయూప స్థానికర్మేంద్రియాణితు।
వ్యోమాదీనాంరజోంశేభ్యః పంచప్రాణాదివా
యవః॥ ౨౧॥ జాయంతేసప్తదశకమేవంలింగ
శరీరకం। ఏతల్లింగశరీరంతు తప్తాయఃపిండవద్య
తః॥ ౨౨॥ పరస్పరాభ్యాసయోగాత్పాత్మాచై చ
5 తన్యసంయుతః। తదానందమయఃకోశో భోక్తృ
త్వప్రతిపద్యతే॥ ౨౩॥ విద్యాకర్మఫలాదీనాం

భోక్తైహాముత్రసంస్మృతః। యదిభ్యాసంవిహా
యైషః స్వస్వరూపేణతిష్ఠతి॥ ౨౪॥

తా॥ ఆప్రాణమయకోశంబున మనోమయకోశం బొందుగలదు. అది సంకల్ప వికల్పరూపంబై బుద్ధీంద్రియాదులం గూడియుండు కామంబు క్రోధంబు లోభ మోహ మదమాత్సర్యంబు లరిషడ్వర్గంబులు మమత్వంబిచ్ఛయును ఇవియెల్ల మనోమయకోశంబునకు ధర్మంబులు కర్మవిషయంబై వేదశాస్త్రార్థయుతంబైన బుద్ధి జ్ఞానేంద్రియంబులంగూడి విజ్ఞానమయ కోశంబుననుండు దేహంబున వ్యావహారికజీవుండు కర్తృత్వాభిమానియైయుండు వ్యోమాదుల సాత్వికాంశంబులవలన యింద్రియంబులుగలుగు. ఆకాశంబువలన శ్రోత్రంబు, భూమివలన ఘ్రాణంబు, జలంబువలన జిహ్వయు తేజంబువలన నేత్రంబులు, వాయువువలన చర్మంబుగానిట్లు భౌతికంబులుగాగల్గు వానికొబుద్ధి నిశ్చయాత్మకంబగు, వాక్పాణి పాదపాయూపస్థలైదు కర్మేంద్రియంబులు వ్యోమాదుల రజోంశంబున పంచప్రాణాదులుగలుగు ఇట్లు సప్తదశాత్మకంబై లింగశరీరంబుండు తప్తాయఃపిండంబురీతి పరస్పరాభ్యాస యోగంబున చైతన్యసంయుతంబై ఆనందమయకోశంబు విద్యాకర్మఫలంబులకు భోక్తయై అధ్యాసంబులేక స్వస్వరూపంబుననుండు.

శ్లో॥ అవిద్యామాత్రసంయుక్త స్సాక్ష్యాత్మాజాయతే
తదా। ద్రష్టాంతఃకరణాదీనా మనుభూతస్మృతే
రపి॥ ౨౫॥ తతోంతఃకరణాద్యస్మా దధ్యస్తత్వేన
చాత్మనః। భోక్తృత్వంసాక్షితాచేతి ద్వైధంత
స్యోపపద్యతే॥ ౨౬॥ అతఃపశ్చాచ్చతచ్ఛాయా
అహంకృకాశవిరాజతే। ఏకోభోజయితాతత్ర
భుంక్తేన్యఃకర్మణాంఫలం॥ ౨౭॥ క్షేత్రజ్ఞంరథినం
విద్ధి శరీరంరథమేవతం। బుద్ధించసారథింవిద్ధి ప్ర
గ్రహంచమనస్తథా॥ ౨౮॥ ఇంద్రియాణి హ
యాన్విద్ధి విషయాంస్తేషుగోచరాన్। ఇంద్రియై
ర్మనసాయుక్తం భోక్తారంవిద్ధిపూరుషం॥ ౨౯॥
ఏవంశాంత్యాదియుక్తస్స న్నుపాస్తేయస్సదా

ద్విజః। ఉద్ఘాట్యోద్ఘాట్య ఏకైకమేకం యద్వత్కదళీ
తరోః॥ ౩౦॥ తల్లలానితతః పశ్చా ల్లభతే సార
ముత్తమం। తథైవపంచకోశేషు మనస్సంక్రా
మయేత్క్రమాత్॥ ౩౧॥ తేషాంమధ్యేతతస్సా
రమాత్మానమపివిందతి। ఏవంమనస్సమాధాయ
సంయతోమనసాద్విజః॥ ౩౨॥ అథప్రవర్తయె
చ్చిత్తం నిరాకారేపరాత్మని। అతోమనః ప్రగృ
హ్ణాతి పరమాత్మానమేకలం॥ ౩౩॥ యత్తదేక
మగ్రాహ్య మస్థూలాద్యుక్తిగోచరం॥ ౩౩

తా॥ అవిద్యతోఁగూడి ఆత్మసాక్షియై అంతఃకరణాదుల కద్రష్టయైస్ఫూర్తి కనుభూతంబై అంతఃకరణాదులకు అధ్యస్తత్వంబుచేత భోక్తృత్వ సాక్షిత్వంబులనొందు. దానిభాతియు అహర్నిశకాలంబున రెండువిధంబుల వెలుఁగు నందొకటి భుజింపఁజేయునదియు ఒకటి భుజించునదియుఁగానుండు, శరీరంబను రథంబున క్షేత్రజ్ఞుండుండు ఆతనికిబుద్ధిసారధిగానుండు మనంబు పగ్గంబగు ఇంద్రియంబులు విషయగోచరంబులై యశ్వంబులైయుండు యింద్రియమనంబులంగూడి పరమపురుషుండు భోక్తయైవెలయు. ఇట్లు శాంత్యాదులంగూడి యేద్విజుండు ఉపాసించుచు కదళీవనంబును పెకలించిపెకలించి సారంబు గనినరీతిని పంచకోశంబుల మనంబు సంక్రమింపంజేయవలయు అట్లుజేసిన పరమాత్మంగాంచు, నరుండిట్లు మనంబును స్వాధీనంబు గావించికొని నిరాకారంబైన పరమాత్మయందుంచి యుక్తిసాధ్యంబు స్థూలంబైనఆత్మంగాంచుననిన శ్రీరాముం డిట్లనియె.

శ్రీరామ ఉవాచ.

శ్లో॥ భగవన్ఛ్రవణేనైవప్రవర్తంతేజనాఃకథం। వేద
శాస్త్రార్థసంపన్నా యజ్వానఃసత్యవాదినః॥౩౪॥
శృణ్వంతోపితథాత్మానం జానంతేనైవకేచన।
జ్ఞాత్వాపిమన్యతేమిథ్యాకిమేతత్తవమాయయా॥౩౫॥

తా॥ ఓదేవదేవా జనంబులు శ్రవణంబుచేత నెట్లుతరింతురు వేదశాస్త్రార్థంబులెరింగియు యజ్వులై సత్యవాదులైనవారైనను శ్రవణమాత్రంబున కొందరు పరమాత్మనెరుంగుదురు కొందఱెరుఁగఁజాలరు. అట్లెరింగియు నీ మాయచే మిథ్యగానెంతురు అనిన,

శ్రీభగవానువాచ.

శ్లో॥ ఏవమేవమహాబాహో నాత్రకార్యావిచారణా।
దైవీహ్యేషాగుణమయీ మమమాయాదురత్యయా॥ ౩౬॥ మామేవయేప్రపద్యంతేమాయా
మేతాంతరంతితే॥ ౩౭॥

సదాశివుం డిట్లనియె.

తా॥ ఓరామా ఇందుకై చింతింపనేల త్రిగుణాత్మకంబైన నామాయనెఱుంగ నేరికిందరంబుగాదు నన్ను సేవించుచుండువారలు దానినెఱుంగుదురు.

శ్లో॥ అభక్తాయేమహాబాహోమయిశ్రద్ధావివర్జితాః।
ఫలంకామయమానాస్తే త్వైహికాముష్మికం
ఫలం॥ ౩౮॥ క్షయ్యంస్వల్పంసాతిశయంయతః
కర్మఫలంమతం। తదవిజ్ఞాయకర్మాణియేకుర్వంతి
నరాధమాః॥ ౩౯॥ మాతుఃపతంతిగర్భేపి మృ
త్యోర్వక్త్రేపునఃపునః। నానాయోనిషుజాతస్య
దేహినోయస్యకస్యచిత్॥ ౪౦॥ కోటిజన్మార్జితైః
పుణ్యైర్మయిభక్తిఃప్రజాయతే। సఏవలభతేజ్ఞా
నం మద్భక్తఃశ్రద్ధయాన్వితః॥ ౪౧॥ నాన్యఃకర్మా
ణికుర్వాణో జన్మకోటిశతైరపి। తతస్సర్వంపరిత్య
జ్య మద్భక్తింసముపాహర॥ ౪౨॥ సర్వధర్మాన్ప
రిత్యజ్య మామేకంశరణంవ్రజ। అహంత్వాసర్వ
పాపేభ్యో మోక్షయిష్యామిమాశుచః॥ ౪౩॥

తా॥ నాయందుభక్తిలేక శ్రద్ధమాని ఫలాపేక్షంగోరి స్వల్పంబును క్షీణంబును నైన ఐహికసుఖంబులకై కర్మంబు లాచరించువారలు మృత్యుముఖంబైన మాతృగర్భంబునంబడుచుందురు. అనేకయోనులం బుట్టుచున్నవా

రిలో నొకానొకనికి కోటిజన్మార్జితంబులైన పుణ్యంబులచే నాయందు భక్తిక లుగు. అట్టివానికి శ్రద్ధచే జ్ఞానంబుగలుగు, కర్మంబుల జేయుచున్న నితరు లకు కోటిజన్మంబులకైన ముక్తిలేదు గావున, ఓరామా సర్వంబునువిడిచి మ ద్భక్తింబొంది నన్నే శరణంబునొందుము నేనీపాపంబులబోదోలి మోక్షం బిచ్చెద.

శ్లో॥ యత్కరోషియదశ్నాసి యజ్జుహోషిదదాసియ
త్ । యత్తపస్యసిరాఘవత్వం తత్కురుష్వమద
ర్పణం॥ ౨౨॥ తతఃపరతరంనాస్తి భక్తిర్మయిర
ఘూత్తమ॥ ౨౩॥

తా॥ నీవేదిచేసినను, ఏదిభుజించినను, ఏహోమంబాచరించినను, ఏదా నంబుచేసినను, ఏతపంబుగావించినను, అవియెల్ల నాకర్పణంబుగాఁజేయుము మరియొందులేదు దాననీకు నాయందుభక్తిగలుగునని శివుండు రామునకుం జెప్పెను.

ఇతి శ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగ
శాస్త్రే శివరాఘవసంవాదే పంచకోశోపాసనం
నామ చతుర్దశోధ్యాయః.

ఇది పద్మపురాణంబున శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు పరబ్రహ్మ
విద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున శివరాఘవ
సంవాద రూపంబైన పంచకోశోపాసనంబను
పదునాలవ యధ్యాయము ముగిసెను.

పంచదశోధ్యాయః.

శ్రీరామ ఉవాచ.

శ్లో॥ భక్తిస్తేకీదృశీదేవజాయతేవాకథంవద। యయా
సర్వాధిపత్యంతు లభతేమోక్షముత్తమం। త
ద్బ్రూహిగిరిజాకాంతప్రాప్యతేయేననిర్వృతిం॥౧

శ్రీరాముండు చెప్పుచున్నాడు.

తా॥ ఓదేవా నరునకు నీభక్తియెట్లు గలుగు యేభక్తిగలిగనేని సర్వాధి పత్యంబును మోక్షంబును గలుగునో దానిం జెప్పుమనిన సదాశివుండిట్లనియె.

శ్రీభగవా నువాచ.

శ్లో॥ యోవేదాధ్యయనంయజ్ఞాన్ దానానిచతపాం
సిచ । మదర్పణధియాకుర్యాత్సమె భక్తస్సమే
ప్రియః॥ ౨॥

తా॥ ఓరామచంద్రా వేదాధ్య యనంబును యజ్ఞంబులు తపంబులు మదర్పణంబుగానే నరుండుజేయునో వాడు నాప్రియభక్తుండు.

శ్లో॥ అవిముక్తెదండకాయాం శ్రీశైలేపుండరీకకే।
యఉపాస్తె మమాకారం సమేభక్తస్సమే ప్రి
యః॥ ౩॥

తా॥ అవి ముక్తక్షేత్రంబున దండకావనంబున శ్రీశైలంబున పుండరీ కంబున నేనరుండు నన్నారాధించునో వాడు నాప్రియభక్తుండు.

శ్లో॥ నరోభస్మసమాదాయ విశుద్ధంశ్రోత్రియాలయా
త్। అగ్నిరిత్యాదిభిర్మంత్రై రభిమంత్ర్యయథా
విధి॥ ౪॥ ఉద్ధూళయతిగాత్రాణి తేనార్చయ
తిమామపి ॥౫॥ తస్మాత్పరతరోభక్తో మమరామ
నవిద్యతే। సర్వదాశిరసాకంఠె రుద్రాక్షాన్ధా

రయేత్తుయః॥ ౬॥ పంచాక్షరీజపరత స్సమేభ
క్తస్సమేప్రియః॥ ౭॥

తా॥ నరుండు శ్రోత్రియుని నింటనుండి పరిశుద్ధంబైన భస్మంబు గ్రహించి యథావిధిగా నగ్ని రిత్యాది మంత్రంబుల నభిమంత్రించి శరీరంబెల్ల నలందుకొని దానిచే నన్నుం బూజించువానికన్న నాకతి ప్రియుండెవ్వడుం గాడు యేనరుండైన శిరంబున కంఠంబున రుద్రాక్షల ధరించి పంచాక్షరీ జపంబు నిరంతరంబు జేయుచుండునో వాడె నాప్రియభక్తుండు.

శ్లో॥ భస్మచ్ఛన్నో భస్మశాయీ సర్వదావిజితేంద్రి
యః । యస్తురుద్రంజపేన్నిత్యం చింతయేన్మామ
నన్యధీః॥ ౮॥ సతేనైవచదేహేన శివస్సంజాయ
తేస్వయం॥ ౯॥

తా॥ ఏనరుండైన భస్మం బలందుకొని భస్మశాయియై విజితేంద్రియుండై రుద్రజపంబుఁ జేయుచుండునో యతండు సాక్షాచ్ఛివరూపంబునొందు.

శ్లో॥ జపేద్యోరౌద్రసూక్తాని తథాథర్వశిరఃపరం ।
కైవల్యోపనిషత్సూక్తం శ్వేతాశ్వతరమేవచ ॥
౯॥ తతఃపరతరోభక్తో మమలోకేనవిద్యతే॥ ౯॥

తా॥ ఏనరుండైన రౌద్రసూక్తంబుల అథర్వణ మంత్రంబుల కైవల్యోప నిషత్సూక్తంబుల శ్వేతాశ్వ తరమంత్రంబుల నిరంతరంబు జపించుచుండునో వానికన్న భక్తుండెవ్వండే లోకంబులను లేడు.

శ్లో॥ అన్యత్రధర్మాదన్యత్ర చాన్యత్రాస్మాత్కృతాకృ
తాత్ । అన్యత్రభూతాద్భవ్యాచ్చ యత్ప్రవ
క్ష్యామితచ్ఛృణు ॥౧౦॥ వదంతియత్పదంవేదా
శ్శాస్త్రాణివివిధాన్యపి । సర్వోపనిషదాంసారం
దధ్నోఘృతమివోద్ధృతం॥ ౧౧॥

తా॥ సకలధర్మంబులు కృతాకృతంబులు భూత భవ్యంబులు వేదశాస్త్రంబులు సర్వోపనిషత్తులు వీనియందలి సారాంశంబును దధియందలి ఘృతంబురీతి సంగ్రహించెద.

శ్లో॥ యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతిమునయస్స
దా । తత్తేపదంసంగ్రహేణ బ్రవీమ్యామితియ
త్పదం। ౧౨॥ ఏతదేవాక్షరంబ్రహ్మ ఏతదే
వాక్షరంపరం। ఏతదేవాక్షరంజ్ఞాత్వా యోయ
దిచ్ఛతితస్యతత్ ॥ ౧౩॥ ఏతదాలంబనంశ్రేష్ఠం
ఏతదాలంబనంపరం । ఏతదాలంబనంజ్ఞాత్వా
బ్రహ్మలోకేమహీయతే ॥ ౧౪॥ ఛందసాంయ
స్యధేనూనా మృషభత్వేనచోదితః॥ ౧౪॥

తా॥ మహామునులు బ్రహ్మచర్యంబుచే నెనుంగుదాని సంగ్రహంబుగా జెప్పెదవినుము ఓంకారంబు అక్షరంబు బ్రహ్మరూపంబు సకలంబున కాలంబనంబు పరంబు శ్రేష్ఠంబైయుండు దానిం దెలియువారలు బ్రహ్మలోకంబు జేరుదు రది శ్రేష్ఠములలో వృషభంబు భాతి సకలఛందంబులలో శ్రేష్ఠంబై యుండు.

శ్లో॥ ఇంద్రోమేధాంపతింసేతు మమృతస్యచధారణం
౧౫॥ మేధయాపిహితఃకోశం బ్రహ్మణోర్యత్ప
రంమతం। చతస్రస్తస్యమాత్రాస్స్యు రకారోకా
రకౌతథా॥ ౧౬॥ మకారశ్చావసానేర్ధ మా
త్రేతిపరికీర్తితాః । పూర్వాత్రభూశ్చ ఋగ్వేదో
బ్రహ్మాష్టవసవస్తథా॥ ౧౭॥ గార్హపత్యశ్చగా
యత్రీ గంగాప్రాతస్సవస్తథా । ద్వితీయాచభు
వోవిష్ణు రుద్రాస్త్రిష్టుబ్యజుస్తథా॥ ౧౮॥ యము
నాదక్షిణాగ్నిశ్చ మాధ్యందినసవస్తథా । తృతీ
యాచసువశ్శ్యామావాదిత్యాశ్చమహేశ్వరః ॥
౧౯॥ అగ్నిరాహవనీయశ్చ జగతీచసరస్వతీ॥
౨౦॥ తృతీయంసవనంప్రోక్త మాథర్వత్వేనయన్మ
తం। తురీయాచావసానేర్ధ మాత్రాసాసోమలో

[illegible]॥ ౨౧॥ అథర్వాంగిరసస్సంవ ర్తకోగ్నిర్మరు
త స్తథా । విరాట్సభ్యావసథ్యౌ చ చతుర్థీ యజ్ఞ
పుచ్ఛకః ॥ ౨౨॥ ప్రథమారక్తవర్ణాస్యా ద్వితీయా
భాస్వరామతా। తృతీయావిద్యుదాభాస్యాచ్చతు
ర్థీ శుక్లవర్ణికా॥ ౨౩॥ సర్వంజాతంజాయమా
నం తదోంకారేప్రతిష్ఠితం । విశ్వంభూతంచభు
వనం విచిత్రంబహుధాతథా॥ ౨౪॥ జాతంచ
జాయమానంయ త్తత్సర్వంరుద్రఉచ్యతే। తస్మి
న్నమవపుఃప్రాణాస్సర్వమోంకారఉచ్యతే॥ ౨౫॥
ప్రవిగీతంతదోంకారే పరంబ్రహ్మసనాతనం। తస్మా
దోంకారజాపీయస్సముక్తోనాత్రసంశయః ॥ ౨౬॥

తా॥ ఇంద్రుండు మేధను పతిని సేతువును అమృతధారణంబును బొంది నరీతి మేధాపిహితంబైన కోశంబు బ్రహ్మపదంబుగానగు దానికి నాలుగు మాత్రలు అకారోకారంబులు అవసానంబున మకారంబుండు పూర్వంబున భూశబ్దంబు ఋగ్వేదంబు బ్రహ్మయు అష్టవసువులు గాయత్రి పత్యంబుగా యత్రియుండు రెండవది విష్ణువు రుద్రులు త్రిష్టుప్ యజుర్వేదంబు యమునా దక్షిణాగ్నులు మాధ్యం దినసవంబులు మూడవది సూర్యుండు మహేశుండు అగ్నిరాహవ నియ్యంబులు జగతీసరస్వతులు తృతీయంబు సవనంబని చెప్పంబడు అది మార్జవత్వంనొందు తురీయంబవసానంబున అర్ధమాత్రాయుతంబై సోమలోక ప్రదాయిరైయి అథర్వాంగిరసులు సంవర్తకాగ్ని మరుత్తులు విరాట్టు సభ్యావసథ్యులు వీరితోగూడి యజ్ఞ పుచ్ఛకంబైయుండు మొదటిది రక్తవర్ణంబుగలది రెండవది భాస్వరంబు మూడవది విద్యుద్వర్ణంబుగలది నాలవది శుక్లవర్ణంబుగలదిగానుండు జాతంబును జాయమానంబును ఐనవిశ్వంబెల్ల చిత్రవిచిత్రంబై ఓంకారంబున నణంగియుండు నదియు రుద్రరూపంబుగాన నాశరీరంబును ప్రాణంబులు ఓంకారరూపంబుగానుండు ఓంకారంబే సనాతన బ్రహ్మంబని చెప్పంబడుగాన నోంకారం బెరింగినవాడు ముక్తుండగు సందియంబులేదు.

శ్లో॥ శ్రౌతాగ్నేస్స్మార్తవహ్నేర్వా శైవాగ్నేర్వాస
మాహృతం । భస్మాభిమంత్ర్యయోమాంతు ప్ర

ణవేః ప్రపూజయే[illegible] ॥ ౨౭॥ తస్మాత్పరతరో భక్తో
మమలోకే న విద్య[illegible]తే । [illegible]
[illegible]ను మంత్రైః ॥ ౨౮॥ యోమావిలిం
పతి గాత్రాణి [illegible] ముచ్యతే। [illegible]
[illegible] పుష్పై[illegible] సంభ[illegible]వైః॥ ౨౯॥
యోమామర్చయితే[illegible] ప్రణవేన ప్రియోహి
సః॥ ౨౯॥ పుష్పంఫలంచమూలం వాపత్రం
సలిలమేవవా । యోదద్యాత్ప్రణవై ర్మహ్యం త
త్కోటిగుణితంభవేత్॥ ౩౦॥

తా॥ ఏనరుండైన శ్రౌతాగ్నివలనను స్మార్తాగ్నివలనను శైవాగ్నివలనను భస్మంబు గ్రహించి అభిమంత్రించి ప్రణవపూర్వకంబుగా నన్ను బూజించువానికన్న ప్రియభక్తుం డెవ్వండునులేడు నరుండు దావాగ్నినుండియు దావాగ్నినుండియు భస్మంబు గ్రహించి శరీరంబున నలందుకొని శూద్రుండైన నన్నుంబూజించెనేని యతండు విముక్తుండగు నరుండు పశుపుష్పంబుల బిల్వదళంబుల గిరిసంభవ కుసుమంబుల నిత్యంబు ప్రణవపూర్వకంబుగా నన్నుం బూజించినవాడు నాకతిప్రియ భక్తుండగు పుష్పంబును ఫలంబును పత్రంబైన సలిలంబైన ప్రణవపూర్వకంబు నాకొసంగిన వానికి కోటిగుణితఫలంబబ్బు.

శ్లో॥ అహింసాసత్యమస్తేయం శౌచమింద్రియనిగ్ర
హః। యస్యాస్త్యధ్యయనంనిత్యం సమేభక్తస్స
మేప్రియః॥ ౩౧॥

తా॥ అహింసయు సత్యంబస్తేయంబు శౌచంబు ఇంద్రియ నిగ్రహం బివిగలవాడు నాకతి భక్తుండగు.

శ్లో॥ ప్రదోషెయోమమస్థానం గత్వాపూజయతేతు
మాం । సపరాంశ్రియమాప్నోతి పశ్చాన్మయివి
లీయతే॥ ౩౨॥

తా॥ యేనరుండైన ప్రదోషకాలంబున నాస్థానంబుజేరి నన్నుం బూజించునో యతఁడు అధికైశ్వర్యంబులనుభవించి పిమ్మట నన్నుంజేరు.

శ్లో॥ అష్టమ్యాంచచతుర్దశ్యాం పర్వణోరుభయోరపి।
భూతిభూషితసర్వాంగో యఃపూజయతిమాం
నిశి॥ ౩౩½॥ కృష్ణపక్షేవిశేషేణ సమేభక్తోనసం
శయః॥ ౩౪॥ ఏకాదశ్యాముపోష్యైవంయః పూ
జయతిమాంనిశి। సోమవారేవిశేషేణ సమేభక్తో
నసంశయః॥ ౩౫॥

తా॥ అష్టమియందైన చతుర్దశియందైన ఉభయపర్వంబులయందైన కృష్ణపక్షంబందైనశరీరంబెల్ల భూతి నలందుకొనినన్నుంబూజించువాఁడు నాకతిప్రియభక్తుండు ఏకాదశియందును సోమవారంబందును నన్నుంబూజించువాఁడు నాకతిప్రియుండు.

శ్లో॥ పంచామృతైఃస్నాపయేద్యః పంచగవ్యేన వాపు
నః। పుష్పైర్దర్భైశ్శుద్ధజలైస్తస్మాన్నాన్యఃప్రియో
మమ॥ ౩౬॥ పయసాసర్పిషావాపి మధునేక్షుర
సేనవా। పక్వామ్రఫలజేనాపినారికేళజలేనవా॥
౩౭॥ గుడోదకేనవాయోమాం రుద్రమంత్రమ
నుస్మరన్। అభిషించేత్తతోనాన్యః కశ్చిత్ప్రియ
తరోమమ॥ ౩౮॥

తా॥ పంచామృతంబులనైనను పంచగవ్యంబులనైనను పుష్పంబుల దర్భంబుల పరిశుద్ధ జలంబుల క్షీరంబున నేతిని మధువుచే ఇక్షురసంబుల మామిడిపండుల నారికేళజలంబుల గుడంబున రుద్రమంత్ర పూర్వకంబుగా నాకభిషేకంబు జేయువాఁడు నాకతి ప్రియభక్తుండగు.

శ్లో॥ ఆదిత్యాభిముఖోభూత్వా చోర్ధ్వబాహుర్జలేస్థి
తః। మాంధ్యాయన్రవిబింబస్థ మథర్వశిరసంజ
పేత్॥ ౩౯॥ ప్రవిశేన్మచ్ఛరీరేసౌ గృహంగృహ
పతిర్యథా॥ ౩౯½॥

తా॥ నరుండు సూర్యునికెదురైనిలచి యూర్ధ్వబాహుండై జలంబులనుండి సూర్యమండలమధ్యస్థితుండైనను నన్నుధర్వశిరోమంత్రంబుల జపించువాఁడు గృహపతి తన గృహంబుఁ జేరురీతి నన్నుంజేరు.

శ్లో॥ బృహద్రథంతరంవాపి దేవ్యం దేవవ్రతానిచ॥
౪౦। తద్యోగాయోజ్యనోపాంశ్చ యోగాయతి
మమాగ్రతః। ఇహశ్రియంపరాంభుక్త్వా మమసా
యుజ్యమాప్నుయాత్॥ ౪౧॥ ఈశావాస్యాది
మంత్రాన్యోజపేన్నిత్యంమమాగ్రతః। మత్సా
యుజ్యమవాప్నోతి మమలోకేమహీయతే॥౪౨॥

తా॥ యేనరుండైన దేవవ్రతంబు లాచరించుచు బృహద్రథంతరాది నామంబుల జపించుచు నాయెదుర మధురగానంబాచరించువాఁడు ఈలోకంబున సమస్తసుఖంబు లనుభవించి పిమ్మట నా సాయుజ్యంబుపొందు ఏ నరుండైన నిత్యంబును యీశావాస్యాది మంత్రంబుల నాయెదుర జపించువాఁడు మదీయలోకంబున నాసాయుజ్యంబు నొందు.

శ్లో॥ భక్తియోగోమయాప్రోక్త ఏవంరఘుకులోద్భ
వ। సర్వకామప్రదాన్మత్తః కిమన్యచ్ఛ్రోతుమిచ్ఛసి॥౪౩॥

తా॥ ఓరామచంద్రా భక్తియోగంబెఱింగించితి ఇంక సర్వకామ ప్రదుండనగు నావలన నేది వినంగోరెదవని శ్రీరామునితో శివుం డ వక్కాణించెను.

ఇతి శ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగ
శాస్త్రే శివరాఘవసంవాదే—భక్తియోగో
నామ పంచదశోఽధ్యాయః.

ఇది స్కాంద పురాణంబున శ్రీకరంబైన యుపనిషద్రూపమైనదియు
పరబ్రహ్మ విద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున
శివరాఘవ సంవాదరూపంబైన భక్తియోగంబను
పదియైదవ యధ్యాయము ముగిసెను.



షోడశోధ్యాయః.

శ్రీరామ ఉవాచ.

శ్లో॥ భగవన్మోక్షమార్గోయం త్వయాసమ్యగుదీరితః।
తత్రాధికారిణంబ్రూహి తత్రమేసంశయోమ
హాన్॥ ౧॥

శ్రీరాముండు చెప్పుచున్నాడు.

తా॥ ఓదేవదేవా మోక్షమార్గం బెఱుగించితివి దాని కధికారి యెట్టి వాఁడు వాని నెఱుంగించి నాసంశయంబు వాపుము.

శ్రీభగవానువాచ.

శ్లో॥ బ్రహ్మక్షత్రవిశశ్శూద్రా స్త్రియశ్చాత్రాధికారి
ణః।బ్రహ్మచారీగృహస్థోవానుపనీతోథవాద్విజః॥
౨॥ వనస్థోవావనస్థోవా యతిఃపాశుపతవ్రతీ। బ
హునాత్రకిముక్తేన యస్యభక్తిశ్శివార్చనే ౩॥
సఏవాస్యాధికారీస్యా న్నాన్యచిత్తఃకథంచన। జ
డోంధోబధిరోమూకో నిశ్శౌచఃకర్మవర్జితః॥౪॥
అజ్ఞోపహాస్యోభక్తశ్చ భూతిరుద్రాక్షధారణః।
యోమాంగురుంపాశుపతం వ్రతంద్వేష్టినరాధ
మః॥ ౫॥ విష్ణుంవానసముచ్యేత జన్మకోటిశతై
రపి। అనేకకర్మాసక్తోపి శివజ్ఞానవివర్జితః॥ ౬॥ శి
వభక్తివిహీనశ్చ సంసారాన్నైవముచ్యతే। ఆ
సక్తఫలరాగేణ యత్త్వవైదికకర్మణి॥ ౭॥ దృష్టి
మాత్రఫలాస్తేతు నముక్తావధికారిణః। అవిము
క్తేదండకాయాం శ్రీశైలేపుండరీకకే॥ ౮॥ దే
హాంతేతారకబ్రహ్మ లభతేమదనుగ్రహాత్। య

స్యహస్తౌచపాదౌచ మనశ్చైవసుసంయుతః।
విద్యాతపశ్చకీర్తిశ్చ సతీర్థఫలమశ్నుతే॥ ౯॥
విప్రస్యానుపనీతస్య విధిరేవముదాహృతః। నాధ్యా
పనీయోనాధ్యేయః సహోపనయనాత్పరాత్॥ ౧౦॥
సశూద్రేణసమస్తావ ద్యావద్వేదోనధీయతే।

అనిన శంభుండు చెప్పుచున్నాఁడు.

తా॥ ఓరామా బ్రాహ్మణుండైన రాజైన వైశ్యుండైన శూద్రుండైనను బ్రహ్మచారియైనను గృహస్థుండైనను అనుపనీతుండైనను వానప్రస్థుండైనను యతియైనను వీరవ్రతుడైనను పాశుపత వ్రతంబు జేయువాఁడైనను వేయి మాటలేల యెవనికి శివార్చనయందు భక్తిగలదో వాఁడే యధికారియగు అన్యుండుగానేరఁడు జడుండైన అంధుండైన బధిరుండైన మూకుండైన అశుచియైన కర్మవర్జితుండైన అజ్ఞుండైన పరిహాసకుండైనను భూతి రుద్రాక్ష ధారణుండునా భక్తుండను యేనరుండైనను గురువగు నన్నును పాశుపత వ్రతంబును విష్ణు దేవుని విరోధించువాఁడు కోటి జన్మంబులకైన ముక్తి నొందనేరఁడు నరుండు శివజ్ఞానంబులేక యెన్నికర్మంబు లాచరించియు సంసార విముక్తుండుగానేరఁడు ఫలాపేక్షచే కర్మంబు లాచరించువారలు ముక్తిఁబొంద జాలరు అవిముక్తంబున దండకావనంబున శ్రీశైల పుండరీకంబుల దేహాంత కాలంబున నాయనుగ్రహంబుచే తారకబ్రహ్మంబు నొందుదురు యేనరుని కైన పాదంబులు కరంబులు మనంబు విద్యయు తపంబు సంయతంబులగునో అతండు తీర్థఫలంబందు విప్రుండు ఉపనయనంబులేక బ్రహ్మోపాసనంబు జేయరాదు వేదాధ్యయనంబు లేనివాఁడు శూద్రసమానుండు.

శ్లో॥ నామసంకీర్తనేధ్యానేసర్వఏవాధికారిణః॥ ౧౧॥

తా॥ నామసంకీర్తనంబు జేయునెల్ల వారికి నధికారంబుగలదు.

శ్లో॥ సంసారాన్ముచ్యతేజంతు శ్శివతాదాత్మ్యభావనా
త్। యజ్ఞోదానంతపోవేదాధ్యయనంనాన్యకర్మ
వా॥ ౧౨॥ సహస్రాంశంతునార్హంతి సర్వదా
ధ్యానకర్మణః। జాతిమాత్రమమంగాని దేశంకా

లమధాపివా॥ ౧౩॥ ఆసనాదీనికర్మాణి ధ్యానం
నాపేక్షతేక్వచిత్ ॥ ౧౪॥ గచ్ఛంస్తిష్ఠంశ్చరన్వాపి
శయానోవాన్యకర్మణి । లౌకికేత్యంతయుక్తోపి
ధ్యానాదేవవిముచ్యతే॥ ౧౫॥

తా॥ జనుండు శివధ్యానంబున సంసారముక్తుండగు యజ్ఞంబులు దానంబులు అధ్యయనంబు లితర కర్మంబులెల్ల శివధ్యాన సహస్రాంశంబునకైన నీడుగావు జాతియు నాశ్రమంబులు చిహ్నంబులు దేశకాలంబులు ఆసనాదికర్మంబులు ఇవియెల్ల ధ్యానంబునకులేదు నరుండు నడుచుచుండియు నిలుచుండియు పరుండియు లౌకిక కార్యాసక్తుండైయున్నను శివధ్యానంబు గలిగిన ముక్తుండగు.

శ్లో॥ దేహాదిశ్రమలేశోస్తి ప్రత్యవాయోనవిద్యతే ।
స్వల్పమప్యస్యధర్మస్య త్రాయతేమహతోభ
యాత్ ॥ ౧౬॥

తా॥ ధ్యానంబునకు శరీరబాధయు ప్రత్యవాయంబును అల్పానల్పంబులు లేవు మహాభయంబుల నణంచు.

శ్లో॥ ఆశ్చర్యేవాభయేశోకేక్షుతేవామమనామయః।
వ్యాజేనైవన్మరేద్యస్తు సయాతిపరమాంగతిం॥ ౧౭॥

తా॥ ఆశ్చర్యంబుననైన భయంబుననైన దుఃఖంబుననైన తుమ్మంబుననైన శివనామస్మరణంబు జేయువాడు ముక్తుండగు.

శ్లో॥ మహాపాపైరపిస్పృష్టో దేహాంతేయస్తుమాంస్మ
రేత్ । పంచాక్షరీంచోచ్చరతి సముక్తోనాత్రసం
శయః॥ ౧౮॥ విశ్వంశివమయంయస్తుపశ్యత్యా
త్మానమాత్మని। తస్యక్షేత్రేషుతీర్థేషు కింకార్యం
చాన్యకర్మణి॥ ౧౯॥ సర్వేణసర్వదాకార్యం భూ
తిరుద్రాక్షధారణం। యుక్తేనవాప్యయుక్తేన శివ
భక్తిమభీప్సతా॥ ౨౦॥

తా. మహాపాతకులైన దేహాంతంబున సమ్మంగళంబు పంచాక్షరీ మంత్రంబు స్మరించెనేని ముక్తులౌదురు సంశయములేదు. లోకమునందున్న జగము శివమయంబని యెంచునో వానికి పుణ్యస్థలంబులు క్షేత్రంబులు యజ్ఞాదికర్మంబుల కార్యంబులేదు శివభక్తిగోరు సకలజనంబులును నిరంతరంబును భూతి రుద్రాక్షల ధరింపవలయు.

శ్లో॥ కరోభస్మసమాయుక్తో రుద్రాక్షాన్యస్తుధార
యేత్ । మహాపాపైరపిస్పృష్టో ముచ్యతేనాత్ర
సంశయః॥ ౨౧॥

తా॥ నరుండు శరీరంబున భస్మంబలందికొని రుద్రాక్షల ధరించునుం డునో వాడెట్టి పాపియైనను ముక్తుండగు.

శ్లో॥ అన్యానిశైవకర్మాణి కరోతునకరోతువా । శివ
నామజపేద్యస్తు సర్వదాముచ్యతేతుసః॥ ౨౨॥

తా॥ నరుండు శివకర్మంబు లెవిజేసినం జేయకున్నను శివనామ స్మరణంబు గావించెనేని ముక్తుండగు.

శ్లో॥ అంత్యకాలేతురుద్రాక్షాన్విభూతింధారయేత్తు
యః। మహాపాపోపపాపౌఘై రపిస్పృష్టోనరా
ధమః॥ ౨౩॥ సర్వదానోపసర్పంతి తంజనంయ
మకింకరాః॥ ౨౪॥

తా॥ మహాపాపాత్ముండైనను అంత్యకాలంబున భూతి రుద్రాక్షల ధరించెనేని యమదూతలు వానింజేరరు.

శ్లో॥ బిల్వమూలమృదాయస్తు శరీరముపలింపతి। అం
త్యకాలేంతకజనైః సదూరీక్రియతేనరః॥ ౨౫॥


తా॥ ఏనరుండైన అంత్యకాలంబున బిల్వమూలంబునున్న మృత్తును శరీరంబుపై నలందుకొన్నవానిని యమకింకరులు చేరరు అని శివుండు శ్రీరామునకుం జెప్పెను.

ఇతి శ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శివరాఘవసంవాదే మోక్షాధికార నిరూపణయోగో నామ షోడశోఽధ్యాయః.

ఇది పద్మపురాణంబున శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు పరబ్రహ్మ విద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున శివరాఘవ సంవాదరూపంబైన మోక్షాధికార నిరూపణయోగం బనుపదియారవ అధ్యాయము ముగిసెను.





సప్తదశోఽధ్యాయః.

శ్రీరామ ఉవాచ.

శ్లో॥ భగవన్పూజితః కుత్రకుత్ర వా త్వం ప్రసీదసి। త
ద్బ్రూహి మమ జిజ్ఞాసా వర్తతే మహతీ విభో। ౧।

శ్రీరాముండు చెప్పుచున్నాడు.

తా॥ ఓదేవా నీవెచట పూజింపంబడి ప్రసన్నుండవగుదువు దానిం జెప్పుమనిన.

శ్రీ భగవానువాచ.

శ్లో॥ మృదా వా గోమయేనాపి భస్మనా చందనేన వా। సి
కతాభిర్దారుణా వాపి పాషాణైర్వాఽథ నిర్మితా॥ ౨॥
లోహేన వాథ రత్నేన కాంస్యకర్పూరపిత్తలైః। తా
మ్రరౌప్యసువర్ణైర్వా రత్నైర్నానావిధైరపి॥
౩॥ అథవా పారదేనైవ కర్పూరేణాథవా కృతా।
ప్రతిమాం శివలింగం వా ద్రవ్యైరేతైః కృతం తు
యత్॥ ౪॥ తత్ర మాం పూజయేత్తేషు ఫలం కోటిగు
ణోత్తరం॥ ౫॥ మృద్దారుకాంస్యలోహైశ్చ పాషా
ణైర్వాపి నిర్మితా। గృహేన ప్రతిమా కార్యా శివం
శశ్వదభీప్సతా॥ ౬॥ ఆయుః కులం శ్రియో ధర్మం
పుత్రాన్ ప్రాప్స్యంతి తైః క్రమాత్। బిల్వవృక్షే
తత్ఫలే వా యో మాం పూజయతే నరః॥ ౭॥ పరాం
శ్రియమిహ ప్రాప్య మమ లోకే మహీయతే॥ ౮॥ బి
ల్వవృక్షం సమాశ్రిత్య యో మంత్రాన్ వివిధాన్
జపేత్। ఏకేన దివసేనైవ తత్పురశ్చరణం భవే
త్॥ ౯॥ యస్తు బిల్వవనే నిత్యం కుటీం కృత్వా వసే

స్నరః। సర్వేమంత్రాః ప్రసిధ్యంతి జపమాత్రేణ
కేవలం॥ ౯।

శివుం డిట్లనియె.

తా॥ ఓరామచంద్రా మృత్తుచేనైనను గోమయంబుచేనైనను భస్మంబున నైన చందనంబుననైనను పాషాణంబుననైన యిసుకనైన లోహరత్నంబుల నైన కాంస్యకర్పరపిత్తళంబులనైన తామ్రరౌప్య సువర్ణంబులనైన నానా విధ రత్నంబులనైన కర్పూరంబుచేనైన ప్రతిమంగాని లింగంబుసుంగాని రచియించి నన్నుంబూజించిన కోటిగుణంబులు గలుగు శుభంబుగోరువాడు మృత్కాంస్యలోహ పాషాణాదుల ప్రతిమంగావించి పూజించిరేని ఆయుః కులంబుల ధర్మసంపదల పుత్రులంబొంది సుఖింతురు బిల్వదళంబుల తత్ఫలంబుల ననుంబూజించువాడు ఇహంబున మహదైశ్వర్యంబులనొంది అంతంబున మదీయలోకంబుజేరు యేనరుండైనను బిల్వవృక్షంబుంజేరి యొకదినంబైన నానావిధమంత్రంబుల జంపించిన నతండుసిద్ధినొందు. ఏనరుండైన బిల్వవనంబునకుటిం గావించుకొని మంత్రంబుల జపించినమాత్రంబుననే సిద్ధుండగు.

శ్లో॥ పర్వతాగ్రేనదీతీరేబిల్వమూలేశివాలయే। అగ్ని
హోత్రే కేశవస్యసన్నిధౌతుజపేత్తుయః॥౧౦॥నై
వాస్య విఘ్నంకుర్వంతిదానవా యక్షరాక్షసాః।
తంనస్పృశంతిపాపాని శివసాయుజ్య మృచ్ఛతి॥

తా॥ యేనరుండైన పర్వతాగ్రంబుననైన నదీతీరంబందైనను బిల్వమూలంబందైనను శివాలయంబందైనను అగ్నిహోత్ర గృహంబందైనను విష్ణుసన్నిధినైనను జపించుచుండు వానికి దానవయక్షరాక్షసులే విఘ్నంబుల జేయంజాలరు యేపాపంబులు వానినంటవు అతండు శివసాయుజ్యంబునొందు.

శ్లో॥ స్థండిలేవాజలెవహ్నౌ వాయావాకాశఏవవా।
గిరౌస్వాత్మ నివాహోమాం పూజయేత్ప్రయ
తోనరః॥ ౧౨॥ అనంతఫలమాప్నోతి దశమా
త్రేణరాఘవ। ఆత్మపూజా సమానాస్తి పూజా
రఘుకులోద్భవ॥ ౧౩॥ మత్సాయుజ్యమవాప్నో
తిచండాలోప్యాత్మపూజయా।

తా॥ స్థండిలంబుననైన జలంబందైన నగ్నినైన వాయువందైన నాకాశంబుననైన పర్వతంబునందైన గాకయుండైన నేయుండైన నన్నుంబూజించు అతండనంత ఫలంబునందు ఆత్మపూజాసమం బేదియులేదు చాండాలుండైన మత్సాయుజ్యంబందు.

శ్లో॥ సర్వాన్కామానవాప్నోతిపసంస్థః కమలాసనే॥
౧౪। కృష్ణాజినేభవేన్ముక్తిర్మోక్షశ్రీర్వ్యాఘ్రచర్మ
ణి॥ కుశాసనేభవేద్జ్ఞానమారోగ్యంపత్రనిర్మితే॥౧౫॥

తా॥ నరుండు కమలాసనంబున కూర్చున్న సకల కామంబులనందు కృష్ణాజినంబున ముక్తియు వ్యాఘ్రచర్మంబున మోక్షంబును కుశాసనంబున జ్ఞానంబును పత్రనిర్మితాసనంబున నారోగ్యంబునందు.

శ్లో॥ ప్రాఙ్ముఖోదఙ్ముఖోవాపిజపంపూజాంసమాచరేత్।
పాషాణే దుఃఖమాప్నోతికాష్ఠే నానావిధాన్గ
దాన్॥ ౧౬॥ వస్త్రేశ్రియమవాప్నోతి భూమౌ
మంత్రోనసిధ్యతి॥

తా॥ నరుండు ప్రాఙ్ముఖుండైనను ఉదఙ్ముఖుండుగానైనను గూర్చుండి జపపూజలం గావింపవలయు పాషాణంబుపై గూర్చున్న దుఃఖంబును కాష్ఠంబుమీద రోగంబులను వస్త్రంబుమీద సంపదనుంబొందు భూమిమీదం గూర్చున్న మంత్రంబు సిద్ధింపదని శివుండు శ్రీరాముని కెరుగించెను.

ఇతి శ్రీపద్మపురాణే.

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగ
శాస్త్రే శివరాఘవసంవాదే పూజానిరూపణం
నామ సప్తదశోధ్యాయః.

ఇది పద్మపురాణంబున శ్రీకరంబైన యుపనిషద్రూపమైనదియు పరబ్రహ్మవిద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున శివరాఘవసంవాదరూపంబైన పూజానిరూపణంబను పదునేడవ యధ్యాయము ముగిసెను.



శ్రీ భగవానువాచ

శ్లో॥ అక్షమాలావిధింవక్ష్యేశ్రుణుష్వావహితోస్మిన,
సామ్రాజ్యం స్ఫాటికేదద్యాత్పుత్రజీవ పరాంశ్రి
యం॥ ౧॥ ఆత్మజ్ఞానంకుశగ్రంథీరుద్రాక్షస్సర్వకా
మదః। ప్రవాళైశ్చ కృతామాలా సర్వలోకవశ
ప్రదా॥ ౨॥ ముక్తాఫలైఃకృతామాలా సర్వవి
ద్యాప్రదాయినీ। మాణిక్య రచితామాలాత్రై
లోక్యస్త్రీవశంకరీ॥ ౩॥ నీలైర్మరకతైర్వాపికృతా
శత్రుజయప్రదా। మోక్షప్రదాక్ష మాలాస్యా
దామలక్యాఃఫలైఃకృతా ॥ ౪ ॥ సువర్ణరచితా
మాలా దద్యాద్దైవమహాతీంశ్రియం। తథాకా
ప్యమయీమాలాకన్యాంయచ్ఛతికాంక్షితాం॥ ౫॥

శివుండు చెప్పుచున్నాడు.

తా॥ ఓరామచంద్రా అక్షమాలావిధి నెరింగించెద పరాకులేక వినుము స్ఫాటికమాల సాంబ్రాజ్యంబునుపుత్రసంపదయు నిచ్చునుకుశగ్రంధి బ్రహ్మజ్ఞానంబొసంగు రుద్రాక్షమాల సర్వకామంబులిచ్చు ప్రవాళమాలిక లోకవశంకరియగు ముక్తామాలవిద్యా ప్రదాయినియగు మాణిక్యమాల త్రిలోకంబులనందు స్త్రీలస్వాధీనంబుగాఁజేయు ఇంద్రనీల మరకతమణుల జేయంబడిన మాలశత్రు జయంబుజేయు అక్షమాలమోక్షంబిచ్చు ఆమలకఫలంబుల సువర్ణంబున జేయంబడిన మాలమహదైశ్వర్యంబు గల్గంజేయు వెండిచే జేయంబడిన మాలకోరినకన్యనిచ్చు.

శ్లో॥ [illegible]
తా [illegible] మాలా [illegible]
[illegible] ౬। [illegible] మాలా [illegible]
[illegible] మాలా [illegible] యేద్వా
అధమాస [illegible]॥ ౭। అధమాపంచవింశత్యా
యదిస్యాచ్ఛతవిన్యాసా। పంచాశదక్షరాణ్యత్రాను
లోమప్రతిలోమతః॥ ౮। విన్యస్యస్నాపయేద్గూ
ఘానకస్మైచిత్ప్రదర్శయేత్ । వర్ణవిన్యాసయా
యస్తు క్రియతేమాల యాజపః॥ ౯॥ ఏకవారేణ
తస్యైవపురశ్చర్యా మనోర్భవేత్ । సవ్యంపా
ర్ష్ణింగుదేస్థాప్యదక్షిణాంఘ్రింద్వయోరపి॥౧౦॥
యోనిముద్రాబంధఏవం భవేదాసనముత్తమం।
యోనిముద్రాసనేస్థిత్వాప్రజపేద్యస్సమాహితః॥
౧౧॥ యంకంచిదపివామంత్రం తస్యస్యుస్సర్వసి
ద్ధయః । ఛిన్నారుద్ధాస్తంభితాశ్చ మీలితామూ
ర్ఛితాస్తథా॥ ౧౨॥ సుప్తామత్తాహీనవిద్యాదగ్ధా
గ్రస్తావిపక్షకాః।

తా॥ పారదకృతమాల సర్వకామంబులిచ్చు అష్టోత్తరశతసంఖ్య గలదందుత్కృష్టంబు శతసంఖ్యగలదియు నుత్తమంబు పంచాశత్సంఖ్య గలదియు చతుఃపంచాశత్సంఖ్యగలదియును మధ్యమంబు పంచవింశతిసంఖ్యగలదియు సప్తవింశతి వింశతిగలదియు అధమంబు అమాలయందు అనులోమప్రతిలోమంబుగా యేబదక్షరంబుల గూఢంబుగావ్రాసి యొకరికిం జూపకనుండవలయు నేనరుండైన వర్ణవిన్యాసమాలచే జపంబుజేయునో యతండొకవారంబున సిద్ధినొందు సవ్యపార్ష్ణకరంబుల గుదంబుననుంచి దక్షిణాంఘ్రిని రెంట


నుంచిన యోనిముద్రా బంధనంబను నాసనంబు దానియందుండినియతుండై యేమంత్రంబైనను జపించినవానికిసర్వసిద్ధులుగలుగు వానిశత్రువులెల్ల భిన్నాభిన్నులు భీతులుబద్ధులు మూర్ఛితులు హీనవిద్యులు సుప్తులు దగ్ధులునగుదురు.

శ్లో॥ బాలయౌవ్వన మంత్రాశ్చ వృద్ధామంత్రాశ్చ
యేజపః॥ ౧౩॥ యోనిముద్రాసనేస్థిత్వా మం
త్రా నేవంవిధాఙ్జపేత్ । తస్యసిధ్యంతితేమం
త్రా నాన్యస్యతుకథంచన॥ ౧౪॥ బ్రాహ్మీ ము
హూర్తమారభ్య మధ్యాహ్నె ప్రజపేన్మనుం।
అతఊర్ధ్వంకృతేజాపేవినాశోభవతిధ్రువం॥౧౫॥

తా॥ యోని ముద్రాసనంబున నుండి నరుండు బాల యౌవ్వన వృద్ధ మంత్రంబుల జపించనేని వానికిసిద్ధిగలుగు మరియొక మార్గంబునంగాదు ద్విజుండు బ్రాహ్మీముహూర్తంబున నారంభించి మధ్యాహ్నకాలంబువరకు జపింపవలయు అట్లుగాకున్న వినాశంబుగల్గు.

శ్లో॥ పురశ్చర్యావిధానేనసర్వకామ్యఫలేష్వపి। నిత్య
నైమిత్తికేవాపితపశ్చర్యాతథాపునః॥౧౬॥ సర్వ
దైవజపఃకార్యోనదోష స్తత్రకశ్చనయస్తు రుద్రం
జపేన్నిత్యం ధ్యాయమానో మమాకృతిం॥౧౭॥
షడక్షరంవా ప్రణవం నిష్కామో విజితేంద్రి
యః। అధీతే శివగీతాంయో నిత్యమేతాంప్రస
న్నధీః॥ ౧౮ ॥ శృణుయాద్వానముక్తఃస్యాత్సం
సారాన్నాత్రసంశయః॥ ౧౯॥

తా॥ పురశ్చర్యాక్రమంబున సర్వకామఫలంబుల నిత్యనైమిత్తికాదుల చేయవలయు ఎల్లప్పుడుజపంబు చేయందగు దానదోషంబేమియులేదు ఏనరుండైన నిత్యంబును నాయాకృతిందలంచుచు రుద్రజపంబును షడక్షరంబైన ప్రణవంబైన జపించనేని నిష్కాముండు విజితేంద్రియుండునగు ఏనరుండైన నిత్యంబును ప్రసన్నమానసుండై యీ శివగీతను పఠించినను వినినను అతండు సంసారబంధముక్తుండగు నిందుకు సందియంబులేదు.



సూ త ఉ వా చ.

శ్లో॥ ఏవముక్త్వామహాదేవ స్తత్రైవాంతరధీయత।
రామఃకృతార్థమాత్మాన మమన్యత తథైవసః ।
౧౯॥ఏవంమయాసమాసేనశివగీతాసమీరితా।
ఏతాంయః ప్రజపేన్నిత్యంశృణుయాద్వాసమా
హితః॥ ౨౦॥ ఏకాగ్రచిత్తోయోమర్త్యస్తస్యము
క్తిః కరస్థితా। తతఃశృణుధ్వం మునయోనిత్యమే
తాంసమాహితాః॥ ౨౧॥ అనాయాసేనవాము
క్తిర్భవిత్రీనాత్రసంశయః॥ ౨౨॥కాయక్లేశోమనః
క్షోభో। ధనహానిర్నచాత్మనః। హతాస్తే శ్రవణా
దేవయస్మాత్కైవల్య మాప్నుయాత్ ॥౨౩॥శివగీ
తామతోనిత్యంశృణుధ్వంమునిసత్తమాః॥౨౪

సూతుండు చెప్పుచున్నాడు.

తా॥ ఓమునీంద్రులారా మహాదేవుండిట్లు శ్రీరామచంద్రునకుం జెప్పి యంతర్ధానంబునొందె నంత శ్రీరాముండు తన్నుంగృతార్థుంగానెంచుచు సుఖంబుననుండె నీ శివగీతలను సంక్షేపంబుగామీకుంజెప్పితి దీనినేకాగ్రచిత్తుండై పఠించువాడును వినువాడును ముక్తినొందు కావున మీరెల్ల నిత్యంబును దీని వినుచుండుడు మీకనాయాసంబున ముక్తిగలుగు నిందుక సందియంబు లేదు దీని విన్నవారికి కాయక్లేశంబు మనఃక్షోభంబు ధనహానియుగలుగదు కైవల్యంబుగలుగుంగాన దీని వినుచుండుడు.

ఋషయ ఊచుః.

శ్లో॥ అద్యప్రభృతినస్సూత త్వమాచార్యఃపితాగురుః । అవి
ద్యాయాః పరంపారం యస్మాత్తారయితాసినః ॥ ౨౫॥
ఉత్పాదక బ్రహ్మదాత్రోర్గరీయాన్ బ్రహ్మదఃపితా।తస్మా
త్సూతాత్మ జత్వత్తస్సత్యంనాన్యోస్తినోగురుః ॥౨౬॥ ఇ
త్యుక్త్వాప్రయయు స్సర్వేసాయంసంధ్యాముపాసితుంస్తు
వంతస్సూతపుత్రంతేసంతుష్టాగోమతీతటం॥ ౨౭॥

అనిన శౌనకాదు లిట్లనిరి.

తా॥ ఓసూతా ఇకమీద మాకెల్ల అవిద్యాసంసార్తవైనసుసమీవ పుట్టించిన తండ్రియును బ్రహ్మప్రదాతయును వీరిలో బ్రహ్మప్రదాత యెక్కుడుగాన సత్యంబుగా మాకు నీవగురువు అని వారెల్లవచించి యాసూతుంగొనియాడి సంతుష్టులగుచు సంధ్యావందనంబుఁజేయ గోమతీతటంబునకుంబోయిరి.

ఇతి శ్రీపద్మపురాణే,

శ్రీమచ్ఛివగీతాసూపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగ
శాస్త్రే శివరాఘవ సంవాదే జపలక్షణం

నామాష్టాదశోధ్యాయః॥

శివగీతా సమాప్తా.


శ్రీసాంబశివార్పణమస్తు.




ఇది పద్మపురాణంబున శ్రీకరంబై యుపనిషద్రూపమైనదియు పరబ్రహ్మ
విద్యయైనట్టి శివగీతలనెడు యోగశాస్త్రంబున శివరాఘవ
సంవాద రూపంబైన జపలక్షణంబను పదునెని
మిదవ యధ్యాయము ముగిసెను.

శివగీత సంపూర్ణము.





సూతుఁడు.



శౌనకాది మహామునులు.



ఈశ్వరుఁడు. పార్వతి.

END OF
TITLE